# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక 11, | పేజీలు -12 | ఆదివారం - 09 - నవంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## బెడిసికొట్టిన శాంతి చర్చలు.. పాకిస్థాన్‌పై ఆఫ్ఘనిస్థాన్ ఫైర్

ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వంలో ఇస్తాంబుల్‌లో జరిగిన భేటీ

పాకిస్థాన్ బాధ్యతారహితంగా వ్యవహరించిందన్న తాలిబన్లు




- టీటీపీ ఉగ్రవాదులకు తాలిబన్లు ఆశ్రయం ఇస్తున్నారని పాక్ ఆరోపణ
- చర్చలు విఫలమవడంతో సరిహద్దు ఘర్షణలు కొనసాగే అవకాశం

## ఎన్నికల్లో మునిగిపోవడానికి ప్రాక్టీస్ చేస్తున్నారు

చేపల వేట కోసం చెరువులోకి దిగిన రాహుల్ గాంధీ.. ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు




బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగిన రాహుల్ గాంధీ

మత్స్యకారులతో కలిసి చేపలు పట్టి, అనంతరం సరదాగా ఈత కొట్టిన అగ్రనేత

## భారత కుబేరుల ఉదారత.. రూ. 10,380 కోట్లు విరాళం..




దాతృత్వంలో మరోసారి శివ్ నాడార్ టాప్

దాతృత్వంలో మరోసారి శివ్ నాడార్ అగ్రస్థానం




## చొరబాటుదారుల పేరుతో ముస్లిలను కించపరుస్తున్నారు

- అది మీ వైఫల్యమే... మోదీ, నితీశ్ బాధ్యత వహించాలి
- దేశంలోకి చొరబాటుదారులు వస్తుంటే అది ప్రభుత్వ వైఫల్యమేనని వ్యాఖ్య
- విభజన సమయంలో సీమాంచల్ ముస్లింలు భారత్‌నే ఎంచుకున్నారన్న ఒవైసీ

# ఈసారి లక్ష లక్ష్యంగా పార్టీ నేతలు

- ★ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య తీవ్ర పోటీ
- ★ లక్ష ఓట్ల లక్ష్యమే జూబ్లీహిల్స్ గెలుపు!
- ★ లక్ష ఓట్లు సాధిస్తేనే గెలుపు సాధ్యమని అంచనాలు
- ★ గెలుపోటముల లెక్కల్లో మునిగితేలుతున్న అన్ని పార్టీల అభ్యర్థులు



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కోసం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల నుంచి హేమాహేమీలైన రాష్ట్ర నేతలు గల్లీలు, బస్తీల్లో తిరుగుతున్నారు. వందల సంఖ్యల్లో పెద్ద నేతలు తమ ఇళ్ల ముందుకు వస్తుండటం చూసి ప్రజలు ఆశ్చర్య పోతున్నారు. ప్రతి ఒక్క ఓటు కోసం ఎంతో ఆరాటపడుతున్నారు. ఏ ఒక్క ఓటూ ప్రత్యర్థికి పోవద్దని భావిస్తున్నారు.

ఇంతకీ, జూబ్లీహిల్స్‌ను ఎక్కాలంటే ఎన్ని ఓట్లు రావాలో అవలోకిస్తే.. ప్రస్తుతం జరగనున్న ఉప ఎన్నికలో అర్హులైన ఓటర్లు దాదాపు 4 లక్షల మంది ఉన్నారు. మిగతా.. 2లో

ప్రజల దృష్టి మరల్చేందుకే నాపై

## రేవంత్ రెడ్డి ఆరోపణలు

- ఎన్నికల హామీల అమలులో రేవంత్ విఫలమయ్యారన్న కిషన్ రెడ్డి
- హైకమాండ్‌కు భయపడే కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణ
- తెలంగాణ అభివృద్ధిపై చర్చకు రావాలని రేవంత్, కేసీఆర్‌కు సవాల్



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి తనపైన, బీజేపీపైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మిగతా.. 2లో

అనంతపురం జిల్లాకు

## రుణపడి ఉంటాం

### టీడీపీతోనే బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యం.. కురుబ సోదరులను గుండెల్లో పెట్టుకుంటాం

- టీడీపీకి అండగా నిలిచిన కురుబ సోదరులను మరువమన్న మంత్రి
- కనకదాస జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని ప్రకటన
- కళ్యాణదుర్గంలో భక్త కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించిన లోకేశ్
- భైరవానితిప్ప ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత టీడీపీదేనని హామీ
- పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేరుస్తామని స్పష్టీకరణ



అమరావతి: టీడీపీకి అండగా నిలిచిన కురుబ సోదరులను ఎప్పటికీ మరువబోమని, వారిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. భక్త కనకదాస 538వ జయంతిని పురస్కరించుకుని కళ్యాణదుర్గంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్త కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం లోకేశ్ ప్రసంగించారు. తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఇకపై కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా మిగతా.. 2లో




## ఏపీలో 1,150 లాయర్ల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున సాయం

- మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం అండ
- 1,150 కుటుంబాలకు రూ. 46 కోట్ల నిధుల విడుదల
- అర్హుల జాబితాతో రెండు జీవోలను జారీ చేసిన న్యాయశాఖ
- ఏపీ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ కింద నిధుల కేటాయింపు

రిజర్వ్ ఫారెస్ట్ వాచ్ టవర్ నుంచి

## అటవీ ప్రాంతం పరిశీలన

### కాలినడకన మామండూరు అడవుల్లో తిరిగిన మంత్రి పవన్ కల్యాణ్...

- ★ అడవిలో 4 కిలోమీటర్లకు పైగా ప్రయాణం, 2 కిలోమీటర్ల కాలినడక
- ★ ఎర్రచందనం, అరుదైన మొక్కల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్న పవన్
- ★ ఎర్రచందనం స్మగ్లింగ్, నిరోధక చర్యలపై అధికారులతో సమీక్ష
- ★ గుంటి మడుగు వాగు వద్ద కూర్చుని పరిసరాలను ఆసక్తిగా గమనించిన వైనం



అమరావతి: ఏపీ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. శనివారం నాడు తిరుపతి జిల్లాలోని మామండూరు అటవీ ప్రాంతాన్ని ఆయన సందర్శించి, అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. అటవీ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన నేరుగా అడవిలోకి వెళ్లి పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్ అటవీ మార్గంలో నాలుగు కిలోమీటర్లకు పైగా ప్రయాణించారు. మిగతా.. 2లో

పార్లమెంట్ శీతాకాల

## సమావేశాల తేదీలు ఖరారు..

- రాష్ట్రపతి ఆమోదం
- డిసెంబర్ 1 నుంచి 19 వరకు సెషన్ నిర్వహణ
- ప్రభుత్వ ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం
- ఫలప్రదమైన చర్చ జరగాలని ఆశిస్తున్నట్లు కిరణ్ రిజిజు ట్వీట్



ఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. ఈ తేదీలను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ద్వారా ప్రకటిస్తూ, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మిగతా.. 2లో




సీఎం రేవంత్ భాష

## వీధి రౌడీలా ఉంది

### కవిత తీవ్ర విమర్శలు

- ఫీజు బకాయిలు చెల్లించకుండా బెదిరింపులా అని కవిత ఫైర్
- కాలేజీ యాజమాన్యాల తాట తీస్తామనడం దారుణమని విమర్శ
- మాట తప్పింది మీరు, బంద్‌కు కారణమూ మీరేనని ఆరోపణ

నాలుగు కొత్త వందే భారత్

## రైళ్లను ప్రారంభించిన మోదీ..!

- వారణాసిలో నాలుగు కొత్త వందే భారత్ రైళ్ల ప్రారంభం
- ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా పచ్చజెండా
- బెంగళూరు, ఖజురహో, సహారన్‌పూర్, ఢిల్లీకి కొత్త సర్వీసులు
- ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం, కనెక్టివిటీయే లక్ష్యం
- కీలక మార్గాల్లో గణనీయంగా తగ్గనున్న ప్రయాణ సమయం



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన పార్లమెంటరీ నియోజకవర్గమైన ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి నాలుగు కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. బనారస్ రైల్వే స్టేషన్‌లో జరిగిన మిగతా.. 2లో

# అనంతపురం జిల్లాకు రుణపడి ఉంటాం

మొదటి పేజి తరువాయి

కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహిస్తున్నామని, ఇది తన జీవితంలో మరిచిపోలేని రోజని అన్నారు.

పాదయాత్ర హామీలు నెరవేరుస్తాం

తన యువగళం పాదయాత్రలో కురుబ సోదరుల సమస్యలను దగ్గర నుంచి చూశానని, వారి కోరిక మేరకే కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించామని లోకేశ్ గుర్తుచేశారు. కురుబల ఆరాధ్య దైవమైన బీరప్ప గుడులను టీటీడీ సహకారంతో నిర్మిస్తామని, పూజారులకు గౌరవ వేతనం అందించేందుకు త్వరలోనే జీవో విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిపోయిన కురుబ కమ్యూనిటీ భవనాలను రాబోయే 12 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. గొర్రెల పెంపకందారుల కోసం షెడ్ల నిర్మాణం, బీమా సౌకర్యం, దాణా, మేత భూముల సమస్యలను పరిష్కరించి వారి ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

అనంతపురం జిల్లాకు రుణపడి ఉంటాం

టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలు పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నారని, టీడీపీ అంటేనే బీసీల పార్టీ అని లోకేశ్ అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు తమ కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్‌ను మూడుసార్లు, హరికృష్ణను ఒకసారి, బాలకృష్ణను మూడుసార్లు గెలిపించిన ఘనత ఈ జిల్లాదేనని గుర్తు చేసుకున్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భైరవానితిప్ప ప్రాజెక్టును టీడీపీ ప్రభుత్వమే పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, జిల్లాలో హార్టికల్చర్‌కు చేయూతనిచ్చి తలసరి ఆదాయంలో రాష్ట్రంలో మూడో స్థానానికి తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా జిల్లాలో సేవలందిస్తున్న ఆర్డీటీ సంస్థ లైసెన్సు పునరుద్ధరణకు కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు.

టీడీపీతోనే కురుబలకు రాజకీయ గుర్తింపు

టీడీపీ హయాంలోనే కురుబ సామాజిక వర్గానికి రాజకీయంగా, ఆర్థికంగా స్వాతంత్ర్యం వచ్చిందని లోకేశ్ అన్నారు. కురుబ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.300 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఎస్.రామచంద్ర రెడ్డి, బీకే పార్థసారథి, నేటి మంత్రులు సవిత, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు వంటి ఎందరో కురుబ నేతలను టీడీపీ ప్రోత్సహించిందని వివరించారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో చీకటి పాలన చూశామని, బీసీలపై దాడులు జరిగాయని విమర్శించారు. అందుకే ప్రజలు కూటమి ప్రభుత్వానికి 94 శాతం సీట్లతో చారిత్రక విజయాన్ని అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కురుబ సవిత, పయ్యావుల కేశవ్, ఎంపీలు పార్థసారథి, బస్తిపాటి నాగరాజు, అంబికా లక్ష్మీనారాయణ, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, కురుబ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రిజర్వ్ ఫారెస్ట్ వాచ్ టవర్ నుంచి అటవీ ప్రాంతం పరిశీలన

మొదటి పేజి తరువాయి

అనంతరం వాహనం దిగి దాదాపు రెండు కిలోమీటర్ల మేర కాలినడకన అడవి లోపలికి వెళ్లారు. దారి పొడవునా ప్రతి చెట్టును, మొక్కను ఆసక్తిగా గమనిస్తూ అటవీ శాఖ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎర్రచందనం, అంకుడు, తెల్లమద్ది, వెదురుతో పాటు కేవలం శేషాచలం అడవుల్లో మాత్రమే కనిపించే అరుదైన వృక్ష జాతుల గురించి ఆరా తీశారు. అనంతరం నేపిరయర్ రిజర్వ్ ఫారెస్ట్ వద్ద ఉన్న వాచ్ టవర్ ఎక్కి మొత్తం అటవీ ప్రాంతాన్ని వీక్షించారు. వెలిగొండ, శేషాచలం అటవీ సరిహద్దులు, స్వర్ణముఖి నది ఉద్భవించే ప్రాంతం వంటి భౌగోళిక అంశాలపై అధికారులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. పర్యటనలో భాగంగా గుంటి మడుగు వాగు వద్ద కాసేపు కూర్చుని, అక్కడి ప్రశాంత వాతావరణాన్ని, పరిసరాలను తిలకించారు. వాగుకు ఇరువైపులా ఉన్న చెట్ల రకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో ప్రధాన సమస్యగా ఉన్న ఎర్రచందనం స్మగ్లింగ్‌పై మంత్రి దృష్టి సారించారు. స్మగ్లింగ్‌ను అరికట్టడానికి చేపడుతున్న చర్యలు, టాస్క్‌ఫోర్స్ పనితీరు, అటవీ సిబ్బంది నిర్వహిస్తున్న కూంబింగ్ ఆపరేషన్ల గురించి అధికారులతో సమీక్షించారు. సిబ్బంది ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకుని, వారికి పలు సూచనలు చేశారు. మామండూరు అటవీ ప్రాంతాన్ని సందర్శించిన సందర్భంగా అక్కడ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఇక, తిరుపతి జిల్లా మంగళంలో అటవీ శాఖకు చెందిన ఎర్ర చందనం గొడౌన్ ను కూడా పరిశీలించారు. 8 గోడౌన్లలో ఉన్న ఎర్రచందనం లాట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ, బి. సీ, నాన్ గ్రేడ్ ల వారీగా దుంగల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి గోడౌన్ లో రికార్డులు పరిశీలించారు. ప్రతి ఎర్ర చందనం దుంగకి ప్రత్యేక బార్ కోడింగ్, లైవ్ ట్రాకింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, పట్టుబడిన దగ్గర నుంచి అమ్ముడుపోయే వరకు ఒక్క దుంగ కూడా మిస్ అవకూడదని అటవీశాఖ అధికారులను ఆదేశించారు.

# ఈసారి లక్ష లక్ష్యంగా పార్టీ నేతలు

మొదటి పేజి తరువాయి

నగరంలో ఎప్పుడు ఎన్నిక జరిగినా పోలింగ్ శాతం తక్కువగా ఉంటోంది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ 50 శాతానికంటే తక్కువ పోలింగే నమోదైంది. ఈసారి పార్టీల ప్రయత్నాలతో ఎక్కువ పోలింగ్ జరుగుతుందనుకున్నా 50 శాతం పోలింగ్ నమోదైతే 2 లక్షల ఓట్లన్న మాట. వాటిల్లో సగం అంటే లక్ష ఓట్లు వచ్చిన అభ్యర్థి గెలుపు ఖాయమే. ఓట్లు ఎక్కువగా చీలి అందరు అభ్యర్థులు గట్టి పోటీ ఇస్తే 50 వేలు వచ్చినా ఆశ్చర్యం లేదు. మొత్తం మీద లక్ష ఓట్లు పొందడం ఇప్పుడు కీలకం. గత ఎన్నికల సరళి చూసినా 50 వేల ఓట్లు దాటిన అభ్యర్థులే గెలిచారు. నియోజకవర్గం ఏర్పడ్డాక తొలి ఎన్నికలో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి విష్ణువర్ధన్‌రెడ్డికి దాదాపు 54 వేల ఓట్లు, మలి ఎన్నికలో గెలిచిన గోపీనాథ్‌కు దాదాపు 51 వేల ఓట్లే వచ్చాయి. ఆ తర్వాతి ఎన్నికల్లో ఓట్లు పెరిగే కొద్దీ మెజార్టీ పెరిగింది. మూడు పర్యాయాలు గెలిచిన గోపీనాథ్ 2014లో టీడీపీ నుంచి పోటీ చేసి గెలిచారు. తర్వాత రెండు పర్యాయాలు బీఆర్ఎస్ నుంచి గెలిచారు. విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచారు. ఇక గత ఎన్నికల్లో గోపీనాథ్‌కు 80 వేల ఓట్లు రావడంతో..సునీతకు ఈసారి లక్ష లక్ష్యంగా ఆ పార్టీ నేతలు పనిచేస్తున్నారు.

టఫ్ ఫైట్ .. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య పోటీ తీవ్రంగా ఉండటంతో ఏ పార్టీ గెలుస్తుందో ఎవరూ చెప్పలేకపోతున్నారు. ఎవరి గెలుపైనా నేరోగానే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో రెండు పార్టీలూ ఒక్క ఓటును కూడా ఎంతో కీలకంగా భావిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ నుంచి ప్రస్తుతం అధికారంలో ఉన్నవారు, బీఆర్ఎస్ నుంచి మాజీలైన మంత్రులు, కార్పొరేషన్ల ఛైర్మన్లతో పాటు రెండు పార్టీల్లోని తాజా, మాజీ ఎమ్మెల్యేలు, తదితరులు వందల సంఖ్యలో గల్లీ, బస్తీ, కాలనీ అనే తేడా లేకుండా ఇల్లిల్లూ ఒక్కసారి కాదు రెండు మూడు పర్యాయాలు తిరుగుతున్నారు. అంతేకాదు. కులాలు, వర్గాలు, మతాల వారీగానూ గంపగుత్త ఓట్ల కోసం వెంపర్లాడుతున్నారు. ఎంత డబ్బు వెదజల్లడానికైనా వెనుకాడటం లేరనే ప్రచారం జరుగుతోంది.

| ఎన్నిక | ఓటర్లు | పోలింగ్ శాతం | విజేత | ఓట్లు(శాతం) |
|---|---|---|---|---|
| 2009 | 259416 | 52.76 | పి. విష్ణువర్ధన్‌రెడ్డి | 54,519 (39.8) |
| 2014 | 329522 | 50.18 | ఎం.గోపీనాథ్ | 50,898 (31.0) |
| 2018 | 341537 | 45.59 | ఎం.గోపీనాథ్ | 68,979 (44.8) |
| 2023 | 385265 | 47.49 | ఎం.గోపీనాథ్ | 80,549 (43.94) |
| 2025 | 401365 | ? | ?? | ??? |

సంపన్న ప్రాంతం కాదు

గతంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలో భాగంగా ఉన్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం 2008 డీలిమిటేషన్‌తో ఏర్పడింది. తొలిసారిగా 2009లో ఎన్నికలు జరిగాయి. జూబ్లీహిల్స్ అనగానే సంపన్న ప్రాంతమనే గుర్తుకొస్తుంది. కానీ, సంపన్న ప్రాంతాల కంటే పేద ప్రాంతాలే ఎక్కువ. ఉన్నతవర్గాల ప్రజలు, సినీ ప్రముఖులు, వ్యాపారవేత్తలు ఉండే ప్రాంతాలు ఈ నియోజకవర్గంలోనే అనుకుంటారు కానీ. వారంతా ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో ఎక్కువగా ఉన్నారు. డీలిమిటేషన్ సందర్భంగా రాజకీయ కారణాలు కావచ్చు. ఇతరత్రా కావచ్చు కానీ ఈ నియోజకవర్గమే గందరగోళంగా ఉంది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, రోడ్‌నెంబర్ 36, ఫిల్మ్‌నగర్ వంటి ప్రాంతాలు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉంటాయనే అనుకుంటారు. కానీ అవి ఈ నియోజకవర్గంలో లేవు. నియోజకవర్గం షేక్‌పేట నుంచి గోల్కొండ దాకా విస్తరించి ఉండటంతో నియోజకవర్గ సరిహద్దులు అధికారులకు తప్ప సామాన్యులకు అర్థం కావు. సినీపరిశ్రమలో పనిచేసే జూనియర్ ఆర్టిస్టులు, కార్మికులు, తదితరులుండే యూసుఫ్‌గూడ, బోరబండ వంటి ప్రాంతాలు మాత్రం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే ఉన్నాయి. ఇక నియోజకవర్గంలోని దాదాపు 24 శాతం మైనార్టీ ఓటర్లు అభ్యర్థుల గెలుపు ఓటములను శాసించే పరిస్థితిలో ఉన్నారు.

అయోమయంగా సర్వేలు ... ఇక వివిధ చానళ్లు, యూట్యూబ్ సంస్థల సర్వేలూ ప్రజల్లో గందరగోళం రేపుతున్నాయి. వాటిని సైతం నమ్మే పరిస్థితి లేదంటున్నారు. చివరి వరకు అన్నింటినీ మనీ మేనేజ్ చేస్తుందంటున్నారు. పోలింగ్ నాటినుంచే మొదలయ్యే అవినీతితో గెలిచేవారెవరైనా..ఏ మేరకు నీతిమంతులుగా మిగులుతారో కాలమే సమాధానం చెబుతుంది.

ఓట్ షేరింగ్ ఇలా..

పోలైన ఓట్లలో గెలిచిన అభ్యర్థులకు తొలి రెండు ఎన్నికల కంటే, మలి రెండు ఎన్నికల్లో ఓట్ల శాతం పెరిగింది. 2014లో గోపీనాథ్‌కు కేవలం 31 శాతం ఓట్లు రాగా, 2023కు దాదాపు 44 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు లక్ష ఓట్లు వస్తే (పోలింగ్ శాతం భారీగా పెరిగినా) గెలుస్తారన్నమాట. కానీ, కనిపిస్తున్న పోటీ తీవ్రత దష్ట్యా అన్ని కూడా అవసరం కాబోదని కొందరు లెక్కలేస్తున్నారు.

# పార్లమెంట్ శీతాకాల సమావేశాల తేదీలు ఖరారు..

మొదటి పేజి తరువాయి

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఫలప్రదమైన, అర్థవంతమైన చర్చలు జరగాలని ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అత్యంత క్లుప్తమైన శీతాకాల సమావేశాల్లో ఇది ఒకటి కావడం గమనార్హం. గతేడాది శీతాకాల సమావేశాలు నవంబర్ 25న ప్రారంభమై డిసెంబర్ 20న ముగిశాయి. 26 రోజుల వ్యవధిలో లోక్‌సభ 20 సార్లు, రాజ్యసభ 19 సార్లు సమావేశమయ్యాయి. ఆ సెషన్‌లో లోక్‌సభ ఉత్పాదకత 54.5 శాతంగా, రాజ్యసభ ఉత్పాదకత 40 శాతంగా నమోదైంది. అప్పుడు ఐదు బిల్లులను ప్రవేశపెట్టగా, 'భారతీయ వాయుయాన్ విధేయక్ 2024' బిల్లును ఉభయ సభలు ఆమోదించాయి. ఇటీవల జరిగిన వర్షాకాల సమావేశాలు జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు 21 రోజుల పాటు జరిగాయి. ఆ సమావేశాల్లో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో ఉభయ సభల్లో ఉత్పాదకత గణనీయంగా తగ్గింది. లోక్‌సభ కేవలం 31 శాతం, రాజ్యసభ 38.8 శాతం ఉత్పాదకతను మాత్రమే నమోదు చేశాయి. ఆ సెషన్‌లో 15 బిల్లులు చట్టరూపం దాల్చాయి.

# నాలుగు కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించిన మోదీ..!

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలో బనారస్-ఖజురహో, లక్నో-సహరాన్‌పూర్, ఫిరోజ్‌పూర్-ఢిల్లీ, ఎర్నాకుళం-బెంగళూరు మార్గాల్లో ఈ కొత్త సెమీ-హైస్పీడ్ రైలు సర్వీసులను ఆయన జాతికి అంకితం చేశారు. ఈ ప్రారంభోత్సవం అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ వందే భారత్ రైళు దేశంలో కనెక్టివిటీని మెరుగుపరచడమే కాకుండా, ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తాయని తెలిపారు. "వందే భారత్, నమో భారత్, అమృత్ భారత్ వంటి రైళ్లు భారతీయ రైల్వేలో ఒక నవశకానికి పునాదులు వేస్తున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక ప్రగతిలో మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని, భారత్ కూడా అదే మార్గంలో వేగంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.

కొత్త రూట్ల వివరాలు:

బనారస్-ఖజురహో: ఈ రైలు వారణాసి, ప్రయాగ్‌రాజ్, చిత్రకూట్ వంటి పుణ్యక్షేత్రాలను యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన ఖజురహోతో కలుపుతుంది. దీనివల్ల ప్రస్తుతం ప్రత్యేక రైళ్లలో పడుతున్న సమయం కన్నా 2 గంటల 40 నిమిషాలు ఆదా అవుతుందని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. లక్నో-సహరాన్‌పూర్: ఈ మార్గంలో ప్రయాణ సమయం సుమారు గంట వరకు తగ్గనుంది. లక్నో, బరేలీ, మొరాదాబాద్, సహరాన్‌పూర్ ప్రయాణికులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. పవిత్ర నగరమైన హరిద్వార్‌కు వెళ్లేవారికి కూడా ఇది సౌకర్యంగా ఉంటుందని అధికారులు వివరించారు. ఫిరోజ్‌పూర్-ఢిల్లీ: పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్, పాటియాలా వంటి కీలక నగరాలను దేశ రాజధాని ఢిల్లీతో వేగంగా అనుసంధానించే ఈ రైలు, ప్రయాణ సమయాన్ని 6 గంటల 40 నిమిషాలకు తగ్గిస్తుంది. సరిహద్దు ప్రాంతాల్లో వాణిజ్యం, పర్యాటకం, ఉపాధి అవకాశాలను పెంచడానికి ఈ సర్వీస్ దోహదపడుతుందని కేంద్రం పేర్కొంది. ఎర్నాకుళం-బెంగళూరు: దేశంలోని రెండు ప్రధాన ఐటీ, వాణిజ్య కేంద్రాలైన ఈ నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని ఈ వందే భారత్ రైలు 2 గంటలకు పైగా తగ్గిస్తుంది. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య ఆర్థిక కార్యకలాపాలు, పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడనుంది.

# ప్రజల దృష్టి మరల్చేందుకే నాపై రేవంత్ రెడ్డి ఆరోపణలు

ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు? ఆ హామీలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి. ఆ విషయం పక్కన పెట్టి బీఆర్ఎస్, బీజేపీ కలిసిపోయాయని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. గతంలో ఎన్నికల సమయంలోనూ రేవంత్ రెడ్డి ఇలాంటి తప్పుడు ప్రచారాలే చేశారు. నాపై ఎన్ని వ్యక్తిగత విమర్శలు చేసినా భయపడేది లేదు. తెలంగాణ అభివృద్ధి విషయంలో నాకు రేవంత్ సర్టిఫికెట్ అస్సలు అవసరం లేదు. ఈ రాష్ట్రానికి బీజేపీ ఏం చేసిందో ప్రజలకు స్పష్టంగా తెలుసు" అని కిషన్ రెడ్డి అన్నారు. తమది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాదిరిగా అవినీతి, కుటుంబ పార్టీ కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం మాత్రమే బీజేపీకి తెలుసని, తమ పాలనపై ఇప్పటివరకు ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని గుర్తుచేశారు. ఫేక్ వీడియోలతో తమ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. "కాంగ్రెస్ హైకమాండ్‌కు భయపడి రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణ అభివృద్ధిపై నేను చేసిన పనుల గురించి వివరణ వినే ధైర్యం కేసీఆర్‌కు, రేవంత్ రెడ్డికి ఉందా?" అని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైన 'ఫెయిల్యూర్ ప్రభుత్వం' అని ఆయన దుయ్యబట్టారు.

# 48 మంది ఎమ్మెల్యేలపై చంద్రబాబు సీరియస్

అమరావతి: ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెన్షన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ వంటి కీలక కార్యక్రమాలకు హాజరుకాని 48 మంది ఎమ్మెల్యేల తీరుపై ఆయన సీరియస్‌గా స్పందించారు. ఈ విషయంలో ఏమాత్రం ఉపేక్షించవద్దని, సంబంధిత ఎమ్మెల్యేలందరికీ తక్షణమే నోటీసులు జారీ చేయాలని పార్టీ కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలతో మమేకమవుతూ, ప్రభుత్వ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించే కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులు క్షేత్రస్థాయిలో చురుగ్గా పాల్గొన్నప్పుడే ప్రభుత్వ ఉద్దేశాలు నెరవేరతాయని, పాలనా వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులే ఇలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉండటం సరికాదని హితవు పలికారు. ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరాలంటే ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అత్యంత కీలకమని, వారి నిర్లక్ష్యం వల్ల క్షేత్రస్థాయిలో ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని సీఎం పేర్కొన్నట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో, ప్రభుత్వ కార్యక్రమాలకు గైర్హాజరైన 48 మంది ఎమ్మెల్యేలకు పార్టీ కార్యాలయ సిబ్బంది త్వరలోనే నోటీసులు జారీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఆర్.పి.ఐ పార్టీలో చేరిన జెరిపోతుల ఫణి భూషణ్ రావు



లోకల్ గైడ్, ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని ఆర్.పి.ఐ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా - (ఆత్వాలే) జాతీయ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జేరిపోతుల పని భూషణ్ రావు పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం జాతీయ జనరల్ సెక్రటరీ పేరం శివ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, అద్యాన్ మీడియా సీఈఓ జగన్నాథం మాధిరెడ్డి సమన్వయంతో జరిగింది. ఈ సందర్భంగా ఆర్.పి.ఐ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు రాందాస్ ఆత్వాలే పని భూషణ్ రావుకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆత్వాలే మాట్లాడుతూ - పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలను ప్రజల్లో విస్తరించి, బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని దళిత, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తరువాత పని భూషణ్ రావు మాట్లాడుతూ - "పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఆదేశాల మేరకు పార్టీ బలోపేతం, సభ్యత్వ విస్తరణ కోసం కృషి చేస్తాను. ముఖ్యంగా సౌత్ ఇండియాలో ఆర్.పి.ఐ పార్టీకి పునాది బలపరచడానికి కృషి చేస్తాను" అన్నారు. తన పార్టీ చేరికకు సహకరించిన పేరం శివ నాగేశ్వరరావు కి, ఆధ్యాత్మి మీడియా సీఈఓ జగన్నాథం మాధిరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫణి భూషణ్ రావు బృంద సభ్యులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# బెడిసికొట్టిన శాంతి చర్చలు.. పాకిస్థాన్‌పై ఆఫ్ఘనిస్థాన్ ఫైర్

ఢిల్లీ: పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించేందుకు జరిగిన శాంతి చర్చలు విఫలమయ్యాయి. ఖతార్, టర్కీ దేశాల మధ్యవర్తిత్వంలో ఇస్తాంబుల్‌లో రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశాలు ఎటువంటి ఫలితం తేలకుండానే ముగిశాయి. చర్చలు విఫలమవడానికి పాకిస్థాన్ బాధ్యతారహిత వైఖరే కారణమని ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ పాలకులు తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో ఇరు దేశాల మధ్య ఘర్షణలు కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. శనివారం ఉదయం తాలిబన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేశారు. "ఈ చర్చల్లో పాకిస్థాన్ తన భద్రతా వైఫల్యాలన్నింటినీ ఆఫ్ఘనిస్థాన్‌పై నెట్టే ప్రయత్నం చేసింది. అదే సమయంలో ఆఫ్ఘన్ భద్రతకు గానీ, తమ సొంత భద్రతకు గానీ బాధ్యత వహించడానికి ఎలాంటి సుముఖత చూపలేదు. పాక్ అనుసరించిన బాధ్యతారహితమైన, సహకరించని వైఖరి వల్లే చర్చలు విఫలమయ్యాయి" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, పాకిస్థాన్ కూడా చర్చల్లో ఎలాంటి పురోగతి లేదని శుక్రవారమే అంగీకరించింది. అంతర్జాతీయ సమాజానికి ఇచ్చిన హామీ మేరకు తాలిబన్లు ఉగ్రవాదాన్ని అరికట్టడంలో విఫలమయ్యారని పాక్ ఆరోపిస్తోంది. ముఖ్యంగా, తమ దేశంలో అనేక దాడులకు పాల్పడుతున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులకు ఆఫ్ఘన్ ప్రభుత్వం ఆశ్రయం కల్పిస్తోందని ఇస్లామాబాద్ ఆరోపిస్తోంది. అయితే ఈ ఆరోపణలను తాలిబన్లు ఖండించారు. ఏ దేశంపైనా దాడికి తమ భూభాగాన్ని ఉపయోగించుకోనివ్వబోమని, అదే సమయంలో తమ సార్వభౌమత్వానికి భంగం కలిగించే చర్యలను గట్టిగా ప్రతిఘటిస్తామని వారు స్పష్టం చేశారు. గత కొన్ని నెలలుగా ఇరు దేశాల సరిహద్దుల్లో ఘర్షణలు తీవ్రమయ్యాయి. అక్టోబర్ ప్రారంభం నుంచి జరిగిన దాడుల్లో ఆఫ్ఘన్ వైపు 50 మంది పౌరులు మరణించారని, 447 మంది గాయపడ్డారని ఐక్యరాజ్యసమితి తెలిపింది. మరోవైపు, తాలిబన్ల దాడుల్లో 23 మంది సైనికులు మరణించారని, 29 మంది గాయపడ్డారని పాక్ సైన్యం ప్రకటించింది. చర్చలు విఫలమవడంతో మధ్యవర్తిత్వం వహించిన ఖతార్, టర్కీలకు పాకిస్థాన్ కృతజ్ఞతలు తెలుపుతూనే, తమ ప్రజలను, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# ఎన్నికల్లో మునిగిపోవడానికి ప్రాక్టీస్ చేస్తున్నారు

బీహార్: కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒకచోట మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. బీహార్ చేపలను చూడటానికి పెద్దపెద్దవారు వస్తున్నారని, ఎన్నికల్లో మునిగిపోవడానికి ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇటీవల బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి రాహుల్ గాంధీ చేపలు పట్టేందుకు వెళ్లారు. ఆయన వెంట మాజీ మంత్రి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, ఉప ముఖ్యమంత్రి అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు. చేపలు పట్టేందుకు సాహ్నీ నీళ్లలోకి దిగి వల వేశారు. కాసేపటికి రాహుల్ గాంధీ కూడా నీళ్లలోకి దిగి మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. సరదాగా ఈత కొట్టారు. ఈ సందర్భంగా జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వారికి పలు హామీలు గుప్పించారు. వేట నిషేధిత కాలంలో మత్స్యకారుల కుటుంబాలకు రూ. 5 వేల చొప్పున ఆర్థిక సాయం, బీమా సదుపాయం, చేపల మార్కెట్ల ఏర్పాటు, మత్స్య సంపద కోసం జలవనరుల పునరుద్ధరణ వంటి హామీలు ఇచ్చారు.

# భారత కుబేరుల ఉదారత.. రూ. 10,380 కోట్లు విరాళం..

ఢిల్లీ: భారతదేశంలో అత్యంత ఉదారంగా విరాళాలు ఇచ్చే వారి జాబితా విడుదలైంది. ఎడెల్‌గివ్, హురూన్ ఇండియా తాజాగా విడుదల చేసిన 'ఫిలాంత్రపీ లిస్ట్ 2024-25'లో హెచ్‌సీఎల్ వ్యవస్థాపకుడు శివ్ నాడార్, ఆయన కుటుంబం మరోసారి అగ్రస్థానంలో నిలిచింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో వారు ఏకంగా రూ. 2,708 కోట్ల భారీ విరాళం అందించారు. ఇది సగటున రోజుకు రూ. 7.40 కోట్లతో సమానం. గత ఐదేళ్లలో శివ్ నాడార్ ఈ జాబితాలో చోటు దక్కించుకోవడం ఇది నాలుగోసారి.

శివ్ నాడార్ తర్వాత రెండో స్థానంలో ముకేశ్ అంబానీ

ఈ జాబితా ప్రకారం, 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 మధ్య దేశంలోని 191 మంది అత్యంత ధనవంతులు కలిసి మొత్తం రూ. 10,380 కోట్లను విరాళంగా అందించారు. ఇది గత మూడేళ్లతో పోలిస్తే 85 శాతం అధికం కావడం గమనార్హం. శివ్ నాడార్ తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ రూ. 626 కోట్లతో రెండో స్థానంలో, బజాజ్ ఫ్యామిలీ రూ. 446 కోట్లతో మూడో స్థానంలో నిలిచారు. అదానీ కుటుంబం రూ. 386 కోట్లు విరాళంగా ఇచ్చింది. కనీసం రూ. 5 కోట్లకు పైగా విరాళం అందించిన వారిని ఈ జాబితాలో చేర్చారు.

విద్యా రంగానికే పెద్దపీట

ఈ విరాళాల్లో సింహభాగం విద్యా రంగానికి దక్కింది. శివ్ నాడార్, ముకేశ్ అంబానీ, అదానీ కుటుంబం వంటి వారు తమ విరాళాలను అధికంగా విద్య కోసమే కేటాయించారు. మొత్తం విరాళాల్లో ఒక్క విద్యా రంగానికే రూ. 2,392 కోట్లు అందాయి. ఆ తర్వాతి స్థానంలో ఆరోగ్య సంరక్షణ (హెల్త్ కేర్) ఉంది. ఈ రంగానికి రూ. 971 కోట్లు రాగా, హిందుజా ఫ్యామిలీ అధికంగా దీనికే కేటాయించింది. పర్యావరణ పరిరక్షణ కోసం అంబానీ కుటుంబం రూ. 171 కోట్లు వెచ్చించింది.

మహిళల్లో రోహిణి నీలేకని అగ్రస్థానం

ఈ జాబితాలో పలు ఆసక్తికర అంశాలు కూడా ఉన్నాయి. మొత్తం 191 మంది దాతలలో 24 మంది మహిళలు ఉండగా, వీరిలో రోహిణి నీలేకని రూ. 204 కోట్లతో అగ్రస్థానంలో ఉన్నారు. మరోవైపు జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ (39) వరుసగా నాలుగోసారి అత్యంత పిన్నవయస్కుడైన దాతగా నిలిచారు. మొత్తంగా చూస్తే భారత కుబేరుల్లో దాతృత్వ గుణం పెరుగుతోందని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది.

# ఏపీలో 1,150 లాయర్ల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున సాయం

అమరావతి: ఏపీ ప్రభుత్వం మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు అండగా నిలుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మృతి చెందిన 1,150 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు రూ. 46 కోట్లను విడుదల చేసింది. ప్రతి కుటుంబానికి రూ. 4 లక్షల చొప్పున ఈ సాయం అందనుంది. ఈ మేరకు అర్హులైన న్యాయవాదుల జాబితాను ఖరారు చేస్తూ ప్రభుత్వం రెండు వేర్వేరు జీవోలను జారీ చేసింది. "ఏపీ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ మ్యాచింగ్ గ్రాంట్" కింద ఈ నిధులను విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. మరణించిన న్యాయవాదికి సంబంధించిన నామినీకి ఈ ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిధుల పంపిణీకి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీ బార్ కౌన్సిల్ కార్యదర్శిని ప్రభుత్వం ఆదేశించింది. న్యాయశాఖ కార్యదర్శి గొట్టపు ప్రతిభా దేవి ఈ ఉత్తర్వులను జారీ చేశారు. వృత్తిలో కొనసాగుతూ దురదృష్టవశాత్తు మరణించిన న్యాయవాదుల కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఆర్థిక సాయం ఆ కుటుంబాలకు కొంత ఊరట కలిగిస్తుందని భావిస్తున్నారు.

# సీఎం రేవంత్ భాష వీధి రౌడీలా ఉంది

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలను "తాట తీస్తా, తొక్కుతా" అంటూ సీఎం హెచ్చరించడాన్ని ఆమె తప్పుబట్టారు. సీఎం వాడిన భాష వీధి రౌడీలు కూడా సిగ్గుపడేలా ఉందని ఘాటుగా విమర్శించారు. 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన కవిత, హన్మకొండలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతోనే కాలేజీ యాజమాన్యాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. మాట తప్పింది మీరు. అలాంటప్పుడు వారి తాట, తోలు తీస్తామని అనడం ఎంతవరకు సమంజసం? తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తు కోసం నిలబడిన వారిపై మీ వీరంగమా?" అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి, యాజమాన్యాలను బెదిరించే ధోరణి అవలంబిస్తోందని కవిత ఆరోపించారు. విద్యార్థుల కోసం పోరాడుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు తాము అండగా ఉంటామని, వారి తరఫున పోరాడతామని ఆమె భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలి కానీ, బెదిరింపులతో కాదని హితవు పలికారు.

# చొరబాటుదారుల పేరుతో ముస్లింలను కించపరుస్తున్నారు

హైదరాబాద్: ప్రతిపక్షాలు చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయన్న బీజేపీ ఆరోపణలను ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఒకవేళ దేశంలోకి చొరబాటుదారులు వస్తున్నారంటే, అది పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమేనని, ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నితీశ్ కుమార్ దీనికి బాధ్యత వహించాలని ఆయన అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ పోలింగ్‌కు ముందు కిషన్‌గంజ్‌లో ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ముఖ్యమంత్రి మీవాడే, కేంద్ర హోంమంత్రి మీవాడే, ప్రధాని కూడా మీరే. మీ కళ్లెదుటే చొరబాటుదారులు ఎలా వస్తున్నారు? ఒకవేళ వారు వస్తున్నారంటే అది మీ పరిపాలనా వైఫల్యమే కదా? మీ చేతుల్లో బీఎస్ఎఫ్, సీమా సురక్షా బల్ ఉన్నాయి. అయినా చొరబాటులు జరుగుతున్నాయని మీరే ఆరోపిస్తున్నారు" అని ఒవైసీ ప్రభుత్వాన్ని నిలదీశారు. చొరబాటుదారుల ఆరోపణను తిప్పికొడుతూ, "ఇక్కడేమైనా బంగారు గనులు దొరికాయా? లేక చమురు నిక్షేపాలు బయటపడ్డాయా? ప్రజలు గుంపులు గుంపులుగా వలస రావడానికి? సీమాంచల్ ప్రాంత ముస్లింలు దేశ విభజన సమయంలో బంగ్లాదేశ్‌కు వెళ్లకుండా భారత్‌నే తమ దేశంగా ఎంచుకున్నారు. వారిని ఇప్పుడు చొరబాటుదారులు అని నిందిస్తున్నారు. కనీసం 10 మంది చొరబాటుదారుల పేర్లయినా బీజేపీ చెప్పగలదా?" అని ఆయన సవాల్ విసిరారు. ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో ఉన్న ముస్లింల కోసం ఏమీ చేయనందుకే, వారిని కించపరిచేలా బీజేపీ మాట్లాడుతోందని ఆరోపించారు. సీమాంచల్ ప్రాంత అభివృద్ధిని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఒవైసీ విమర్శించారు. "పాట్నా, దర్భంగా, భాగల్‌పూర్‌లలో ఎయిమ్స్, ఐఐటీలు కట్టామని ప్రధాని చెబుతారు. కానీ అరరియాలో ఏం చేశారో చెప్పలేరు. అందుకే ఇక్కడి యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తోంది" అని ఆయన పేర్కొన్నారు. ఓట్ల దొంగతనం జరుగుతోందన్న రాహుల్ గాంధీ ఆరోపణలపై మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాలను చాలాసార్లు క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ఒవైసీ సూచించారు. "మనం పోటీ పడుతోంది బీజేపీతో. కళ్లు మూసి తెరిచేలోపు మిమ్మల్ని మాయం చేయగలరు" అని ఆయన వ్యాఖ్యానించారు. 2020 బీహార్ ఎన్నికల్లో ఒవైసీ పార్టీ సీమాంచల్ ప్రాంతంలో 5 స్థానాలు గెలిచి సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని 17% ముస్లిం జనాభాలో ఈ ప్రాంతంలోనే అధికశాతం ఉన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే మహబూబ్నగర్



హైదరాబాద్ నవంబర్ 8 : (లోకల్ గైడ్ ప్రతినిధి)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా వెంగళరావునగర్ డివిజన్ లోని యాదగిరి నగర్ లో బూత్ నెంబర్ 141 నుండి 145వ బూత్ లలో ప్రచారం నిర్వహించిన తాండూరు ఎమ్మెల్యే, యాదగిరి నగర్ ఇంచార్జీ బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే బీఎంఆర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలతో ముఖాముఖీగా మాట్లాడి, ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరిస్తూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



## కురువలు ఐక్యత చాటాలి - కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతయ్య.



గద్వాల /కేటీ దొడ్డి/గట్టు :కురువలు ఐక్యతతో కలిసి మెలిసి నిలవలని, విద్య, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత భర్త కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య అన్నారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాసు జయంతి పురస్కరించుకొని గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండలం సుల్తాన్ పురం, చింతలకుంట, కుచినెర్ల, గట్టు మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలో కురువ సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస తన కీర్తనలు, రచనలతో సమాజంలో అసమానతులపైన, కుల వ్యవస్థపైన ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. సామాజిక రుగ్మతల నిర్మూలనకు కనకదాస చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు. అటువంటి మహానీయుని జయంతిని పండుగగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి, డి.ఆర్.శ్రీధర్, పాతపాలెం ఆనంద్ గౌడ్, ధరూర్ రవి, నందిన్నె రాఘవేంద్ర, నందిన్నె వెంకటేశ్, శ్రీనివాస్ గౌడ్, బిల్డర్ రామకృష్ణ, చింతల కుంట గోవర్ధన్, వీరన్న గౌడ్ అయా గ్రామాల నాయకులు, కురువ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



హైదరాబాద్ నవంబర్ 8 (లోకల్ గైడ్ ప్రతినిధి )జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పార్టీకి చెందిన సీనియర్ నాయకులు.. యువకులు నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారు..కొత్తగా కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువా వేసి స్వాగతం పలికిన జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ .కాంగ్రెస్ పార్టీలో హేమావతి నగర్ బస్తీ ప్రెసిడెంట్ బాలు గారు.. యూత్ ప్రెసిడెంట్ టింకు . సీనియర్ నాయకులు..సంజీవ్ .. విజయ్ . యువ నాయకులు..దినేష్ .. రాజకుమార్ .. సురేష్ . తదితరులు..ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ.. నవీన్ యాదవ్ నాయకత్వంలో జూబ్లీహిల్స్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతాం. ఆయన గెలుపులో భాగస్వాములమై.. యువత అభివృద్ధికి కృషి చేస్తాం అని తెలిపారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు.. కార్యకర్తలు..అభిమానులు.. తదితరులు..పాల్గొన్నారు.

## వంగూరి వాచకం- నవరత్నాలు

1. ఎంతో సాధించానని
అంతగా ఎగిసి
పడతావెందుకు నింగికెగిసిన
మేఘం
వంగి నేలపై కురియదా
చివరకు

2.పెద్దలంటే ఎందుకు
అంత ఉదాసీనత
గోడలే గోపురానికి
ఇచ్చేను కదా భద్రత.

3.ఎందరో చేస్తారు
ఆలోచన
కొందరే చేస్తారు
ఆచరణ .

4.సాధనే చేతనకు
సోపానం
రోదనే వేదనకు
సౌకర్యం.

5.పాఠాలెన్నో నేర్చానని
చేసెదవేల పరిహాసం
గుణపాఠాలు నేర్పక
కలుగునా మనోవికాసం.

6.జీవిత పోరాటంలో
జీవనతరంగాలెన్నో
మది పదిలపరిచిన
సాగరమెంత లోతో.

7.కంటికి ఇంపుగా లేదని
కసురుకుంటా వేలా
మురిసిన మనసే
ముత్యమై మెరిసిపోదా.

8.అందమైన జీవితం
పొందలేదని కుంగిపోతావేలా
సజీవ నిర్మాతగా
ముందుకు కదిలి
అందుకోవేలా.

9.మనిషి బండి నడిపించేను
మన్నికైన పిడికెడు గుండె
పద్ధతిగా నీవు
నడుచుకుంటేను పదిలంగా
నిన్ను చూసుకుండు.

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్



## బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



హైదరాబాద్ నవంబర్ 8 (లోకల్ గైడ్ ప్రతినిధి )జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పార్టీకి చెందిన సీనియర్ నాయకులు.. యువకులు నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారు..కొత్తగా కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువా వేసి స్వాగతం పలికిన జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ .కాంగ్రెస్ పార్టీలో హేమావతి నగర్ బస్తీ ప్రెసిడెంట్ బాలు గారు.. యూత్ ప్రెసిడెంట్ టింకు . సీనియర్ నాయకులు..సంజీవ్ .. విజయ్ . యువ నాయకులు..దినేష్ .. రాజకుమార్ .. సురేష్ . తదితరులు..ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ.. నవీన్ యాదవ్ నాయకత్వంలో జూబ్లీహిల్స్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతాం. ఆయన గెలుపులో భాగస్వాములమై.. యువత అభివృద్ధికి కృషి చేస్తాం అని తెలిపారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు.. కార్యకర్తలు..అభిమానులు.. తదితరులు..పాల్గొన్నారు..

## ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి

### - గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.



గద్వాల, లోకల్ గైడ్:ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని కే ఎస్. ఫంక్షన్ హాల్ నందు ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థి విద్యార్థులకు ఏర్పాటు చేసిన మోటివేషన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు చదువుకోవాలని, చదువుతూనే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. చదువు వల్ల మనకు జ్ఞానం పెరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు ప్రతి ఒక్కరు చదువుకోవాలని వారి తల్లిదండ్రులు విద్యార్థులకు పాఠశాలకు పంపాలన్నారు. ఇప్పుడిప్పుడే గ్రామీణ ప్రాంత ప్రజలలో చైతన్యం రావడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క వారి పిల్లల చదువుపై ఆలోచించడం జరుగు తుందన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అత్యున్నత విద్యకు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా గద్వాలలోని గురుకుల పాఠశాలలు, ఇంటర్, డిగ్రీ, పీజీ పాలిటెక్నిక్, మెడికల్ నర్సింగ్ కాలేజీలను తీసుకురావడం జరిగిందన్నారు. అన్ని రకాల విద్య కోర్సులను గద్వాలలో తీసుకురావడం జరిగిందని చెప్పారు. ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే పరిస్థితి లేకుండా అన్ని సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులకు మోటివేషన్ అవగాహన ఎంతో అవసరమన్నారు. చదువుతోపాటు సమాజంలో జరుగుతున్న విషయాలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత శాతం సాధించి గద్వాల నియోజకవర్గం, మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాబు నాయుడు, గౌరవాధ్యక్షుడు బీచుపల్లి, వివిధ పాఠశాల కరస్పాండెంట్స్, ఉపాధ్యాయులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ ను గెలిపించండి



హైదరాబాద్ నవంబర్ 8 (లోకల్ గైడ్ ప్రతినిధి)నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం “ఎల్లికలు” గ్రామానికి చెందిన కూరగాయల వ్యాపారం చేసుకుంటూ జీవనం గడుపుతున్న దంపతులు శ్రీకాంత్ రేణుక తమకున్న టాలెంట్ తో భర్త రైటర్ గా.. భార్య గాయనిగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన నవీన్ యాదవ్ పైన అద్భుతంగా పాట పాడి నేడు నవీన్ యాదవ్ ని వారి ఇంటి దగ్గర కలిసి పాట విడుదల చేయడం జరిగింది..ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. శ్రీకాంత్-రేణుక దంపతులకు నవీన్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేసి.. పాలమూరు మట్టిలో మాణిక్యమని గాయని రేణుక ని ప్రశంసించారు.. భవిష్యత్తులో మరిన్ని పాటలు పాడాలని నవీన్ యాదవ్ వారిని ప్రోత్సహించారు..



## ఘనంగా డికె. సత్య రెడ్డి వర్ధంతి



గద్వాల, లోకల్ గైడ్:గద్వాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డికె. భరత సింహ రెడ్డి తండ్రి డికె.సత్య రెడ్డి వర్ధంతిని శనివారం గద్వాల పట్టణంలోని ఎస్ వీ ఈవెంట్ హాల్ దగ్గర ఘనంగా నిర్వహించారు. ఆయన సమాధి వద్ద, జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ దగ్గర ఉన్న ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే డికె. భరత సింహ రెడ్డి, బీజేపీ నాయకులు పూల మాల వేసి నివాళులు అర్పించారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ శక్తి న్యూ వాయిసెస్ తరుపున నేత్రదానం.






నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).మాజీ కౌన్సిలర్ దుబ్బా అశోక్ సుందర్ సతీమణి దుబ్బ రూప అనారోగ్య కారణం వల్ల మరణించారు. అంతటి దుఃఖం సమయం లో లయన్స్ క్లబ్ ఆఫ్ శక్తి న్యూ వాయిసెస్ జెడ్ సి ఎమ్ జె ఎఫ్ లయన్ డా “”ఝాన్సీరాణి పసలపూడి , దుబ్బరూప భర్త అయిన దుబ్బ అశోక్ సుందర్,కూతురు సాధిక ,కుమారుడు దీత్విక్ తో మాట్లాడి ఐ డొనేషన్ చేయుటకు ప్రోత్సహించడం జరిగింది.శక్తి న్యూ వాయిసెస్ ప్రెసిడెంట్ లయన్ సరిత కోట మరణాంతరం నేత్రదానం చేసి మరో 2 కుటుంబాలలో వెలుగును నింపుతున్న కుటుంబ సభ్యులు ఎందరికో ఆదర్శం గా నిలిచారనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.క్లబ్ యూత్ కో ఆర్డినేటర్ సుస్మిత . పాస్టర్ సమర్పణ.డా.పుల్లారావు , డా .అనిత , టెక్నీషియన్ జానీ ఆధ్వర్యంలో ఐ డొనేషన్ కార్యక్రమం నిర్వహించారు

## సదరు ఉత్సవాలకు రావాలని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కి ఆహ్వానం.



జడ్చర్ల నవంబర్ 8 (లోకల్ గైడ్):జడ్చర్ల పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో నవంబర్ 15న జడ్చర్ల యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే సదరు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు. ఈ ఉత్సవాలకు రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి నీ వారి నివాసంలోని హైదరాబాదులో కలిసి ఆహ్వాన పత్రికను అందించి సదరు ఉత్సవాలకు హాజరు కావాలని జడ్చర్ల యాదవ సంఘం ఆధ్వర్యంలో కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ సదరు ఉత్సవాలకు వస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సదర్ కమిటీ అధ్యక్షులు బండి గిరి యాదవ్. ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్. ఉపాధ్యక్షులు మచ్చల శ్రీను. యాదవ బండ గిరి ప్రసాద్ యాదవ్. సి.రమేష్ యాదవ్. సంఘం సీనియర్ నాయకులు విశ్వేశ్వర్ యాదవ్. వంగూరు హరిత నరసింహ యాదవ్. ప్రభాకర్ యాదవ్. మల్లేష్ యాదవ్. డి. శివకుమార్ యాదవ్. పెద్దపల్లి శ్రీనివాస్ యాదవ్. మల్లికార్జున యాదవ్. వెంకటయ్య యాదవ్. వరుణ్ యాదవ్. మరియు సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సి ఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.



జడ్చర్ల నవంబర్ 8( లోకల్ గైడ్):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశం మేరకు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత. మార్కెట్ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి. వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యానందం. శివకుమార్. మాలిక్ షాకీర్. కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మీనాజొద్దీన్. టౌన్ వైస్ ప్రెసిడెంట్ చాగంటి రఘు. కౌన్సిలర్లు కుమ్మరి రాజు. గుండు ఉమాదేవి. వెంకటేష్. ఎర్ర ఆనంద్. భాస్కర్ రెడ్డి. అనుప కృష్ణయ్య. గడ్డం బెన్ని. తుంగ రఘు. మార్కెట్ డైరెక్టర్లు కాగాలి ముద్దీన్. లక్ష్మణ్. యాదయ్య. రాజు నాయక్. మాజీ ఎంపీటీసీ లక్ష్మమ్మ. సుగుణమ్మ. మాజీ సర్పంచ్ గోపాల్. నక్క రఘు. వెంకటేష్. ఇంతియాజ్. తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పుష్పాంజలి కట్టించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్.



జడ్చర్ల నవంబర్ 8 (లోకల్ గైడ్):జడ్చర్ల మండల పరిధిలోని నసరుల్లాబాద్ గ్రామం మాజీ సర్పంచ్ కీ. శే. చెన్నయ్య అకాల మరణంతో వారి పార్థివదేహానికి పూలమాల వేసే శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు గుండె నిబ్బరం చేసే మనోధైర్యాన్ని ఆ దేవుడు ప్రసాదించాలని ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేసిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు. నసరుల్లాబాద్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సి ఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.



జడ్చర్ల నవంబర్ 8 (లోకల్ గైడ్):జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల కేంద్రంలో శనివారం రోజు రాజాపూర్ ముఖ్య కూడలిలో ఏర్పాటు చేసిన. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం రాజాపూర్ మండల కేంద్రంలో పార్టీ నాయకులు. కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి కేకు కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు. యువజన కాంగ్రెస్ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## కొల్లు మల్లేష్ ని పరామర్శించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్.



జడ్చర్ల నవంబర్ 8 (లోకల్ గైడ్):జడ్చర్ల మండల పరిధిలోని నసరుల్లాబాద్ గ్రామ పంచాయతీకి చెందిన కొల్లు మల్లేష్ మాతృమూర్తి కీ. శే. జంగమ్మ ఇటీవలే మరణించిన విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్. శనివారం రోజు వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది. అలాగే కొల్లు మల్లేష్ మరియు కుటుంబ సభ్యులకి ధైర్యం చెప్పి అండగా ఉండాలని హామీ ఇచ్చిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే శేఖర్.

# దుబ్బ రూప పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి. చిరుమర్తి లింగయ్య .

దళిత సంఘాల నాయకులు .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జగ్జీవన్ రావు భవనం నుండి పెద్ద మొత్తము ర్యాలీతో మాదిగ సంఘాల జేఏసీ,మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం తరపున గడియారం సెంటర్ వద్ద గల సెంటినరీ చర్చ్ వద్ద.. దుబ్బ రూప పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించినారు . ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి , నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ మెంబర్ కత్తుల జాన్ శాస్త్రి, మాస్ గౌరవ అధ్యక్షులు, పెరిక ఉమామహేశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు పెరిక కరంజయరాజు , కత్తుల షణ్ముఖ కుమార్ గౌరవ అధ్యక్షులు, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ చింత శివరామకృష్ణ, పెరిక సంయుక్తరాణి, అభిమన్యు శ్రీనివాస్,గణేష్ బి ఆర్ ఎస్ లీడర్,నలగొండ పట్టణ అధ్యక్షులు విరిగి ప్రసాద్, పెరిక చిట్టి హరిప్రసాద్, రెడ్డపాక విజయ్,కత్తుల సందీప్ సన్నీ, బుర్రి స్వామి, బొజ్జ నరసింహ,కత్తుల కాశీనాథ్,మంగలీ పెల్లి శ్రవణ్ కుమార్, బీసీ సంఘం నాయకులు, మమ్మద్ ఆసిఫ్, బి ఆర్ ఎస్,మైనార్టీ నాయకులు, పుల్లెంల సందీప్, క్విట్, న్యూస్, కత్తుల రమేష్, సింగారపు జగదీష్, దుబ్బ అనిల్, దుబ్బ పరమేష్, వంగూరు రవి, చిరుమర్తి ఉపేందర్, సత్యనారాయణ, యాదగిరి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు



తెలంగాణ(లోకల్ గైడ్). రాష్ట్ర రథసారథి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ, సంక్షేమమే తన లక్ష్యంగా ప్రజల సేవే తన గమ్యంగా ముందుకు పోతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి (56)జన్మదిన వేడుకలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆదేశానుసారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, వర్ధన్నపేట పట్టణాధ్యక్షుడు మైస సురేష్ కుమార్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య ఆధ్వర్యంలో వర్ధన్నపేట మున్సిపాలిటీ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం రోజున కేక్ కట్ చేసి మండల ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు అన్ని విధాలుగా సమన్యాయం కల్పిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. కులగనన, ఎస్సీ వర్గీకరణ చేపట్టి చరిత్రలో నిలిచారని కొనియాడారు.70 వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాలలో వెలుగును నింపారని, ఎన్నో సంవత్సరాల నుండి ఎవరూ పట్టించుకోని మామునూరు విమానాశ్రయానికి నిధులు కేటాయించారని తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే రాష్ట్రంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేసి,సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని మంత్రులకు ఎమ్మెల్యేలు కూడా అపాయింట్మెంట్ ఇవ్వకుండా గడీల పాలన సాగిస్తే, ఆ గడీల పాలన నుండి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు నుండి మంత్రులు,ఎమ్మెల్యేలకే కాకుండా సామాన్య ప్రజలకు కూడా అపాయింట్మెంట్ ఇస్తూ ప్రతినిత్యం రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తూ దేశం గర్వించే ముఖ్యమంత్రిగా పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తూ, వచ్చే రెండు పర్యాయాలు కూడా రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోశాల వెంకన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు మరుపట్ల అరుణ,మాజీ కౌన్సిలర్లు సమ్మెట సుధీర్,మంచాల రామకృష్ణ,టి , కత్రియాల,ఇల్లంద టెంపుల్ చైర్మన్లు కట్ట వెంకటయ్య,మైదం బుచ్చి మల్లు, అయినవోలు మల్లికార్జున స్వామి దేవస్థానం డైరెక్టర్లు గుంటి కుమారస్వామి,నూనావత్ భీమా నాయక్, మార్కెట్ డైరెక్టర్ అంగోత్ నాను నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి అన్వర్, మరుపట్ల సాయికుమార్, ల్యాబర్తి,కొత్తపెల్లి,నల్లబెల్లి, వెంకట్రావు పెల్లి గ్రామాల అధ్యక్షులు చిదుముల్ల భాస్కర్, తాళ్ళపెల్లి యాదగిరి గౌడ్,తాటికాయల దిలీప్,ఎండి వలి పాషా,చెన్నారం మాజీ సర్పంచ్ సింధం లక్ష్మీనారాయణ,అబిడి సోమిరెడ్డి,గద్దం సమ్మయ్య గౌడ్,మల్లెపాక సమ్మయ్య సంకినేని దేవేందర్ రావు,చిటూరి రాజు,నారాయణ,లింగం రజిత రెడ్డి,మెరుగు రమేష్,మడత ప్రశాంత్ గౌడ్,బక్కతట్ల లింగా రాజు,దుబ్బ యాకయ్య,సంకినేని గంగా రాజు, ఆరెల్లీ నాగరాజు,పోషంపెల్లి స్వామి,మెరుగు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మెకానిక్ యాదయ్యని పరామర్శించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్.



జడ్చర్ల నవంబర్ 8 (లోకల్ గైడ్):జడ్చర్ల కేంద్రంలోని మారుతి నగర్ లో నివాసముంటున్న మెకానిక్ యాదయ్య కి ఇటీవలే యాక్సిడెంట్ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ శనివారం రోజు వారి నివాసానికి వెళ్లి మెకానిక్ యాదయ్య నీ పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే ధైర్యం చెప్పి అండగా ఉంటానని హామీ ఇచ్చిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు సలీంని పరామర్శించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్.



జడ్చర్ల నవంబర్ 8 (లోకల్ గైడ్):జడ్చర్ల కేంద్రంలోని నిమ్మబాయి గడ్డకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సలీం మాతృమూర్తి ఇటీవలే మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ శనివారం రోజు వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది. అలాగే సలీం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.

# శ్రీ కృష్ణ దేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో 35వ కార్తీక మాస వనభోజన మహోత్సవానికి

-ఆహ్వానించిన కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు

-మిరియాల రాఘవరావు, యువ నాయకుడు మిరియాలు ప్రీతం




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి, పఠాన్ చేరు నియోజకవర్గాల లోని కాపు చందానగర్ ఇస్నాపూర్ నుండి చందానగర్ పరిధిలో ఉన్న శ్రీ కృష్ణ దేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో 35వ కార్తీక మాస వనభోజన మహోత్సవం నవంబర్ 9వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి శేరిలింగంపల్లి చౌరస్తా సమీపంలోని యస్.ఎన్.రెడ్డి గార్డెన్ లో భక్తిశ్రద్ధలతో ప్రారంభం కానుంది. ఈ మహోత్సవానికి కాపు సంఘానికి చెందిన పెద్దలు, ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సేవకులు, సీనియర్ పౌరులు పెద్ద ఎత్తున హాజరుకానున్నా రు. సంఘం సభ్యులు ఈ వనభోజనాన్ని ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతను ప్రతిబింబించే వేదికగా మలుస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు మిరియాల రాఘవ రావు, మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ..కాపు సంఘం ద్వారా సమాజంలో ని ఐక్యత, సోదరభావం మరింత బలపడుతుంది. యువతలో సాంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందించడం లో ఇటువంటి వనభోజనాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పూజా విధానాలు, ఆత్మీయ భోజన సదస్సు, సమాజాభివృద్ధి అంశాలపై చర్చలు కూడా నిర్వహించనున్నారు. కాపు సంఘం నిర్వాహకులు ప్రతి కుటుంబాన్ని, ప్రతి సభ్యుడిని ఈ ఉత్సవంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆహ్వానించారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

-పాల్గొన్న..డిఎస్పీ ప్రభాకర్, పర్శా శ్యామ్ రావు, నరసింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పఠాన్ చేరు లో అన్నదానం




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): సిఎం అనుముల రేవంత్ రెడ్డి 57వ పుట్టినరోజు సందర్భంగా పఠాన్ చేరు నియోజకవర్గం లో పేద కుటుంబాలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శ శ్యామ్‌రావు, జిల్లా ఐఎన్‌టియూసీ అధ్యక్షులు నర్సింహరెడ్డి, నావరి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భానికి ముఖ్య అతిథిగా పఠాన్ చేరు డీఎస్పీ ప్రభాకర్, 112వ డివిజన్ కార్పొరేటర్ పుష్ప నగేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గాండ్ల శ్రీనివాస్, సంజీవ్‌రెడ్డి, మతిన్, అతిక్, విక్రమ్ గౌడ్, మహేందర్ రెడ్డి, ముత్తంగి అశోక్, శ్రీను, రమేష్, సతీష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి -మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పది లక్షల విరాళం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బీరంగూడలో ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం సమీపంలో, సుమారు ఒక కోటి 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఈ కొత్త అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణం చేపట్టాలని ఆలయ సమితి నిర్ణయించింది. ఈ మహత్తర ధార్మిక కార్యక్రమానికి విశేషంగా సహకారం అందిస్తూ, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పది లక్షల రూపాయల విరాళం అందించారు. ఆలయ నిర్మాణానికి ఆయన ఇచ్చిన ఈ విరాళం స్థానిక భక్తులలో ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ..బీరంగూడలో అయ్యప్పస్వామి దేవాలయం ఏర్పాటవడం ఆ ప్రాంతానికి ఆధ్యాత్మికంగా అభివృద్ధి తెస్తుంది. ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో కలిసి ఈ పవిత్ర ఆలయ నిర్మాణంలో భాగస్వాములవ్వాలి అని ఆకాంక్షించారు.ఆలయ నిర్మాణ సమితి సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని దాతలు ముందుకు రావాలని కోరారు. స్థానిక ప్రజలు కూడా ఈ ఆలయం నిర్మాణం పూర్తయితే బీరంగూడ, అమీన్ పూర్ పరిసర ప్రాంతాల భక్తులకు సౌకర్యవంతమైన పూజా స్థలం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్‌లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

-పేదవాసులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్న

-కాంగ్రెస్ యూత్ నాయకుడు మిరియాల ప్రీతం





హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్‌లో సిఎం అనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో జరిగింది. స్థానిక బస్తీ ప్రజలు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వేడుకలలో కేక్ కటింగ్ అనంతరం పేదవాసులకు బిర్యానీ పార్సెల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ..తెలంగాణకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా రావడం ప్రజల అదృష్టం అని, ఆయన పాలనలో ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు, చెరువుల సంరక్షణ వంటి ముందు చూపు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇవి రానున్న తరాలకు లాభదాయకం అవుతాయి అని తెలిపారు. రాబోయే పదేళ్లపాటు రేవంత్ రెడ్డి సీఎం పదవిలో కొనసాగాలని కోరుకుంటున్నామన్నారు. అలాగే వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ముఖ్యమంత్రి మీద ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పరదేశి నాయుడు, చంద్రశేఖర్, టిల్లు, రాకేష్, శ్రీను, బస్తి వాసులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కట్ర్యాల కాంగ్రెస్ నాయకులు



వరంగల్ ( లోకల్ గైడ్ ) : హైదరాబాదులోని చెంగిచర్ల లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగర గాని ప్రీతంను కట్ర్యాల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 56వ జన్మదిన సందర్భంగా నగర గాని ప్రీతం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండలం మైనార్టీ అధ్యక్షులు ఎండి అక్బర్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, కట్ర్యాల కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్ గౌడ్, మండల మహిళా నాయకురాలు తీగల సునీత గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్ష పదవికి సహకరించాలని బండి ప్రభాకర్ వినతి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్ష పదవికి తానే తాను అన్ని విధాల అర్హుడునని తనకు సహకరించాలని టిపిసిసి ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ కోరారు.ఈ మేరకు శనివారం హైదరాబాద్ గాంధీభవన్ లో ఆయన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లను కలిసి మాట్లాడారు.గత 20సంవత్సరాలుగా నియోజకవర్గంలో పార్టీని అధికారంలోకి తేవడానికి చేసిన కృషి,తాను చేసిన ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు అభివృద్ధి గురించి వారికి కూలంకుషంగా వివరించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10సంవత్సరాల పాటు అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటు పార్టీ లోపేతానికి కృషి చేసామని,అదేవిధంగా ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని స్థానిక నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటు వారిని ముందుకు నడిపిస్తు పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేసి పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే గడ్డం వినోద్ గెలుపుకు కృషి చేసినట్లు తెలిపారు.అదేవిధంగా మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్ష పదవికి వారి వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఆయన వెంట రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి జమ్మికుంట విజయ్,నెన్నెల సర్పంచ్ తోట శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెంకట్ యాదవ్,పట్టణ మైనార్టీ నాయకులు ఖదీర్ తదితరులు ఉన్నారు.

# భారత మాజీ ఉప ప్రధాని లాల్ క్రిష్ణ అద్వానీ జన్మదిన వేడుకలు





చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని లాల్ క్రిష్ణ అద్వానీ జన్మదిన వేడుకలు బీజేపీ మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రథయాత్రతో దేశం మొత్తం కాషాయి జెండాను విస్తరింప జేసిన యోధుడు భారతదేశ మాజీ ఉప ప్రధాని భారతరత్న లాల్ కృష్ణ అద్వానీ 97వ జన్మదిన సందర్భంగా మండల అధ్యక్షులు నూప రమేష్ కేక్ కట్ చేసి, అందరికీ మిఠాయి అందించారు. భారతదేశపు అత్యున్నత రాజ నీతజ్ఞులలో ఒకరని, తరతరాలుగా బీజేపీ కార్యకర్తలకు మార్గదర్శక కాంతి పుంజమైన భారతరత్న,ఆదర్శనీయులు, పూజ్యులులాల్ కృష్ణ అద్వానిజీకి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. నిజమైన దర్శకుడైన అద్వాని జీవితం జాతీయత, ప్రజాస్వామ్యం సాంస్కృతిక గర్వం యొక్క ఆదర్శాల పట్ల అచంచలమైన నిబద్ధతకు ఉదాహరణగా నిలిచిన అభినవ సర్దార్ అని, ఆయన నాయకత్వం, సమగ్రత, వినయం భారతీయ జనతా పార్టీని మాత్రమే కాకుండా భారతదేశ రాజకీయ ప్రయాణాన్ని కూడా ప్రభావితం చేసిన ఉక్కు మనిషని అన్నారు. ఆయన ఆశీస్సులు మనల్ని నడి పిస్తాయని, ఆశయాలు మన బాటలో వెలుగుల్ని పూయిస్తాయని, యుగ పురుషుడికి వినయత పూర్వక జన్మదిన జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ మెంబర్ బాబా పాహిం, జిల్లా కార్యవర్గ సభ్యులు గూనూరు రమణ, మండల కార్యదర్శి ముత్తారం శ్రీనివాస్, చారి, పరిష్క వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లల క్రమశిక్షణకు మార్గనిర్దేశం చేయాలి

వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం




చర్ల : లోకల్ గైడ్ :పిల్లల క్రమశిక్షణపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని వనవాసీ కళ్యాణ పరిషత్ భద్రాద్రి జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ అన్నారు. బెస్త కొత్తూరు గ్రామానికి చెందిన రైతు నల్లూరి రామకృష్ణ సతీమణి తులసి కుమారి జ్ఞాపకార్థం వారి కుమారుడు, కోడలు నల్లూరి రూప్ చంద్ - శిరీష, కుమార్తెలు - అల్లుల్లు ధనలక్ష్మి - వెంకట్రావు, శ్రీదేవి - వెంకట రామారావు దంపతులు వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం విద్యార్థులకు భోజన ఏర్పాట్లు చేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సూర్యనారాయణ మాట్లాడుతూ వనవాసీ సంస్థ కేవలం ఆదివాసీల అభ్యున్నతి కొరకు ఏర్పాటు చేసినదని అని తెలిపారు. వారికి విద్య, వైద్యం అందచేస్తూ వారికి భరోసా ఇస్తోందని వెల్లడించారు. సంస్థ ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం తీసుకోదని, దాతల ద్వారానే నిదులను సేకరిస్తుందని వెల్లడించారు. వనవాసీకు నల్లూరి కుటుంబం అందిస్తున్న సేవలు మరువలేనిదని పేర్కొన్నారు. చిన్నారుల చదువులకు వారు ప్రతి ఏటా తమ సహకారం అందిస్తున్నారని, ఇటువంటి దాతలు తమకు లభించడం సంతోషకరమని అన్నారు. విద్యార్థులు దాతల సహకారంను వృధా చేయకుండా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, నిలయ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నల్లూరి కృష్ణార్జున్ రావు, నల్లూరి దుర్గ, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతమైన సేవలు అద్భుతం సీఆర్ఎం జాతీయ బృందం కితాబు



కొత్తగూడెం : లోకల్ గైడ్ :జిల్లాలో వైద్య సేవలు ప్రమాణాలు పరిశీలించడానికి వచ్చిన సీఆర్ఎం కామన్ రివ్యూ మిషన్ బృంద సభ్యులు డాక్టర్ జీబీ సింగ్ రాష్ట్ర స్థాయిలో నిన్న ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక జిల్లాలో తాము పరిశీలించిన ఇల్లందు, భద్రాచలం ఆసుపత్రుల సేవలపై ప్రత్యేక ప్రస్తావన తెచ్చారు. మారుమూల ప్రాంతాల్లో సైతం స్పెషలిస్ట్ వైద్య సేవలు అద్భుతంగా అందుతున్నాయని, మంచి ప్రమాణాలు సైతం పాటిస్తూ నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని కొనియాడారు. అన్ని స్థాయిలలో సిబ్బంది సైతం ఎంతో శ్రద్ధ, అంకిత భావంతో తో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రులలో అన్ని వార్డులను క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు చాలా మంది రోగులతో తాము మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నా మని, వైద్య సేవల పై అందరూ చాలా సంతృప్తిగా ఉన్నారని అన్నారు. ఆసుపత్రులలో వార్డులు, ఆపరేషన్ థియేటర్ ,లేబర్ రూమ్ లు చాలా బాగా నిర్వహిస్తున్నారని, సానిటేషన్ కూడా బాగుందని కితాబిచ్చారు.జిల్లాలోని డయలిసిస్ సేవలు కూడా చాలా బాగున్నాయని అన్ని సెంటర్స్ లో అన్ని బెడ్స్ నిండి ఉన్నాయన్నా సంగతి తాము గమనించామని తెలిపారు.ఇల్లందు ఆసుపత్రి లో భవన స్థలం తక్కువ ఉన్నప్పటికీ సేవలు స్థాయికి మించి చేస్తున్నారని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో సైతం రేడియాలజిస్ట్, మత్తు వైద్యులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సరిపడా స్థాయిలో ఉండడం ,టిఫా స్కాన్ సేవలు సైతం ఉండడం విశేషం అని తెలిపారు. భద్రాచలం ఆసుపత్రి జిల్లాకే గర్వకారణం అని, 200 పడకలతో ఐసీయూ, ఎస్ ఎన్ సి యు, ఎన్ ఆర్ సి, ఆపరేషన్ థియేటర్ సేవలు అద్భుతంగా ఆదర్శంగా ఉన్నాయన్నారు. తీవ్ర స్థాయిలో సిబ్బంది కొరత ఉన్న వాటిని అధిగమించి అక్కడ ఉన్న సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని కితాబిచ్చారు. సిబ్బంది కొరత తీరితే మరింత సేవలను అందించే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అన్ని స్థాయిలో ఆసుపత్రిలో ప్రమాణాల విషయంలో నిరంతరంగా శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని సూచించారు. ఆసుపత్రులలో మౌలిక వసతులు, సీ ఎస్ ఆర్ నిధుల వినియోగం ఇతర విషయాలలో జిల్లా కలెక్టర్ మద్దతు, ప్రోత్సాహం బాగుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో సీఆర్ఎం సభ్యులతో పాటు రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమీషనర్ సంగీత సత్యనారాయణ, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ కుమార్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్, భద్రాద్రి జిల్లా డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు, డీ ఎం హెచ్ వో డాక్టర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 3లక్షలు కొట్టు డబుల్ బెడ్ రూం ఇల్లు పట్టు...

### డబుల్ బెడ్ రూం ఇండ్ల అమ్మకాలు షురూ.

### డిసిసి అధ్యక్ష పదవి సైతం ఇప్పిస్తానంటున్న ఓ కాంగ్రెస్ నాయకుడు..





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల బేర సారాలు ప్రారంభమయ్యాయి.డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కావాలంటే 3లక్షలు చెల్లించాల్సిందేనని గంట పథంగా హనుమాన్ బస్తీకి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడు,అశోక్ నగర్ కు చెందిన మరో కాంగ్రెస్ నాయకురాలితో మాట్లాడుతున్న ఆడియోలు సోషల్ మీడియాలో బహిర్గతమయ్యాయి.ఎన్నికల సమయంలో ఓటర్లు డబ్బులు తీసుకుంటు లేరా ఆదేవిధంగా మన ప్రభుత్వం ఇచ్చే పథకాలలోను వారు డబ్బులు చెల్లించాల్సిందేగా అని వారిద్దరు చర్చించుకుంటుండడంతో జిల్లాలో పెద్ద దుమారమే లేచింది.అసలు మన కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంపాదించుకోవడం అంటు వారిద్దరు మాట్లాడుకుంటు,వార్డు వారీగా పోటీ చేయబోయే కాంగ్రెస్ అభ్యర్థులు ఒక్కో డబుల్ బెడ్ రూం ఇల్లుకు 3లక్షలు చొప్పున లబ్దిదారుల వద్ద వసూలు చేసి ఇల్లు కేటాయించే విధంగా పైరవిలు చేస్తామని ఆ నాయకుడు మాట్లాడడం విశేషం.అంతేకాకుండా జిల్లా డిసిసి అధ్యక్ష పదవి సైతం ఇప్పించేందుకు ఏఐసిసి లో తనకు పెద్ద నాయకులతో పరిచయాలు ఉన్నాయంటు బెల్లంపల్లికి చెందిన ఓ నాయకుడికి జిల్లా డిసిసి అధ్యక్ష పదవి ఇప్పించబోతున్నట్లు మాట్లాడారు.ప్రభుత్వం బెల్లంపల్లి పట్టణంలో ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు అందించే పథకానికి ఈనెల16వరకు లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించిన 2రోజుల్లోనే 3లక్షలకే డబుల్ బెడ్ రూం ఇల్లు ఇప్పిస్తామంటు కొంతమంది కాంగ్రెస్ నాయకుల పైరవిలు షురు కావడం జిల్లా,రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా డబుల్ బెడ్ రూం ఇండ్ల పథకానికి సంబంధించిన భేరసారాల ఆడియో లీక్ అవ్వడం జిల్లాలో పెద్ద దుమారమే లేపింది.మన కాంగ్రెస్ పార్టీలో ఎదగాలంటే పథకాలను అమ్ముకోవాల్సిందేనని వారు మాట్లాడుకుంటున్నారు.అంతేకాకుండా ప్రజలు డబ్బులు తీసుకొని ఓట్లు వేసినంత కాలం మనం కూడా పథకాలను అమ్ముకోవాల్సిందేనని వారు చర్చించుకోవడం ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితులకు కూడా డబ్బులు చెల్లిస్తేనే డబుల్ బెడ్ రూం ఇండ్లు వస్తాయి మనం ఇప్పించగలమని వారు ఇరువురు మాట్లాడుకున్నారు.వీరి సంభాషణ ఆడియో లీక్ కావడంతో డబుల్ బెడ్ రూం ఇల్లు దక్కుతాయని దరఖాస్తులు చేసుకుంటున్న వారంతా తమకు నిజంగానే ప్రభుత్వం ద్వారా డబుల్ బెడ్ రూం ఇండ్లు వస్తాయా లేదా అనే సందిగ్ధంలో పడ్డారు.ఏది ఏమైనా నియోజకవర్గంలో రోజురోజుకు కొంతమంది చిన్నపాటి కాంగ్రెస్ నాయకుల వల్ల ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు అపవాదు వస్తుందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.ఆయన బెల్లంపల్లి ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి ఎమ్మెల్యేకు ప్రతి నెల ఏదో విధంగా ఒక అపవాదు వస్తుందని స్థానిక నాయకులు కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు నవీన్ యాదవ్



హైదరాబాద్ నవంబర్ 8 : (లోకల్ గైడ్ ప్రతినిధి)తెలంగాణ ప్రజల గుండెల్లో చోటు సంపాదించిన ప్రజా నాయకుడు.. అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న ముందు చూపు నాయకుడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్ కళ్యాణ్ నగర్‌లో నవీన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నేతలు.. కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా.. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ..సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాఘమయి దయానంద్ ..స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు..మహిళా నాయకులు..కార్యకర్తలు..అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి సేవా ప్రేరణ, నాయకత్వ దృక్పథం, ప్రజల పట్ల ఉన్న అనురాగాన్నికొనియాడారు..తెలంగాణకు తెలివైన నాయకత్వం ఇచ్చిన రేవంత్ రెడ్డి దీర్ఘాయుష్మంతుడై.. రాష్ట్రాన్ని అభివృద్ధి శిఖరాలకు చేర్చాలని కోరుకుంటున్నామని అన్నారు

## ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థినికి 48 వేల రూపాయల చెక్కుఅందజేత.

### శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).గూడ తన్మై శ్రీ రాజేశ్వర ఎడ్యుకేషనల్ ట్రస్ట్ లో చదువుతున్న గూడ తన్మయి తండ్రి గూడ జయరాంకు 48. 000 రూపాయల చెక్కును శనివారం అందజేయడం జరిగింది. గత సంవత్సరం కూడా శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ నుండి కాలేజీ ఫీజు నిమిత్తం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు,ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు, కార్యదర్శి మంత్రి లీలా భాయి, ట్రస్ట్ కోశాధి కారి గాదేసీతారామచందర్ రావు పాల్గొన్నారు .

## పేదలకు అండగా సీఎం సహాయనిధి -ఎమ్మెల్సీ డాక్టర్ చిన్న మైల్ అంజిరెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): జగిత్యాల పేదల కష్టసుఖాలలో అండగా నిలిచేది సీఎం సహాయనిధి అని ఎమ్మెల్సీ డాక్టర్ చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమమే పరమావధిగా తీసుకుని ప్రతి అవసరమున్న కుటుంబానికి అండగా నిలుస్తోందని ఆయన తెలిపారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ గ్రామానికి చెందిన పడాల రాజశేఖర్ అనే వ్యక్తికి సీఎం సహాయనిధి ద్వారా రూ. 24 వేల ఆర్థిక సాయం మంజూరైంది. ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి చొరవతో మంజూరైన ఈ చెక్కును శనివారం ఆయన స్వగృహంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. పేదల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి అర్హుడికి సీఎం సహాయనిధి ద్వారా సాయం అందిస్తున్నా, ప్రతి ఒక్కరి జీవితంలో చిన్న అండతో నైనా పెద్ద మార్పు రావాలన్నది మా ఉద్దేశ్యం అని అన్నారు. అలాగే ఆయన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విప్లవోద్యమ చుక్కాని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి

### సీపీఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం. డేవిడ్ కుమార్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).ప్రతిఘటన పోరాట నిర్మాత, భారత విప్లవోద్యమ అగ్ర నాయకులు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ నకిరేకల్ పట్టణంలోని కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్మారక భవన్ లో సిపిఐ (యం-యల్)







న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి సాగర్ అధ్యక్షతన జరిగింది. సభకు ముందుగా నకిరేకల్ పట్టణంలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈసభ కు సీపీఐ (ఎం -ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు యం. డేవిడ్ కుమార్ ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడుతూ భారత విప్లవొద్యమానికి చంద్ర పుల్లారెడ్డి దిశ, దశను నిర్దేశించిన విప్లవ చుక్కాని అని అన్నారు. ఇంజనీరింగ్ విద్యను మధ్యలోనే వదిలేసి విప్లవొద్యమంలో అసమానతలు లేని సమాజం కోసం నిరంతరం తపించి రివిజనిజానికి, నాయా రివిజానిజానికి వ్యతిరేకంగా పోరాడిన విప్లవ సిద్ధాంత కర్త చంద్ర పుల్లారెడ్డి అని అన్నారు. అడివి లో అడుగుబెట్టి గోదావరి ప్రాంతంలో పార్టీని విస్తపింప చేసి ఆదివాసిలకు అండగా నిలిచారు. వేలాది ఎకరాలు భూమిని పంచి పెట్టి 14రాష్ట్రాల కు విప్లవొద్యమాన్ని నిర్మించాడని అన్నారు. పొట్ల రామ నర్సయ్య, నీలం రామ చంద్రయ్య, బత్తుల వెంకటేశ్వర్ రావు ల నుండి మొదలు బూటకపు ఎన్ కౌంటర్ లో అమరులైన కా, లింగన్న, బాటన్న,మారోజు వీరన్న, దొరన్న, కృష్ణారెడ్డి, శంకరన్న, రంగవల్లి,పజ్జురు కృష్ణారెడ్డి లతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యానాల మల్లారెడ్డి, విక్రమ్, చంద్రారెడ్డి, జెన్ను, పలస బిక్షం, బూరుగు అంజన్న, గడ్డం అమృత రెడ్డి, పిడమర్తి వెంకన్న, అలుగుబెల్లి, కాకి లక్ష్మారెడ్డి, యానాల వీరారెడ్డి లాంటి ఎంతోమంది విప్లవ కారులు పిడిత ప్రజల కోసం జీవితాంతం పోరాడి అమరులయ్యారని అన్నారు. వారు దోపిడీ, పీడన, అసమానతలు రద్దు కావాలని కోరుకొని నూతన సమాజం కోసం కలలు కన్నారని అన్నారు. వారి ఆశయ సాధనలో అశేష ప్రజానీకాన్ని పోరాటం వైపు మల్లించాలని అన్నారు.నేడు దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూలం విదానాలను అనుసరిస్తూ ఫాసిస్ట్ పాలనను వేగవంతం చేస్తుందని దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ ను అందలం ఎక్కిస్తుందని అన్నారు. కార్పొరేట్ అభివృద్దె దేశ అభివృద్ధిగా ప్రచారం చేస్తుందని తెలిపారు. దేశ సంపదను అదాని, అంబానీ లకు కట్టబేడుతుందని, అడవి సంపద ను కొల్లగొట్టడానికి ఆఫరేషన్ కాగార్ పేరుతో ఆదివాసులను, మావోయిస్టులను హత్యలు చేస్తుందని అన్నారు. రాష్ట్రములో రేవంత్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని అన్నారు. రైతు పంటను కొనుగోలు చేయడంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం గా వ్యవహారిస్తోందని అన్నారు. అమరవీరుల స్ఫూర్తి తో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలపై బలమైన విప్లవ పోరాటాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి, బొమ్మిడి



నగేష్,కునుకుంట్ల సైదులు, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు గజ్జి రవి. పి. వై. ఎల్ జిల్లా అధ్యక్షులు మామిడోజు వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి బి. వి చారి,ఐ ఎఫ్ టీ యూ జిల్లా ఉపాధ్యక్షులు గద్దపాటిశంకర్, మామిడి ఎల్లయ్య, అంబటి నర్సయ్య, బీరెడ్డి సత్తిరెడ్డి,సిలువరు జానయ్య,వేముల శంకర్, రావుల లింగయ్య,పి. ఓ. డబ్ల్యు నాయకులు గజ్జి లక్ష్మి, పి.డి.ఎస్.యూ నాయకులు లోకేష్, బొంగరాల నర్సింహా, చెరుకు సైదులు, కుంభం వెంకటేశ్వర్లు, అంబటి వెంకన్న,ప్రభాకర్, చైతన్య, యశోద, పార్వతమ్మ, లలిత, తదితరులు పాల్గొన్నారుస

# ఘనంగా 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరై, బహుమతులు ప్రధానం చేసిన డిసిఓ సాయిలత

### పాఠశాల ప్రగతి నివేదికను సమర్పించిన ప్రిన్సిపల్ డి రమాదేవి

### ఆకాశమే హద్దుగా ప్రయాణించాలి డి సి ఓ సాయి లత

### లక్ష్యమే తమ గమ్యం కావాలి ప్రిన్సిపల్ రమాదేవి






లోకల్ గైడ్, వికారాబాద్ నవంబర్ 8 : సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల శివ రెడ్డి పేట్ (అనంతగిరిపల్లి ) వికారాబాద్ లో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న జోనల్ స్పోర్ట్స్ మీట్ ఈరోజుతో ముగిసి ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది . విద్యార్థులు ఔట్పాస్ పరేడ్ నిర్వహించి అద్భుతంగా వేడుకలను తీసుకోవడం జరిగింది క్రీడాకారులు ఎంతో ఆనందోత్సాహాలతో బహుమతులను అందుకొని పట్టరాని సంతోషంతో కేరింతలు కొడుతూ ఎన్నో తీపి జ్ఞాపకాలతో తమ సొంత పాఠశాలలకు వెళ్లడం జరిగింది. డి సి ఓ సాయి లత ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది డి సి ఓ సాయి లత మాట్లాడుతూ విద్యార్థులు అదేవిధంగా క్రీడాకారులు ఆకాశమే హద్దుగా తమ జీవిత లక్ష్యాలను ఎంచుకొని పయనించాలని లక్ష్యం నెరవేరే దాకా విశ్రాంతి తీసుకోకూడదని లక్ష్యమే ఆహార అన్న పానీయాలు కావాలని ఉద్బోధ చేశారు విద్యార్థి దశలో ఏది సాధించడానికి అయినా అణువుగా ఉంటుందని ఏది సాధించాలన్న విద్యార్థి దశనే సరైనదని విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకొని దాని సాధించడం కోసం అహర్నిశలు కృషి చేయాలని స్పష్టం చేశారు విద్యార్థి అనే వాడికి న సుఖం న నిద్ర అన్నట్టుగా కృషి చేయాలని పట్టు విడవకుండా ప్రయత్నించాలని లక్ష్యాన్ని చేరుకునే దాకా నిద్ర పోకూడదని లక్ష్యం అంటే ఏంటో స్పష్టం చేయడం జరిగింది.ప్రిన్సిపల్ రమాదేవి మాట్లాడుతూ పాఠశాల యొక్క ప్రగతి నివేదికను స్పష్టంగా వివరించడమైనది విద్యార్థి యొక్క లక్ష్యమే గమ్యం కావాలని లక్ష్యాన్ని సాధించేంతవరకు విశ్రాంతి తీసుకోకూడదని లక్ష్యమే తుది వరకు కొనసాగే గమ్యం అని స్పష్టం చేశారు క్రీడాకారులు కేవలం పాఠశాల స్థాయిలోనే కాకుండా రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కన్న తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు విద్య బోధించిన ఉపాధ్యాయ అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు విద్యార్థి అనే వ్యక్తి ఒక వ్యక్తి కాదు దేశానికి ఒక శక్తి అని నేటి విద్యార్థి రేపు భావి భారత పౌరుడు అని భావి భారత పౌరుడికి ఉండాల్సినటువంటి లక్షణాలన్నింటినీ మన పాఠశాలల నుండే అందిపుచ్చుకోవాలని విద్యార్థులు దశ దిశ తెలుసుకోవలసినటువంటి స్థాయి పాఠశాల స్థాయి అని స్పష్టం చేశారు. పాఠశాల స్థాయి అనేది భవిష్యత్తుకు దిక్సూచి లాంటిదని ఆ దిక్సూచి ఎటువైపు పని చేయాలో స్పష్టంగా తెలియజేస్తుందని అందుకే పాఠశాల విద్యార్థి జీవితానికి దిక్సూచి లాంటిదని స్పష్టం చేశారు. నేటి విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విజేతలు కావాలని, దేశానికి వెన్నెముకగా నిలవాలని కేవలం ఆటలలోనే కాకుండా విద్య ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో కూడా రాణించాలని వారు కోరారుఈనాటి విజేతలు వీరే అండర్ 14 విభాగంలో 200 మీటర్స్ లో మొదటి బహుమతి ఎం వినయ్ పెద్దముల్ స్కూల్‌రెండో బహుమతి సిహెచ్ ఉదయ్ శంషాబాద్ స్కూల్ మూడో బహుమతి జి ప్రవీణ్ ఇబ్రహీంపట్నం వి. బన్నీ ఫస్ట్ ప్రైస్ ఎం విశాల్ పెద్దముల్ స్కూల్ రెండో బహుమతి సిహెచ్ సుశాంత్ శంషాబాద్ స్కూల్ మూడవ బహుమతి కే ఉమేష్ కొందుర్గ స్కూల్ అండర్ 17 విభాగంలో మొదటి బహుమతి బి మహేందర్ శివ రెడ్డి పేట్ స్కూల్ రెండో బహుమతి కే ప్రకాష్ పెద్దముల్ స్కూల్ మూడో బహుమతి కే మధు ఇబ్రహీంపట్నం స్కూల్ హై జంప్ మొదటి బహుమతి రోహిత్ పరిగి స్కూల్‌రెండో బహుమతి టి చందు పెద్దముల్ స్కూల్‌మూడో బహుమతి పి ప్రశాంత్ శంషాబాద్ స్కూల్ 400 రిలేమొదటి బహుమతి పరిగి స్కూల్ రెండవ బహుమతి గలుదొడ్డి స్కూల్ మూడో బహుమతి పెద్దమ్మ స్కూల్ అండర్ 19 విభాగంలో 200 మీటర్స్ లో మొదటి బహుమతి వి బన్నీ ఇబ్రహీంపట్నం స్కూల్ రెండో బహుమతి కే ప్రకాష్‌మూడో బహుమతి జై చంద్రశేఖర్ శంషాబాద్ స్కూల్ హై జంప్ మొదటి బహుమతి ఏ సత్యనారాయణ శివ రెడ్డి స్కూల్ రెండో బహుమతి జి శివప్రసాద్ పెద్దమల్ స్కూల్ మూడో బహుమతి కే భీమ్రావు చిలుకూరు స్కూల్ 400 రిలే లో అండర్ 19 విభాగంలో ఫస్ట్ ప్రైస్ ఇబ్రహీంపట్నం స్కూల్ సెకండ్ ప్రైజ్ పెద్దమల్ స్కూల్థర్డ్ ప్రైడ్ చిల్కూర్ స్కూల్ ఓవరాల్ ఛాంపియన్షిప్స్1. వండర్ 14 విభాగంలో చిల్కూర్2. అండర్ 17 విభాగంలో ఇబ్రహీంపట్నం స్కూల్ 3. అండర్ 19 విభాగంలో పరిగి పాఠశాలను గెలుపొందాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాలు పీడీలు పీఈటీలు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# సిఐటియు జిల్లా 4 వ మహాసభలను జయప్రదం చేయండి

### షాద్ నగర్ లో మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

### కార్మిక వర్గ ఐక్యత చాటుదాం.. ఎన్. రాజు సిఐటియు జిల్లా అధ్యక్షుడు



(లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ పట్టణంలో బ్లాక్ ఆఫీస్ ఆవరణలో సిఐటియు అనుబంధంగా ఉన్న సంఘాలతో ఈరోజు జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎన్. రాజు మాట్లాడుతూ సిఐటియు రంగారెడ్డి జిల్లా 4వ మహాసభలు 2025 నవంబర్ 10, 11 తేదీలు రాజేంద్ర నగర్లోని కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో నిర్వహిస్తున్నామని. ఈ సందర్భంగా 10వ తేదీ భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని. మహాసభల జయప్రదానికి తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు.మన ప్రాంతంలో పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నదని. పదిమంది పనిచేస్తున్న అతి చిన్న పరిశ్రమల దగ్గర నుండి వేలాది మంది కార్మికులు పనిచేసే అతి భారీ పరిశ్రమల వరకు విస్తరించిందని. వీరికి తోడు అసంఘటిత రంగంలో భవన నిర్మాణ, ట్రాన్స్పోర్ట్, హమాలీ కార్మికులు లక్షలాదిమంది పనిచేస్తున్నారని. ప్రభుత్వ స్కీమ్ వర్కర్లు అయిన ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజన, ఐకెపి కార్మికులతోపాటు మున్సిపల్, గ్రామ పంచాయితీ మరియు కాంట్రాక్ట్ కార్మికులు లక్షలాది మంది ఉన్నారనీ,కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ ల మూలంగా కార్మికులకు తీవ్ర నష్టం కలుగుతున్నదనీ. తెలంగాణ ప్రభుత్వంతో పాటు కొన్ని రాష్ట్రాలలో పది గంటల పనిని మరియు రాత్రి సమయాలలో మహిళలు పనిచేసే విధంగా జీవోలు తీసుకొచ్చారనీ. అనేక కుంటి సాకులతో యూనియన్ రద్దు చేయడమే కాకుండా కొత్త యూనియన్ల రిజిస్ట్రేషన్ కఠినతరం చేస్తున్నారని అన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ అమల్లయితే 300 మంది లోపు పని చేసే కంపెనీలలో ప్రభుత్వ అనుమతి లేకుండానే యాజమాన్యాలు కార్మికులను తొలగించుకోవడానికి అవకాశం కల్పించారు. సామాజిక భద్రత కోడ్లో ఈపీఎఫ్ కాంట్రిబ్యూషనన్ను 12 నుండి 10శాతానికి తగ్గించారు. ప్రభుత్వ స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న కార్మికులకు ఈపీఎఫ్, ఈఎస్ఐలకు ఈ కోడ్లో అవకాశం లేకుండా చేశారు. వేతనాల కోడ్లో డాక్టర్ ఆక్రాయిడ్ ఫార్ములాను తుంగలో తొక్కారు. కనీస వేతనం 26,000గా నిర్ణయించాలని డిమాండ్ను పట్టించుకోకపోగా మోడీ ప్రభుత్వం నేషనల్ ఫ్లోర్ మినిమం వేజ్ని రోజుకు రూ.178గా నిర్ణయించి కార్మికులకు ద్రోహం చేసింది. కనీస వేతన నిర్ధారణ, బోనస్ ఫార్ములా, ఓవర్ టైం అలవెన్స్, ఇన్సెంటివ్ వంటి నీరుగార్చారు. వృత్తి సంబంధాల కోడ్లో 20 మంది లోపు కార్మికులు ఉన్న పరిశ్రమలకు లైసెన్స్తో అవసరం లేకుండా మరియు 50 మంది లోపు పని చేసే పరిశ్రమలలో కాంట్రాక్టర్లు లైసెన్సులు తీసుకోవాల్సిన అవసరం లేకుండా చట్టంలో మార్పులు చేశారనీ.అనేక రూపాల్లో కార్మికులకు తీవ్రమైన నష్టం కలిగించే విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు పోరాడుతున్న విషయం మీకు తెలుసు. అన్ని కార్మిక సంఘాలతో ఐక్య ఉద్యమాలను నిర్వహిస్తున్నది. భవిష్యత్తులో మరిన్ని మహోద్యమాలను నిర్వహించడానికి సిఐటియు సన్నద్ధమవుతున్నదనీ. ఈ నేపథ్యంలో 2025 నవంబర్ 10, 11 తేదీలు రాజేందర్ నగర్లోని కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో జరుగుతున్న మహాసభలకు మీ సహకారం అందించి ప్రజా ఉద్యమాలకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు ,మధ్యాహ్న భోజనం ,ఆటో యూనియన్ ,హమాలీ యూనియన్ ,గ్రామ పంచాయతీ ,స్వచ్ఛ ఆటో యూనియన్ ,వ్యవసాయ మార్కెట్ ,కూరగాయల మార్కెట్ తదితర రంగాల కార్మికులు పాల్గొన్నారు. మండల కన్వీనింగ్ కమిటీ ఎన్నిక.ఈ జనరల్ బాడీ సమావేశం సందర్భంగా ఫరూక్నగర్ మండలం కన్వీనింగ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.కన్వీనర్.: ఏం. రాజశేఖర్. సభ్యులు: ఎండి.బాబు, కె రాజు. (ఆటో రంగం) జి.రాజు.సి.యాదయ్య (మున్సిపల్ రంగం) సరిత ,జంగయ్య(జిపి)శీను, రవి, మహేష్ ,మహేష్ మల్లేష్ ,లింగం (హమాలి) రాములు. జవహర్ (బి డబ్ల్యు ఈ) ఎల్లేష్ (స్వచ్ఛ ఆటో యూనియన్) జయమ్మ. శ్రీదేవి (అంగన్వాడి) రమాదేవి (ఆషారంగం)శ్రీలత ,సుమలత(ఎండిఎం )లను ఎన్నుకోవడం జరిగింది.



# ముఖ్యమంత్రి పుట్టిన రోజు మెగా రక్తదాన శిబిరం...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూరు మండలంలో పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఈసా,మాజీ మండల అధ్యక్షులు సిరంగి శంకర్ ల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి అనంతరం బారి కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ మత్తమరి సూరిబాబు,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ కార్కూరి రామచందర్,టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి లు ముఖ్య అతిథులుగా హాజరై రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం ఎంతో ఆనందం కలిగించిందని రక్తదానం వలన మరొకరి ప్రాణం కాపాడబడుతుందని అందుకే ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా తలసేమియా,సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు రక్తదానం ఎంతో ముఖ్యమైన అత్యవసర సహాయమని అలాంటి వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,మహిళా నాయకురాళు ,,అధికారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

## వీరశైవ లింగాయత్ సమాజం పాదయాత్రలో పాల్గొన్న..మాదిరి పృథ్వీరాజ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): లోక కళ్యాణార్థం బీరంగూడ వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో బీరంగూడ నుండి గణేష్ గడ్డ దేవాలయం వరకు నిర్వహించిన పాదయాత్రలో భాగంగా, పఠాన్ చేరులోని బసవేశ్వర విగ్రహం వద్ద పాదయాత్ర చేస్తున్న వీరశైవ లింగాయత్ భక్తులకు మాదిరి పృథ్వీరాజ్ శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..లోక కళ్యాణార్థం మీరు నిర్వహిస్తున్న ఈ పాదయాత్ర విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గురుస్వామి, వీరశైవ లింగాయత్ సమాజం, పఠాన్ చేరు పెద్దలు ఈశ్వరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ గిరి ప్రసాద్ ఆకస్మిక మరణం

### పఠాన్ చేరు జర్నలిస్టుల్లో తీవ్ర దిగ్భ్రాంతి
### కన్నీరు మున్నీరు అయిన మీడియా వర్గాలు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు పట్టణంలో సీనియర్ జర్నలిస్ట్ హెచ్ఎంటీవీ రిపోర్టర్ గిరి ప్రసాద్ గుండెపోటుతో శనివారం తెల్లవారు జామున మృతి చెందారు. కర్నూలుకు చెందిన ఆయన గత 25 సంవత్సరాలుగా పఠాన్ చేరు నియోజకవర్గంలో జర్నలిస్టుగా సేవలందిస్తూ స్థానిక ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి విశ్వసనీయతను సంపాదించారు. ఇటీవలే ఆయన తల్లి మరణించగా ఆ మరణానికి 20 రోజులు కూడా పూర్తికాకముందే గిరి ప్రసాద్ కన్నుమూయడం జర్నలిస్టు వర్గాలను తీవ్రంగా కలచివేసింది. తల్లి మరణం తరువాత తీవ్ర మనోవేదన లో ఉన్న ఆయన నిద్రలోనే గుండెపోటుతో మృతి చెందినట్లు సమాచారం. ఉదయం సహచరులు తలుపు తట్టినా స్పందన రాకపోవడంతో తలుపు తెరిచి చూడగా ఆయన విగతజీవిగా కనిపించారు. గిరి ప్రసాద్ ఆకస్మిక మరణం పఠాన్ చేరు మీడియా వర్గాలను శోకసంద్రంలో ముంచేసింది, పలువురు జర్నలిస్టులు కన్నీరు మున్నీరు అయ్యారు. ఆయన మరణం జర్నలిస్టులకు తీరనిలోటని, ఆయన నిబద్ధత, సేవా భావం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని సహచరులు పేర్కొన్నారు. తన స్వగ్రామమైన కర్నూలుకు గిరి ప్రసాద్ భౌతిక కాయాన్ని తరలిస్తున్నారు. రేపు ఉదయం తెల్లవారుజామున అక్కడే అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## షాద్‌నగర్ పట్టణంలో ఠాగూర్ హైస్కూల్‌లో సైన్స్ ఫెయిర్ .




( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ స్థానిక ఠాగూర్ హైస్కూల్‌లో శనివారం రోజు సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. వివిధ శాస్త్రీయ అంశాలపై విద్యార్థులు ఆకర్షణీయమైన ప్రాజెక్టులు, మోడల్స్‌ను ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ ఉత్పత్తి, నీటి సంరక్షణ, రోబోటిక్స్ వంటి విభాగాల్లో సృజనాత్మక ఆవిష్కరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ప్రముఖులు హాజరై విద్యార్థులను అభినందించారు.పాఠశాల ప్రిన్సిపాల్ అంజలి మాట్లాడుతూ "ఈ సైన్స్ ఫెయిర్ విద్యార్థులలో సృజనాత్మకత, పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించడంలో మైలురాయిగా నిలుస్తుంది" అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రజాచైతన్య యాత్ర... భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది బీసీ రాజ్యాధికార పార్టీ...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని వేమనపల్లి మండలంలో శనివారం తెలంగాణ రాజ్యాధికారి పార్టీ ఆధ్వర్యంలో ప్రజాచైతన్య యాత్ర నిర్వహించారు.గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ అధ్యక్షతన జిల్లా కార్యదర్శి రాంటెంకి శ్రీనివాస్ లు శనివారం గ్రామ పర్యటనలు ప్రారంభించారు.ఈ ప్రజా చైతన్య యాత్రను అగ్రవర్ణాల రాజకీయ నాయకుల స్వార్థ రాజకీయాలకు ఇటీవల ఆత్మహత్య చేసుకున్న బిజెపి మండల అధ్యక్షుడు ఏట మధుకర్ ఇంటి నుంచే యాత్ర ప్రారంబించినట్లు మహేష్ వర్మ తెలిపారు.ఈ సందర్భంగా ఏట మధుకర్ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.అగ్రవర్ణ రాజకీయ ఆధిపత్యానికి,వారి ఆగడాలకు బలి అవుతున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,నాయకులకు ధైర్యం అందించేందుకు,అగ్రవర్ణ రాజకీయ నాయకుల రాజకీయ భవిష్యత్ కి రాజకీయ సమాధులు కడతామని ఆయన అన్నారు.వేమనపల్లి మండలంలోని 33గ్రామాలు తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు.బడుగు బలహీన వర్గాల కోసమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ పనిచేస్తుందని,ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే విధంగా పనిచేస్తుందని అన్నారు,మండలంలో ఉన్న స్థానిక ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు అగ్రవర్ణాల నాయకులకు,పార్టీలకు భయపడేది లేదని స్పష్టం చేశారు,తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా వాటిని పరిష్కరించే దిశగా జిల్లాలో పనిచేస్తుందని,ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించే విధంగా పనిచేస్తానని అన్నారు,రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోటీ చేసి అగ్రవర్ణాల పార్టీలను ఓడ గొట్టి,బహుజనుల రాజ్యాధికారం సాధించే విధంగా పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎండి లతీఫ్,జిల్లా నాయకులు బండారు చిరంజీవి,దాస్యపు దీపక్,పడాల శివతేజ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం సంపూర్ణ మద్దతు: నకిరె కంటి కిరణ్ కుమార్

హైదరాబాద్ నవంబర్ 8 : (లోకల్ గైడ్ ప్రతినిధి) జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.సంఘం రాష్ట్ర చైర్మన్ అనువోజు వెంకటేశం, రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి కిరణ్ కుమార్ పిలుపు మేరకు గత నాలుగు రోజులు గా రాష్ట్ర కమిటీ నాయకులు , 33 జిల్లాల ఇన్‌ఛార్జీలు, తెలంగాణ నలుమూలల నుండి హాజరైన ఉద్యమ కళాకారులు పాల్గొన్నారు.ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ "టైగర్ చిన్న శ్రీశైలం యాదవ్ అన్న మీద మాకు ఉన్న అపారమైన అభిమానంతో పాటు, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి ప్రజానీకం పట్ల ఉన్న నిజమైన అంకితభావం, నిబద్ధత మమ్మల్ని ఎంతో ప్రభావితం చేసింది.జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని ప్రజలతో కలసి, వారి సమస్యలను నేరుగా వినడం, వాటికి వెంటనే పరిష్కారం చూపే దృక్పథం ఆయనలో ఉంది. అలాంటి ప్రజానాయకుడు ఈ కాలంలో చాలా అరుదు, అని అన్నారు."ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, తెలంగాణ ఆత్మను




ప్రతిబింబించే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మళ్లీ ప్రజల ఆశల కేంద్రంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం మారుతోంది.తెలంగాణ స్ఫూర్తిని నిలబెట్టి, ప్రజలు కలలు కన్నట్టి తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి దోహదపడిన పార్టీ కాంగ్రెస్.ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సమానత్వం ఈ మూడు లక్ష్యాలతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీకే మేమంతా మద్దతుగా నిలుస్తున్నాము."నవీన్ యాదవ్ ప్రజల మధ్యే ఉంటూ, వారి కష్టాలు, అవసరాలు తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు.ఇలాంటి నాయకుడే తెలంగాణలో ప్రజాసేవకు తగిన వ్యక్తి.జూబ్లీహిల్స్ అభివృద్ధి దిశగా కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న సంకల్పం ఆయన విజయంతో మరింత బలపడుతుంది" "తెలంగాణ ఉద్యమంలో భాగమైన మా కళాకారులు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తారు.ప్రజల అభిప్రాయాలను గౌరవించే నాయకుడు, తెలంగాణ గౌరవాన్ని కాపాడే నాయకుడు నవీన్ యాదవ్ గాఅందుకే మేము ఈ ఎన్నికల్లో ఆయనకు మద్దతుగా బహిరంగంగా ముందుకు వచ్చాము,"రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి వచ్చిన కళాకారులు, సాంస్కృతిక బృందాలు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రతీ గల్లీ గల్లీ, ప్రతీ ఇంటి ఇంటికి ప్రజల వద్దకు వెళ్లి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ ప్రభుత్వ పథకాలు నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ లో చేసిన స్వచ్ఛంద కార్యక్రమాలను కరపత్రాలు పంచుతూ తమ ఆట-పాట ద్వారా స్వచ్ఛందంగా ప్రజలకు అర్థమయ్యే పద్ధతి లో ప్రచారం నిర్వహిస్తున్నారు.మాటలతో,పాటలతో, నినాదాలతో ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ, ప్రజాస్వామ్య విలువలను ప్రోత్సహించేలా కృషి చేస్తున్నారు."ఇది రాజకీయ మద్దతు మాత్రమే కాదు, తెలంగాణ స్ఫూర్తిని నిలబెట్టే పిలుపు కూడా.ప్రజల హృదయాల్లో ఉన్న ఆశలు, ఆవేదనలు తెలుసుకుని స్పందించే నాయకుడు నవీన్ యాదవ్ ఆయన విజయం జూబ్లీహిల్స్ అభివృద్ధికి, తెలంగాణ సాంస్కృతిక విలువలకు కొత్త దశ ప్రారంభమవుతుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కళాకారులు "జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం నవీన్ యాదవ్ గెలవాలి!", "ప్రజల నాయకుడికి ప్రజల మద్దతు!" వంటి నినాదాలతో సమావేశ ప్రాంగణం మార్మోగించారు.నాయకులు చివరగా పేర్కొన్నారు "తెలంగాణ స్ఫూర్తిని కాపాడే పార్టీ కాంగ్రెస్ ం ప్రజల హక్కుల కోసం నిలబడ్డ నాయకుడు నవీన్ యాదవ్.మేమంతా కళాకారులుగా, ఆయన విజయం కోసం ప్రతి అడుగూ ప్రజలతో పాటు వేస్తాం" అని అన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి కొత్త దశకు నాంది అవుతుంది, అని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం నేతలు ముక్త కంఠం తో తెలిపారు ఈ కార్యక్రమంలో జవ్వాజి ప్రవీణ్ కుమార్, పందిరి సైదులు, కోట వీరస్వామి, కోంద్ర కుమార్, ఎండి హైమద్, గుగ్గిళ్ల ఎల్లన్న, కలకొండ శ్రీనివాస్ (నల్ల), పొట్టెపాక అంజయ్య, కోడి భీం ప్రసాద్, శ్రీశైలం గౌడ్, మార్గం సత్తయ్య యాదవ్, గుడాల సత్యనారాయణ, ఎండి రజాక్, చెట్ల కుమారస్వామి, పొడపంగి దేవయ్య, పరకాల రమ, సోమరాపు ఉపేంద్ర, బోయిల్ల వెంకటమ్మ, జెల్ల సువర్ణ, కళ్లెం శైలజ, చట్టబోయిన యాకయ్య, దండు మహేందర్, ఆదిమల్ల ఎల్లయ్య, శిరసన వాడ సత్యనారాయణ, జిల్లా లలిత, ఐతబోయిన వెంకన్న, రాఖి, దుబాసి శ్రీను, సింగవేణి సదానందం, రింగు బుగ్గయ్య, పల్లె ప్రవీణ్ కుమార్, ఫక్రుద్దీన్,పాలాటి రాజు, పాలాటి రమేష్, బిర్రు సురేందర్, మల్ల వెంకటేష్, సిరిపంగా గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేరెంట్స్ శక్తితో విద్యార్థుల స్వప్నాలు సాకారం సాధ్యం

### ఇండియన్ హైట్స్ పాఠశాలలో

### పేరెంట్స్ సమావేశం ఇండియన్ హైట్స్ పాఠశాలలో కార్యక్రమం



( లోకల్ గైడ్ షాద్ నగర్)రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని ఇండియన్ హైట్స్ పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్రను చాటి చెప్పేలా పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ భువనేశ్వర్, ద్రాక్షాయణి ఆధ్వర్యం వహించగా డైరెక్టర్లు మహేష్, జగదీశ్వర్ సమన్వయ బాధ్యతలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సైకాలజిస్ట్ మరియు బిహేవియర్ స్కిల్స్ కోచ్ సుధీర్ సంద్ర తల్లిదండ్రులకు విద్యార్థుల మానసికాభివృద్ధి, ఆత్మవిశ్వాసం మరియు సానుకూల ఆలోచనల ప్రాధాన్యం గురించి వివరించారు.వారు మాట్లాడుతూ... గురువులు జ్ఞానదాతలు మాత్రమే కాదు.జీవన శిల్పులు.పాఠ్యాంశాలు నేర్పడం కాకుండా, పిల్లల మనసులో ఆత్మవిశ్వాసం, ధైర్యం, సృజనాత్మకత నింపడం వారి ధర్మం. బలహీనతలను గుర్తించి బలాలను పెంచుతారు. తల్లిదండ్రులతో సమాన బాధ్యత పంచుకుంటారు.ఇంట్లో తల్లిదండ్రులు ప్రేమతో మార్గదర్శకులైతే, పాఠశాలలో గురువులు శిస్తుతో, సానుకూలతతో దిశానిర్దేశం చేస్తారు. ఈ రెండు శక్తుల సమ్మేళనంలోనే విద్యార్థి సమగ్ర వికాసం సాకారమవుతుంది.గురువులు పిల్లల్లో కలలు నాటుతారు, పెంచుతారు, నిజం చేస్తారు. ఒక మంచి గురువు ఒక విద్యార్థిని మాత్రమే కాదు.మంచి పౌరుడిని,నాయకుడిని,సమాజ సేవకుడిని తీర్చిదిద్దుతాడు.పిల్లలకు మొబైల్స్‌కు చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా జాగ్రత్తపడాలి.మొబైల్స్ వాడకంలో అధిక సమయం కేటాయించడం వారి దృష్టి, జ్ఞాపకశక్తి, ప్రవర్తనపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. తల్లిదండ్రులు మొబైల్స్‌ను పిల్లలకు దూరంగా ఉంచి, వారికి సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించాలని సూచించారు.అదే సమయంలో సుధీర్ తల్లిదండ్రులకు



ఆత్మస్థైర్యం పెంపొందించే విధంగా వ్యవహరించాలని, పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారి ఎదుగుదల కోసం ప్రణాళికాబద్ధంగా నడిపించాలని సూచించారు.పిల్లలపై ఒత్తిడి కాకుండా, ప్రోత్సాహం చూపించండి. చిన్న విజయాలను కూడా గుర్తించి ప్రశంసించండి. అది వారి జీవిత దిశను మార్చేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఎక్సలెన్స్, ఫన్ లెర్నింగ్ టెక్నిక్స్, కెరీర్ గైడెన్స్, గోల్ సెట్టింగ్, మోటివేషన్, క్రియేటివ్ థింకింగ్ వంటి అంశాలపై సవివరంగా చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా చైర్మన్ భువనేశ్వర్, ద్రాక్షాయణి మాట్లాడుతూ...ఇండియన్ హైట్స్‌లో విద్యార్థుల విద్యతో పాటు విలువల పెంపు కూడా మా ప్రధాన లక్ష్యం. తల్లిదండ్రుల భాగస్వామ్యం ద్వారా పిల్లలలో నైపుణ్యాలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు.తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై పాఠశాల కార్యక్రమాలకు తమ మద్దతు తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ విశ్వేశ్వర్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇండియన్ హైట్స్ పాఠశాల విద్యతో విలువలు, క్రమశిక్షణతో భవిష్యత్తు నిర్మాణానికి ఆలయమని యాజమాన్యం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, మోటివేషన్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## హార్ట్ స్ట్రోక్ తో చనిపోయిన గంగాపురం శివకుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం

### మొత్తం రూపాయలు 1,30,100/-(ఒక లక్ష ముప్లై వేల ఒక వంద)



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా ఫరక్ నగర్ మండలం బూర్గుల గ్రామానికి చెందిన గంగాపురం శివకుమార్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.బాబు 4 సంవత్సరా లు,పాపా 3 సంవత్సరాలు డ్రైవర్ పని చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్న సందర్భంలో,గత నెల 31/10/2025 నాడు శివకుమార్ హార్ట్ స్ట్రోక్ తో చనిపోయాడు. అతని కుటుంబ పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉందని గమనించిన స్నేహితులు, మేమున్నామంటూ వారి శక్తి కొలది ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

**అందులో భాగంగా..**

డ్రైవర్స్ యూనియన్ వారు, 56600/-శివకుమార్ ఎస్ఎస్సి ఫ్రెండ్స్ 56500/- మిత్ర ఫౌండేషన్ బూర్గుల వారు 17000/-మొత్తం రూపాయలు 1,30,100/-ఇ మొత్తం రూపాయలను వారి భార్య గంగాపురం నాగమణి పేరుమీద ఎల్ఐసి చేసి బాండును అందించడం జరిగింది. ఇంత మంచి ఆలోచన చేసి వారికి ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరిని గ్రామస్తులు అభినందించారు.

## కానిస్టేబుల్ కు ఘన సన్మానం.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఆసిఫాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బాపురావు బదిలీ అయ్యారు.ఇంటెలిజెన్స్ విభాగానికి బదిలీ పై వెలుతున్న ఆయనను ఆసిఫాబాద్ టౌన్ సిఐ బాలాజీ వరప్రసాద్,ఎస్సైలు శనివారం ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు బాపురావు సేవలు అభినందనీయం అని,ప్రతీరోజుపోలీస్ స్టేషన్ లో ఎంతో క్రమశిక్షణతో విధులు నిర్వర్తించే ఆయనను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఎక్కడ పనిచేసినా భవిష్యత్తులో క్రమశిక్షణతో పని చేస్తు ఉత్తమ విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమే అని,ఎక్కడ పనిచేసినా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న కృషి మరువలేనిది

### మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ గౌస్




మిడ్జిల్ నవంబర్ 8(లోకల్ గైడ్):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేస్తున్నారని మిడ్జిల్ మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య, మాజీ ఎంపిటిసి గౌస్ లు అన్నారు. శనివారం మిడ్జిల్ మండల కేంద్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం ప్రజాసేవలో సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని, పేద, మధ్యతరగతి,బలహీన వర్గాల సంక్షేమం, విద్య, ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వంవిజయ్ కుమార్ తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిలు, సంపత్ కుమార్, విజయ్ కుమార్, బాలయ్య, రామ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యం గౌడ్, బంగారి, ఎండి జహీర్, ఉస్మాన్,జాంగిర్,శివ గౌడ్, కోట్లపర్వతాలు, కృష్ణ, డానియల్,యాదయ్య ,ఆజాం,నరేందర్ రెడ్డి, అశోక్,శంకర్, నాగరాజు రాములు, ఏదుల శివ గౌడ్,రమేష్ గౌడ్, భాస్కర్ నాయక్, నాను నాయక్, జహంగీర్ బాలస్వామి, రాములు,వడ్డే కృష్ణ,పసుల శివ, ఏదుల శివ, లతో పాటు తదితరులు పాల్గొన్నారు

## గోదావరిఖనిలో దారి మైసమ్మ ఆలయాలు కూల్చివేతల పై

### -కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): గోదావరి ఖనిలో దారిమైసమ్మ ఆలయాల కూల్చివేత రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. గోదావరిఖని నుంచి ఎన్టీపీసీ వరకు రోడ్డు వెంట ఉన్న 46వ దారి మైసమ్మ ఆలయాలను అధికారులు తొలగించారు. బుధవారం రాత్రి ప్రారంభమైన ఆలయాల కూల్చివేతలు గురువారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. ఈ నేపథ్యంలోనే దారి మైసమ్మ ఆలయాల కూల్చివేతలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఇవాళ హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ..46వ దారి మైసమ్మ ఆలయాలను అధికారులు ఎలా కూల్చేస్తారని ప్రశ్నించారు. అయితే, రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులను ఎందుకు వదిలేశారని ధ్వజమెత్తారు. హిందూ ఆలయాలంటే అంత చులకనా..ఎంత ధైర్యమని కామెంట్ చేశారు. అధికారు లకు 48 గంటల టైమ్ ఇస్తున్నానని కూల్చిన అన్ని దారి మైసమ్మ ఆలయాలను తిరిగి కట్టించాలని హెచ్చించారు. లేని పక్షంలో రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులను కూడా కూల్చివేయాల్సిందేనని అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు అవ్వగానే వచ్చేది గోదావరిఖనికేనని, అధికారుల సంగతి తేలుస్తానని వార్నింగ్ ఇచ్చారు. దారి మైసమ్మ ఆలయాలను కట్టించకపోతే, తానే రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులన్నింటినీ కూల్చివేయిస్తానని అన్నారు. జరిగిన ఘటనపై ఆయన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీహర్ష, రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీలకు ఫోన్ చేసి అధికారుల తీరుపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లకు అనుమతి లేని టేకు వాడరాదు...

ఎఫ్ఆర్ఓ లక్ష్మీనారాయణ....




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కవ్వాల టైగర్ రిజర్వ్ ఇందన్ పల్లి రేంజ్ పరిదిలోని లోతొర్రె గ్రామంలో శుక్రవారం రాత్రి ఇందన్ పల్లి,జన్నారం రేంజ్ సిబ్బంది కలసి లోతొర్రె గ్రామంలో దాడులు నిర్వహించగ 24టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు ఎఫ్ఆర్ఓ లక్ష్మీనారాయణ తెలిపారు.వీటి విలువ సుమారు1లక్ష రూపాయలు ఉంటుందని ఎఫ్ఆర్ఓ తెలిపారు.నేరస్తుని కొరకు విచారిస్తున్నామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల కు,అనాధికార టేకు కలపను వాడాకూడదని యూపి వీసీ లాంటి రెడీ మెడ్ ధర్వాజలు,తలుపులు వాడుకోవాలని ఎఫ్ఆర్ఓ తెలిపారు.ఈ దాడుల్లో జన్నారం ఎఫ్ఆర్ఓ మమత,డిఆర్ఓ విజయ్,ఎఫ్ఎస్ఓలు హన్మంతరావు,శివకుమార్,పురుషోత్తం,భోజ నాయక్,ఎఫ్ బి ఓలు పోచయ్య,తణ్వీర్,మక్బుల్,అమృత్ రావు,లవన్,విజయ్,బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభాగ్యుల కుటుంబాలకు అండ దండ.

## బిజెపి రాష్ట్ర నాయకులు గార్లపాటి జితేంద్రకుమార్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)నల్లగొండ పట్టణం 19వ వార్డు బిజెపి నాయకురాలు నీలం పద్మ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ అక్టోబర్ 31 న మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని తెలియపరుస్తూ, వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం , బిజెపి నల్లగొండ పార్లమెంటు 2019 కంటెస్టెంట్ అభ్యర్థి , రాష్ట్ర నాయకులు, గార్లపాటి జితేంద్ర కుమార్ అందజేశారు.నల్లగొండ పట్టణ 47 వ వార్డు సతీష్ నగర్ బిజెపి అభిమాన నాయకులు, భక్తాంజనేయ స్వామి దేవస్థాన ముఖ్య సలహాదారుడు, కొండ బత్తిని శ్రీనివాస్ (షేర్ బాయ్ ) అక్టోబర్ 30 న అనారోగ్యంతో మరణించారు, ఈ విషయాన్ని గార్లపాటి జితేంద్ర కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా ,శ్రీనివాస్ కుటుంబాన్ని కి మనోధైర్యాన్ని తెలియపరుస్తూ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపించడం జరిగింది . ఈ సందర్భంగా నల్లగొండ బిజెపి కార్యాలయ కార్యదర్శి మంగళపల్లి కిషన్ మాట్లాడుతూ కార్యకర్తలకు, అభాగ్యులకు, నేనున్నానంటూ మనోధైర్యం కల్పించిన గార్లపాటి జితేంద్రకుమార్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కార్యాలయ కో కార్యదర్శి మంగిలిపల్లి కిషన్ ,బిజెపి కనగల్ ఎస్ సి మోర్చా అధ్యక్షులు,ఆదిమల్ల దేవేందర్ , బి ఎస్ వి ప్రసాద్ , కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నల్లగొండ పట్టణం 19వ వార్డు బిజెపి నాయకురాలు నీలం పద్మ గారు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ,ఈనెల 31.10.25 న మరణించారు.



(లోకల్ గైడ్)ఈ విషయం తెలిసిన వెంటనే వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని తెలియపరుస్తూ, వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన గౌరవనీయులు అన్న నల్లగొండ పార్లమెంటు 2019 కంటెస్టెంట్ అభ్యర్థి మరియు రాష్ట్ర నాయకులు, శ్రీ గార్లపాటి జితేంద్ర కుమార్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు.. మరియు అదేవిధంగా నల్లగొండ పట్టణ 47 వ వార్డు సతీష్ నగర్ బిజెపి అభిమాన నాయకులు భక్తాంజనేయ స్వామి దేవస్థాన ముఖ్య సలహాదారుడు, శ్రీ కొండ బత్తిని శ్రీనివాస్ (షేర్ బాయ్ ) గారు,30.10.25.న అనారోగ్యంతో మరణించారు, ఈ విషయాన్ని గార్లపాటి జితేంద్ర కుమార్ గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.శ్రీనివాస్ గారి కుటుంబాన్ని కి మనోధైర్యాన్ని తెలియపరుస్తూ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపించడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కార్యాలయ కో కార్యదర్శి మంగిలిపల్లి కిషన్ గారు,బిజెపి కనగల్ మోర్చా అధ్యక్షులు,ఆదిమల్ల దేవేందర్ గారు, ప్రసాద్ గారు,మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది...

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన

కడియాలకుంట తండా మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలం బూరుగుల గ్రామానికి చెందిన గంగాపురం శివకుమార్ మృతి చెందడం జరిగింది. మృతి చెందిన విషయం తెలుసుకున్న కడియాల కుంట తండా మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్ 5000 రూపాయలు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు బుజ్జి రాజు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుజ్జిరాజు నాయక్ ,రాజు, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయక నిధి పేదలకు వరం.

-లబ్ధిదారులకు మండల

అధ్యక్షుడు పోసారం,వెంకటేశం చేతుల మీదుగా చెక్కులు పంపిణీ.



లోకల్ గైడ్ /బంట్వారం: పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయక నిధి ఓ వరం లాంటిదని బంట్వారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోచారం వెంకటేశం అన్నారు. శనివారం స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆదేశాల మేరకు, బాధితురాలు కి ఆయన చేతుల మీదుగా చెక్కును పంపిణీ, చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని, లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందిస్తుందని పేర్కొన్నారు. ఎవరైతే ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స చేయించుకోలేని పరిస్థితులు ఉంటారో అలాంటి వారి కోసం సీఎం రిలీఫ్ ఫండ్ పథకం కొండంత అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో మండల పరిధిలోని మాల సోమారం, గ్రామానికి చెందిన సుక్క లక్ష్మి కి 1,28,000,లు, విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, మండల స్థాయి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సీఎం రేవంత్ రెడ్డి.

## జిల్లేడు చౌదరిగూడ మండల

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు.

పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో

ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.



లోకల్ గైడ్, జిల్లేడు చౌదరి గూడ.:రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని జిల్లేడు చౌదరి గూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని రావిరాల గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి తెలంగాణ రాష్ట్రంలో సువర్ణ పాలనను చేపడుతున్నారని కొనియాడారు . ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించారన్నారు. ఇందిరమ్మ ఇల్లు, బ్యాంకు రుణమాఫీ, ఉచిత బస్ సౌకర్యాన్ని మహిళలకు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి,మాజీ ఎంపీపీ తనయులు ఆంజనేయులు,ఎస్సి సెల్ అధ్యక్షులు రవికుమార్ ,ఎస్టి సెల్ అధ్యక్షులు చందు నాయక్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ సురేందర్ ,యూత్ కాంగ్రెస్ కార్య నిర్వహక నాయకుడు భాస్కర్,జక్కని భీమ్ రాజ్,శివకుమార్, మల్లేష్, రామకృష్ణ, నాగేందర్ నాయక్ , నిలయ్య ,రాజేష్, కృష్ణ,యాదగిరి గౌడ్, అనంతయ్య,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పై

## కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రెస్ మీట్...

నవీన్ యాదవ్ ను గెలిపించుకోవాలని

నియోజక వర్గం ప్రజలకు విజ్ఞప్తి



హైదరాబాద్ నవంబర్ 8 : (లోకల్ గైడ్ ప్రతినిధి)ఓటర్లందరికీ ప్రధాన విజ్ఞప్తి ఏమంటే... రాబోయే మూడు ఏళ్లు అధికారంలో ఉంటాం. నవీన్ యాదవ్ యువకుడు, బస్తీల్లో పెరిగిన యుకుడు, విద్యావంతుడు, యుక్తి వుంది. రెండు సార్లు ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం ఉంది.శక్తి, యుక్తి ఉన్న నాయకుడు నవీన్ యాదవ్... అందుకే ఓటు వేయండి.నవీన్ యాదవ్ ను గెలిపిస్తే రాబోవు మూడేళ్ళు మీకు సేవ చేస్తాడు ముఖ్యమంత్రి ద్వారా మీకు కావలసిన అభివృద్ధి చేస్తాడు..మిగతా అభ్యర్థులకంటే నవీన్ యాదవ్ సమర్థుడు అందుకే కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది...ప్రజల పక్షాన మీ పనులు చేస్తాడు..అపోజిషన్ పార్టీ గెలిస్తే ముఖ్యమంత్రి వద్దకు వెళ్ళలేడు.అభివృద్ధి చేయలేడు...ప్రశాంతంగా ఆలోచించి ఓటర్లు ఓటేయండి...మంత్రులని ఇంచార్జి లుగా ఉన్నారు...అందరి సమస్యలు వింటున్నారు..కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ వద్ద ప్రభుత్వ చౌకదాన్యపు డిపోలను ఏర్పాటు చేశారు..ఇదంతా జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితమే అంతకుముందు టిఆర్ఎస్ ఎమ్మెల్యే రెండేళ్లు ఉంది ఈ సమస్యను పరిష్కరించలేక పోయారు..ఇదే నిదర్శనం... అధికార పార్టీకి ఓటేస్తే ఎంత లాభం ఉంటుందో అనేదానికి అందుకే నవీన్ యాదవ్ ను రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించండి...మేమంతా జవాబుదారిగా ఉండి మీ సమస్యలు పరిష్కరిస్తాం...బోరబండలో అత్యధిక మెజారిటీతో గెల్పించండి... నా నంబర్ మీకు ఇస్తా.. మీ సమస్యలు నేను పరిష్కరిస్తా 40 వేల ఓట్లు ఉన్నాయి... ఇవన్నీ నవీన్ యాదవ్ కి వేసి గెలిపిస్తే...6301444193.. మీకు ఈ నంబర్ అందుబాటులో ఉంటుంది.. జూబ్లీహిల్స్ కి ఎన్ని కోట్లు కావాలో నేను ముఖ్యమంత్రి తో మాట్లాడి అభివృద్ధి చేస్తా.నవీన్ యాదవ్ గెలిస్తే అభివృద్ధి చేస్తాడు... అపోజిషన్ గెలిస్తే ధర్నాలు, రాస్తారోకోలకి పరిమితం అవుతారు..దానివల్ల ఉపయోగం లేదు..అన్ని వర్గాల వాళ్ళు దయచేసి ఆలోచించండి... నవీన్ యాదవ్ ను గెలిపించండి కేసీఆర్ ఫ్యామిలీ సోషల్ మీడియా రూములో పండుతున్నట్టుంది... ఉన్నది లేనట్టు... లేనిది ఉన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారు... యూత్ ఆలోచించండి... వాటిని చూసి ఎంజాయ్ చేయండి తప్ప. వాటిని ఆచరించకండి. వృద్ధులకు రూ.4 వేల పింఛన్ గురించి ముఖ్యమంత్రి ఆలో చూస్తున్నాడు... త్వరలోనే అమాలి చేయడానికి సన్నాహాలు చేస్తున్నాడు... అందుకు తగ్గట్టు బడ్జెట్ సమకూర్చుకోవడంలో నిమగ్నమయ్యారు.. నవీన్ యాదవ్, శ్రీశైలం యాదవ్ లపై కేటీఆర్ దుష్ప్రచారం చేస్తున్నాడు... వాళ్ళని దగ్గరగా పరిశీలిస్తే వాళ్ళు ఎలాంటి వాళ్ళో అర్థం అవుతుంది..కెటిఆర్ రాజకీయ ఉనికి కోసం ప్రయత్నిస్తున్నాడు... అందుకు జూబ్లీహిల్స్ ఎన్నికలను ఉపయోగించుకోవాలని చూస్తున్నాడు... హైడ్రాను బూచిగా చూపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. జూబ్లీహిల్స్ లో ఏ ఒక్క ఇల్లు కూల్చలేదు.బాధ్యత లేని సోషియల్ మీడియాను నమ్మి మోసపోకండి..

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు వేడుకలు

## జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ.



లోకల్ గైడ్/బంట్వారం: బంట్వారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో, బస్టాండ్ ఆవరణలో శనివారం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి, జన్మదినాన్ని పురస్కరించుకొని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశీర్వాదాలు మీకు ఎల్లప్పుడూ ఉంటాయని మీ ఉన్నత చదువుల కోసం ఆయన ఎంతో కృషి చేస్తున్నారని,ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి, అధ్యక్షుడు రంగారెడ్డి, సీనియర్ నాయకులు, పురుషోత్తం రెడ్డి, అగనూరి శివకుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ( లోకల్ గైడ్ ) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని మాల్యా తండా, ఏనుగల్లు, చౌటపల్లి గ్రామాల్లో ఐ కె పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం రోజున ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు ? స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. భారీ వర్షాలకు నష్టపోయిన పంట వివరాలు ఆదివారంలోగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ రైతులను కోరారు. వ్యవసాయ అధికారులు పంట నష్టపోయిన ఏ ఒక్క రైతును వదలకుండా అర్హులైన రైతులందరి పంట నష్ట వివరాలు ఆదివారం సాయంత్రం లోగా నమోదు చేసి నివేదిక సమర్పించాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కొంకపాక గ్రామంలో ఉన్న వరిధాన్యం గోడౌన్‌ను పరిశీలించారు. గోడౌన్‌లో నిల్వ ఉంచిన ధాన్యం నాణ్యత, నిల్వ సదుపాయాలు, తూకం, రవాణా, తేమ శాతం వంటి అంశాలను పరిశీలించి ధాన్యం నిల్వ, రక్షణ, తేమ నియంత్రణపై తగిన చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం కారణంగా ధాన్యం నష్టం జరగకుండా గోడౌన్‌లో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఐకెపి సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా

-బండి రామకృష్ణ గౌడ్ నియామకం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో బండి రామకృష్ణ గౌడ్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. సమావేశంలో భవిష్య ప్రణాళికలు, రాబోయే జిహెచ్ఎంసి, స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. బహుజన రాజ్యాధికారం సాధన లక్ష్యంగా బీసీలు ఐకమత్యం తో, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల సహకారంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. పేదరిక నిర్మూలన కోసం ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కే సాయన్న ముదిరాజ్, వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకదారుల అధ్యక్షుడు మధు యాదవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దప్పు కొట్టు హరిబాబు, పాములేటి యాదవ్, సినీ ఆర్టిస్ట్ లక్ష్మీనారాయణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

షాద్ నగర్ ప్రభుత్వ

ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే




( లోకల్ గైడ్ షాద్ నగర్ )రేవంత్ రెడ్డి అధికారంలో ఉంటే సంక్షేమం నిరుపేదల వెంటే ఉంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సీఎం జన్మదిన పురస్కరించుకొని శనివారం క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి ఒక్కో మెట్టు ఎదుగుతూ ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన రేవంత్ రెడ్డికి సామాన్య ప్రజల కష్టసుఖాలు బాగా తెలుసని అన్నారు. అందుకే అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని ఆయన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నిత్యం ప్రజల కోసం శ్రమించే సీఎం రేవంత్ రెడ్డి ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ ఈరోజు దైవ పూజలు చేయడంతో పాటు, సేవా కార్యక్రమాలు కూడా చేపట్టామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. భవిష్యత్తులో రేవంత్ రెడ్డి ద్వారా మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు వెలుగులోకి రానున్నాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్ పి. రఘు, అగ్గనూరు బస్వం, కొంకల్ల చెన్నయ్య, ముబారక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఆగిర్యల కృష్ణ రెడ్డి, రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి వెంకట్ రాంరెడ్డి, గ్రంధాలయం చైర్మెన్ మధన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు అగ్గనుర్ బస్వం, మంగులాల్ నాయక్, జాకరం చంద్ర శేఖర్ , కాంగ్రెస్ పార్టీ యువ నేత కేకే కృష్ణ, కాంగ్రెస్ మహిళ నేత రజిత, గంగన్నగూడ దామోదర్ రెడ్డి, యెన్నం శ్రీధర్ రెడ్డి , దంగు శ్రీనివాస్ యాదవ్, చేగురి రాజేందర్ రెడ్డి,త్రిప్పిశెట్టి కర్ణకర్, మధవులు యాదవ్ ,కొమ్ము కృష్ణ,జాంగారి రవి, ముభరక్ , మల్లేష్ గౌడ్, బచ్చలి నరేష్, ఖదీర్, మాణిక్యం, జెపి జయ ప్రకాష్, దిలీప్ కుమార్, నెహ్రూ నాయక్, రాజు నాయక్, మోహన్ నాయక్, సింగపాగ అనిల్, బాలు నాయక్, గణేష్ నాయక్,కత్తి చంద్రశేఖర్ అప్ప,శివ రాములు, జగన్మోహన్ రెడ్డి,మల్లేష్,సాజిద్, శర్ఫుద్దీన్, శశి నాయక్, బర్మలి జంగయ్య, గంగాన మోని సత్యయ్య, బాల గంగాధర్, జెట్ట మహేందర్, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు..

## సైబర్ నేరాల పై అవగాహనా కలిగి ఉండాలి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).నల్లగొండ పట్టణ కేంద్రంలో లో గల పి ఆర్ టీ యు భవనము లో ఎంఎస్ఎంఈ , గూగుల్, ఏషియా ఫౌండేషన్ వారి సహకారంతో సమాచార హక్కు ప్రజా సమితి




స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పి. ఆర్. టి. యు భవనము లో యం. యస్. యం ఇ నిర్వాహకులకు జరిగిన సైబర్ క్రైమ్ అవగహన సదస్సు లో నేరగాళ్ళు చేసే ఆర్థిక మోసాలకు కు గురి కాకుండా వుండాలని ఫోనే పే గూగుల్ పే, బ్యాంకు లావాదేవీల పట్ల జాగ్రత్త లు తీసుకోవాలని, నకిలీ మేసేజ్ లు , స్పామ్, ఫ్రాంక్ కాల్స్ , అపరిచిత వక్తుల తో దూరంగా వుండాలని అన్నారు. కార్యక్రమంలో యెఫ్ యం సి ట్రైనర్ రాము, నిర్వాహకులు ఎర్ర శివరాజు అశ్రీత ఆర్డినేటర్ యం శోభారాణి, సైదులు, రమేష్, పద్మ తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ సెలవు(పబ్లిక్ హాలిడే) రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

బీసీ విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట హరిబాబు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ సెలవు రోజుల్లో కూడా అక్రమంగా తరగతులను నిర్వహిస్తున్న విద్యాసంస్థలను గుర్తించి తరగతులు బంద్ చేయడం జరిగిందని బీసీ విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట హరిబాబు అన్నారు. అధికారులు సెలవు ప్రకటించిన నడుపుతున్న విద్య సంస్థలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.రెండవ శనివారం పబ్లిక్ హాలిడే ఉన్నప్పటికీ కొన్ని విద్యాసంస్థలు ప్రభుత్వం యొక్క నిబంధనలను, ఆదేశాలను, బేఖాతారు చేస్తూ తమ ఇష్టం వచ్చిన రీతిగా ప్రవర్తిస్తూ అక్రమంగా ఫీజుల కోసం, ర్యాంకుల వేటలో విద్యార్థులను మానసికంగా వేధిస్తూ,ఒత్తిడికి గురి చేస్తూ తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. విద్యా సంస్థలు నిత్యం చదువు పేరుతో విద్యార్థులను ఒత్తిడి గురి చేసిన కారణంగా విద్యార్థులు మానసికంగా,శారీరకంగా కృంగిపోయి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, జిల్లా విద్యాశాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన స్పందించకుండా విద్యాసంస్థలతో కుమ్మక్కయ్యారని,ఈ చీకటి తతంగం త్వరలో బయటపెడతామని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమంగా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా వేధిస్తున్న విద్యాసంస్థలతో కుమ్మక్కైన జిల్లా విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా నారాయణా ప్రీమియర్ లీగ్ జోనల్ స్పోర్ట్స్ మీట్



ఖమ్మం: లోకల్ గైడ్ :ఖమ్మం : నారాయణా విద్యాసంస్థల ఆధ్వర్యంలో "నారాయణా ప్రీమియర్ లీగ్ జోనల్ స్పోర్ట్స్ మీట్" ఎంతో ఉత్సాహభరితంగా మరియు క్రీడాస్ఫూర్తితో నిర్వహించబడింది. ఈ క్రీడా వేడుకకు వేదికగా ఎస్ఆర్ అండ్ బిజీ ఎన్ఆర్ గ్రౌండ్స్ లో జరిగాయి. ఈ క్రీడా పోటీలలో పాల్వంచ, సత్తుపల్లి , ఖమ్మం ఓఎన్ సి ఎస్ మరియు ఖమ్మం ఇఎన్ సిఎస్ బ్రాంచుల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఏజీఎం ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఆయన మాట్లాడుతూ,నారాయణ విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా ముందుండాలి . క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ , ఆత్మవిశ్వాసం , జట్టు భావన , నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి, అని అన్నారు. అలాగే హైస్కూల్ కోఆర్డినేటర్



ప్రవీణ్ మరియు ప్రిన్సిపాళ్లు రేఖ , రామమూర్తి , నరసింహారావు , అమల విద్యార్థులను ప్రోత్సహిస్తూ క్రీడా ప్రాముఖ్యతను వివరించారు. వారు ప్రతి పాల్గొనే విద్యార్థిని ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిపారు . ఈ జోనల్ స్పోర్ట్స్ మీట్ విజయవంతం కావడంలో పిఇటి లు చందు , వీరు , గోపి , రాజు , వినయ్ కీలకపాత్ర పోషించారు. జోన్ల మధ్య ఉత్సాహపూర్వక పోటీలు జరిగి , విద్యార్థుల క్రీడాస్ఫూర్తి అందరినీ ఆకట్టుకుంది . విజేతలకు పతకాలు , ప్రశంసాపత్రాలు , ప్రత్యేక బహుమతులు అందజేయబడ్డాయి . ఈ క్రీడా వేడుక విద్యార్థుల్లో క్రీడాప్రేమను పెంపొందించి, ఆరోగ్యమే మహాభాగ్యం %-% క్రీడలే జీవితానికి శక్తి" అనే సందేశాన్ని అందించింది.

# నవంబరు 30న బిసి, ఎస్సీ ఎస్టీ, ఎస్సీ, జేఏసీ ఆవిర్భావ సదస్సును జయప్రదం చేయండి



ఖమ్మం : లోకల్ గైడ్ :ఖమ్మం : ఖానాపురం హవేలీ బహుజన జెఎసి నాయకులు ములకలపల్లి సంగమేశ్వర రావు అధ్యక్షతన పూలే అంబేద్కర్ అధ్యయన వేదికలో నవంబర్ 30న బీసీ ఎస్సీ ఎస్టీ ఆవిర్భావ సదస్సు జయప్రదం కోరుతూ సన్నాక సమావేశం నిర్వహించటం జరిగినది . ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బీసీ , ఎస్సీ , ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు సుంకర శీను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ సాధించేందుకు ఎస్సీ ఎస్టీ బీసీలు ఐక్యమై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మెడలోంచి సాధించుకోవాల్సిన అవశ్యత ఏర్పడిందని అందుకోసం బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆవిర్భావం డాక్టర్ విశారదన్ నేతృత్వంలో ఖమ్మం లో నవంబరు 30న ఎంబి గార్డెన్లో ఆవిష్కరించుకోవడం తద్వారా బహుజన రాజ్యాధికార లక్ష్యంతో దళిత బహుజన కులాలను ఐక్యం చేసేందుకు ఈ జెసి పని చేస్తుందని అన్నారు . మరో ఒక్క మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ మాట్లాడుతూ ఎక్కడ లేని కుల వ్యవస్థ ఖమ్మంలో పాతికపోయిందని ఇంతటి దుర్మార్గమైన కులాన్ని కులదోయాలంటే దళిత బహుజనులు ఐక్యమై ఒక జేఏసీగా ఏర్పడాలని అందుకోసం జరిగే ఈ జేఏసీ ని ప్రజలందరూ స్వాగతించి జయప్రదం చేయాలని సూచించారు . తెలంగాణ ముదిరాజ మహాసభ జిల్లా అధ్యక్షులు రావూల హనుమంతరావు మాట్లాడుతూ ఖమ్మం గడ్డపై విశారదన్ నేతృత్వంలో ఈ జెఏసి ఏర్పాటు జరగటం దళిత బహుజన కులాల్లో ఓ వెలుగును నింపుతుందని అన్నారు . పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పొడకండి రాంబాబు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఖమ్మంలో నవంబర్ 30న ఆవిర్భావం జరగటం ఖమ్మం జిల్లాలో 100 సంవత్సరాలుగా రాజ్యానికి దూరంగా ఉన్న దళిత బహుజన కులాలను రాజ్యాధికారం స్వాదీనా పంచుకోవటమే . అత్యంత జ్ఞానముతో జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆవిర్భావ సదస్సులు వేలాది మందితో కొనసాగుతుంది అంతటి చైతన్యంతో వేలాది మందితో ఈ సదస్సు నిర్వహించేందుకు దళిత బహుజన కులాలు హాజరై పాల్గొనాలని సూచించారు . ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరరావు , ముదిరాజ్ రాష్ట్ర నాయకులు లింగనబోయిన లక్ష్మణ్ , బహుజన నాయకులు మేకల సుగుణ రావు , సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు స్వర్ణకుమార్ , బహుజన నాయకులు గురుమూర్తి , ధర్మ సమాజ నాయకులు శివన్ మహారాజ్ , అనిల్ , టీవీ రాజు , బహుజన కుల సంఘాలు బహుజన మేధావర్గం తదితరులు పాల్గొన్నారు .

# జాగృతి జనంబాట, హన్మకొండ సమ్మయ్య నగర్ లో

వరద బాధితులను

పరామర్శించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):తెలంగాణ జాగృతి జనం బాట లో భాగంగా వరంగల్, హన్మకొండ లో పర్యటిస్తు, సమస్యల వద్దకే జాగృతి వెళ్తుందని అన్నారు. ప్రజలకు అండగా ఉంటుందని వారు తెలిపారు. హనుమకొండ లోని సమ్మయ్య నగర్ సహా చుట్టు పక్కల ప్రాంతాల్లో మునిగిన ఇళ్లను పరిశీలించారు. గత15 రోజుల క్రితం సీఎం ఇక్కడికి వచ్చి ప్రజలకు చాలా హామీలు ఇచ్చారు, కానీ ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు అన్నారు. సీఎం మాట అంటే అది జీవో తో సమానమని ఆయనే అన్నాడు. మరి సీఎం మాట ఎందుకు అమలు కాలేదని కలెక్టర్ ని ప్రశ్నిస్తున్నా అన్నారు. ప్రజలకు కలెక్టర్ తక్షణ సాయం ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలోనైనా, తెలంగాణలో నైనా ఏదైనా విపత్తు వస్తే గతంలో తక్షణ సాయం అందించే వాళ్లు అని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు విజ్ఞులు అన్నారు. ఈ ప్రభుత్వ తీరును అర్థం చేసుకోవాలని వారు మాట్లాడారు. నష్టపోయిన ప్రజలకు ఏదైనా అవసరం ఉంటుందని తక్షణ సాయం చేస్తారు, అలాంటిది వరంగల్ లో 150 ఇళ్లు కొట్టుకుపోతే నయా పైసా సాయం చేయలేదు అని ఎద్దేవ చేశారు. ఇది దారుణం ఈ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి అన్నారు. వెంటనే ఇక్కడి ప్రజలకు సాయం అందించాలని కలెక్టర్ ని డిమాండ్ చేస్తున్నా అన్నారు. ఇక్కడి లోతట్టు ప్రాంతంలో 25 ఏళ్లుగా గుడిసెలు వేసుకున్న వాళ్లు ఉన్నారు, వారికి గతంలో మేము ఏం చేయలేకపోయాం. రేవంత్ రెడ్డి పక్కా ఇళ్లు కట్టిస్తామని వారికి మాట ఇచ్చాడు వెంటనే వారికి పక్కా ఇళ్లను మంజూరు చేయాలి అన్నారు. ఇక గతంలో ఎన్నడూ మునగని రామన్న పేట లాంటి ప్రాంతాలు కూడా మునిగాయి అంటే ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్యమే నని వారు తప్పుపట్టారు. చాలా పనులను అసంపూర్తిగా వదిలేసారు ఎందుకని ప్రశ్నించారు. ఇది పకృతి విపత్తు కాదు. కాంగ్రెస్ తెచ్చిన విపత్తు అని మాట్లాడారు. మొన్న సీఎం వచ్చినప్పుడు అధికారులు ముందు వాడకట్టు మాత్రమే అధికారులు ఆయనకు చూపించారు. కానీ సీఎం చూసిన దానికన్నా వందరెట్లు ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. అందుకే ప్రభుత్వం ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. జాగృతి సంస్థగా మేము ఒక కుటుంబానికి సాయం అందించాం. మేమే సాయం చేయగలిగినప్పుడు...ప్రభుత్వం ఇంకా ఎంత చేయాలి....? ముఖ్యమంత్రి ప్రెస్ మీట్ లో గంటన్నర మాట్లాడారు. వీధి రౌడీలు మాట్లాడినట్లు తాట తీస్తా, తోలు తీస్తా అంటూ మాట్లాడారు. ఇలాగేనా ఒక సీఎం మాట్లాడే విధానం అన్నారు. అభివృద్ధి, పేద ప్రజలను ఆదుకోవటం పై ఒక్క మాట మాట్లాడలేదు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాట్లాడారు. హన్మకొండ లో నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ సిఐ వేణుచందర్ సస్పెన్షన్....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం రైస్ మిల్లులో వెలుగులోకి వచ్చిన భారీ అక్రమాల నేపథ్యంలో శ్రీరాంపూర్ సిఐ వేణుచందర్ ను పోలీస్ ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేసారు.ఇందారం గ్రామంలోని రైస్ మిల్లులో వేలాది క్వింటాళ్ల ధాన్యం సీఎంఆర్ చేసినట్లు తప్పుడు రికార్డులు చూపించారు.మహారాష్ట్ర నుండి తెచ్చిన ధాన్యాన్ని స్థానిక రైతుల పేర్లపై చూపి కోట్లాది రూపాయల ప్రభుత్వ నిధులను వ్యక్తిగత ఖాతాలకు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది.విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు సుదీర్ఘ విచారణ జరిపారు.విచారణలో 1కోటి 39లక్షల రూపాయల అవినీతి బయటపడింది.ఈ నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ అధికారులు జైపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా రైస్ మిల్లర్‌తో పాటు,సంబంధిత మండల వ్యవసాయ అధికారి,మండల వ్యవసాయ విస్తరణ అధికారి,డిసిఎంఎస్ సెంటర్ నిర్వాహకులు,మరో 8మంది రైతులపై కేసులు నమోదు చేశారు.ఈ వ్యవహారంలో డీలర్ శ్రీనివాస్,ఆయన కుమారుడిని రక్షించేందుకు సిఐ వేణుచందర్ ప్రయత్నించారనే ఆరోపణలు వచ్చినట్లు సమాచారం.ఈ అంశాన్ని ఉన్నతాధికారులు నిశితంగా పరిగణించి,ఆయనపై సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# ఎస్ జి ఎఫ్ అండర్ 19 బాలుర నేషనల్ వాలీబాల్ పోటీలకు రాజాపూర్ విద్యార్థి మణి చరణ్ ఎంపిక.

విద్యార్థి మని చరణ్ కు పలువురి ప్రశంసలు.



జడ్చర్ల నవంబర్ 8( లోకల్ గైడ్):జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన మరాఠీ రాఘవేందర్ మరియు అనిత దంపతుల కుమారుడు మరాఠీ మణిచందర్ ఎస్ జి ఎఫ్ అండర్ 19 బాలుర నేషనల్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ఎస్ జి ఎఫ్ సెక్రటరీ శారదాబాయి తెలిపారు. గత నెలలో భువనగిరిలో 24.25.26. తేదీలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మని చరణ్ ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈనెల ( నవంబర్) 12.13.14.15.16 తేదీలలో మధ్యప్రదేశ్లో జరిగే ఎస్ జి ఎఫ్ 69 జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున మణిచరణ్ ఎంపికైనట్లు ఆమె తెలిపారు. బాలానగర్ టి జి ఎస్ ఆర్ డబ్ల్యు టీఎస్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎంపీసీ విద్య నభ్యసిస్తున్న మాని చరణ్ గతంలో జమ్మూ కాశ్మీర్ లో జరిగిన అండర్ 17 ఏ. సి. వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొని ప్రతిభ కనబరచినట్లు తల్లిదండ్రులు తెలిపారు. జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన మణిచరణను కళాశాల ప్రిన్సిపల్ కోచ్ శివ తోపాటు రాజాపూర్. బాలానగర్ మండలాలకు చెందిన పలువురు అభినందిస్తున్నారు. మధ్యప్రదేశ్ లో జరిగే పోటీలలో కూడా పాల్గొని ప్రతిభ కనబరచాలని పలువురు ప్రశంసించారు.

# హనుమకొండ నగర నడిబొడ్డున భూగర్భ జలాలు కలుషితం

పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు...




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): హనుమకొండ,కాజీపేట డివిజన్‌లోని సోమిడి, విష్ణుపురి మీదుగా వచ్చే డ్రైనేజీ నీరు రెహమత్‌నగర్ ను ఆనుకుని ఉన్న ఎఫ్‌సీఐ గోదాం గుండా వచ్చి నగరం నడిబొడ్డున ఉన్న రహమత్ నగర్ భూగర్భజలాలు కలుషితమవుతున్నాయని నూతన డ్రైనేజీని నిర్మించాలని స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యేకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో కాలనీవాసులు గోడు వెల్లబోసుకున్నారు. డ్రైనేజీ లేకపోవడంతో మురుగునీరు నిలిచిపోయి విపరీతమైన దుర్వాసన, దోమల వలన డెంగ్యూ, కలుషిత జలాల వినియోగం వలన టైఫాయిడ్ వంటి అనేక విషజ్వరాలు ప్రబలుతున్నాయని వాపోయారు. మున్సిపల్ కమిషనర్‌కు, ఎమ్మెల్యేకు సైతం ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని, వెంటనే డ్రైనేజీ నిర్మించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కె.రాజేష్, ఎండి.హైదర్, సత్యనారాయణ, ఖాజా, సారంగపాణి, ఎండి.ముంతాజ్, ఎండి.అమీద, రఘు, స్వరూప, కవిత, రాంబాబు, ఖలీల్, సిరాజ్, రజాల్, సత్తార్, సర్వర్, గౌస్, మొయిన్, దిల్షద్, రహముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై గుంతలు పూడ్చిన చిన్నారులు

## మంత్రి గారూ...ఈ పిల్లలను చూసైనా రోడ్లను బాగు చేయండి....

రామంచ మహేందర్ రెడ్డి, బీజేపీ అక్కన్నపేట మండల అధ్యక్షుడు



హుస్నాబాద్ ,నవంబర్ 8 లోకల్ గైడ్ :గత కొన్ని రోజులుగా హుస్నాబాద్ జనగాం రోడ్ లో గుంతలమయంగా మారాయి. అంతకుపేట గ్రామంలోఅధ్వాన్నంగా మారిన ఈ రోడ్లు మరమ్మతు గురించి ఎవ్వరూ పట్టించుకోక పోవ డంతో, స్థానిక చిన్నారులు శ్రమదానం చేసి ఔరా అనిపించుకున్నారు. స్వయంగా చిన్నారులేమట్టి పోసి రోడ్డుపైనున్న గుంతలను పూడ్చి, ప్రమాదాలు జరగకుండా చేశారు. ఇంత అధ్వానంగా మారిన ఈ రోడ్లను చూసి ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి ఈ పట్టించుకున్న పాపాన పోవడం లేదు. వెంటనే స్పందించి హుస్నాబాద్ నుండి అక్కన్నపేటకు వెళ్లే ప్రధాన రహదారిని గుంతలు లేకుండా చేయాలని బీజేపీ అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 6వ వార్డు అంబేద్కర్ చౌరస్తాలో సిఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు గడ్డం మనోజ్ కుమార్,బొడ్డు రాజు లు హాజరై కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి పేద ప్రజల పక్షపాతి అని,ఆయన ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలందరికీ అందించేందుకు తాము కృషి చేస్తామని తెలిపారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విపక్షాలు మాట్లాడుతున్న తీరు వారి అమయాకత్వానికి నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో వినూత్న ప్రచారం చేసిన లకవత్ గిరి బాబు




జూలూరుపాడు : లోకల్ గైడ్ :జూబ్లీహిల్స్ లో జరుగుతున్న ఉప ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసమై జూలూరుపాడ మండల వైరా నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకులు ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ లో వినూత్న ప్రచారం చేస్తున్న విషయం చూస్తే నిజమే అని అనిపిస్తూ ఉండేలా ప్రచారం చేసిన లకవత్ గిరి బాబు మాగంటి సునీత గెలుపు ఖాయమని గిరిబాబు విలేకరుల సమావేశంలో చెప్పారు. ప్రచారంలో ఒక ప్రత్యేక కొత్తదనం చూపారు. ముస్లిం మైనారిటీ ఓట్లు కోసం మంత్రి పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంజారా లంబాడీల ఓట్ల గెలిచిన అని చెపుతున్న నివు మా లంబాడా సమాజక వర్గానికి ఏమి పదవి ఇచ్చావు అనే బోర్డు తో పాటు నినాదం చేస్తూ ఉన్న ప్రచారంలో నిజం ఉంది అని ప్రజల నుండి ప్రశంసల వర్షం కురిపించారు.

# తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ నూతన సంఘం టీజీ టీమ్స్ ఆవిర్భావం

టీజీ టీమ్స్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్. కిరణ్ కుమార్.... వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ, తెలంగాణ మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సంక్షేమం, వృత్తిపరమైన స్థిరత్వం ఎంప్లాయిస్ సమానత్వాన్ని సాధించే లక్ష్యంతో టీజీ టీమ్స్ "తెలంగాణ గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ అఫ్ మోడల్ స్కూల్స్ అనే నూతన సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఘనంగా ఆవిర్భవించిందని అన్నారు.శనివారం హనంకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్. కిరణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ మోడల్ స్కూల్ను స్కూల్ ఎడ్యుకేషన్ విభాగంలో విలీనం చేయడం 010 హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వేతనాలు చెల్లించబడే విధానాన్ని అమలు చేయించడం అనేవి సంఘం ప్రధాన లక్ష్యాలు. మోడల్ స్కూల్స్ ను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేయాలి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ కు గెజిటెడ్ హోదా కల్పించాలి, తదుపరి పదోన్నతి అవకాశం కల్పించాలి, ఖాళీగా ఉన్న పోస్టులలో పిజిటిలకు ప్రిన్సిపాల్స్ గా, టీజీటీలకు పీజీటీలుగా వెంటనే ప్రమోషన్ కల్పించి, మిగిలిన ఖాళీలకు నూతన నోటిఫికేషన్ విడుదల చేసి నియమాకం చేపట్టాలి,మోడల్ స్కూల్స్ ప్రారంభించిన ఈ 12 సంవత్సరాల కాలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు 40 మందిపైగా మరణించడం జరిగింది. ఆ కుటుంబాలకు ఇప్పటివరకు కారుణ్య నియమాకాలు చేపట్టలేదు. వారి కుటుంబాలకు డెత్ గ్రాడ్యుటిగానీ ఫ్యామిలీ పెన్షన్ వంటి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలి, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు ఇప్పటివరకు ఆరోగ్య భద్రత కార్డులు ఇవ్వలేదు. వెంటనే ఆరోగ్య భద్రత కార్డులు ఇవ్వాలి,ఈ లక్ష్యాలతో నూతన సంఘం టీజీ టీమ్స్, రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల వృత్తిపరమైన హక్కులు, స్థిరమైన వేతన విధానం, మరియు సంక్షేమ కార్యక్రమాల సాధన కోసం సమన్వయంతో పనిచేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లోజనరల్ సెక్రెటరీ మహేందర్ కట్కూరి,వైస్ ప్రెసిడెంట్గోగో పగాని విక్రం,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎడ్ల రమేష్,అన్వర్ పాషా, శ్రీధర్ రెడ్డి,రామగిరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పేరెంట్స్ సహకారంతోనే విద్యార్థుల స్వప్నాలు

-సాకారం..సైకాలజిస్ట్ సుధీర్ సంద్ర



షాద్ నగర్, (లోకల్ గైడ్ ప్రతినిధి): షాద్‌నగర్‌లోని ఇండియన్ హైట్స్ పాఠశాలలో తల్లిదండ్రుల ప్రేమతో కలలను పెంపొందించడము అనే ప్రత్యేక కార్యక్రమం ఘనంగా జరిగింది. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర ప్రాధాన్యతపై ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ సైకాలజిస్ట్, బిహేవియర్ స్కిల్స్ కోచ్ సుధీర్ సంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని, తల్లిదండ్రులకు పిల్లల మానసికాభివృద్ధి, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనల ప్రాధాన్యంపై ఉపన్యసించారు. గురువులు జ్ఞానదాతలు మాత్రమే కాదు, జీవిత శిల్పులు, తల్లిదండ్రు లు ప్రేమతో మార్గదర్శకులైతే, గురువులు శిస్తుతో దిశానిర్దేశం చేస్తారు. ఈ రెండు శక్తుల సమ్మేళనమే విద్యార్థి సమగ్ర వికాసానికి మూలం అని ఆయన పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ అధిక వాడకం వల్ల పిల్లల దృష్టి, ప్రవర్తనపై ప్రతికూల ప్రభావం ఉంటుందని హెచ్చరించి, తల్లిదండ్రులు వారిలో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ భువనేశ్వర్, ద్రాక్షాయణి మాట్లాడుతూ..ఇండియన్ హైట్స్‌లో విద్యతో పాటు విలువల పెంపే మా లక్ష్యం. తల్లిదండ్రుల భాగస్వామ్యం తో పిల్లల నాయకత్వ నైపుణ్యాలు పెంపొందు తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మహేష్, జగదీశ్వర్, కరస్పాండెంట్ విశ్వేశ్వర్, వైస్ ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో- జర్నలిస్టుల పాత్ర కీలకం



..లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా: ఆర్ టీ ఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి ఆర్య వైశ్య జర్నలిస్టులకు ఘనంగా సత్కారం సికింద్రాబాద్ : పాత్రికేయ వృత్తి ఎంతో ఉత్కృష్టమైనదని, సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని సమాచారహక్కు (ఆర్ టీ ఐ) కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లో శనివారం. 'కలం యోధులకు అభినందన మందారమాల' పేరిట నిర్వహించిన ఆర్యవైశ్య జర్నలిస్టుల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శ్రమ ఎక్కువ.. ఫలితం తక్కువ అయినప్పటికీ సమాజం పట్ల బాధ్యతతో ఈ వృత్తికి అంకితమై పనిచేస్తున్న జర్నలిస్టులను ఆయన కొనియాడారు. వారి శ్రమను గుర్తిస్తూ.. బాధ్యతను పెంచే విధంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు ఆర్యవైశ్య జర్నలిస్టులందరినీ ఒక వేదిక పైకి తీసుకొచ్చి ఘనంగా సన్మానించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఆర్య వైశ్య జర్నలిస్టులు దేశం కోసం త్యాగం చేసిన మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు వారసులుగా సమాజ సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ అనేక విధాలుగా సేవా కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు . కేవలం వైశ్యులకే కాకుండా సమాజంలోని అన్ని వర్గాలకు తాము సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సైన్యానికి సైతం విరాళాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. పేదల అభ్యున్నతి కోసం అనేక పథకాలు చేపట్టి అమలు చేస్తున్నట్లు వివరించారు. సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. వారి సేవలను గుర్తిస్తూ కలం యోధులకు అభినందన మందారమాల కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రం నలుమూలల నుంచి వందలాదిగా ఆర్యవైశ్య జర్నలిస్టులు తరలి రావడం పట్ల హర్షం ప్రకటించారు. వారికి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు దోసపాటి వెంకటేశ్వరరావు, సిద్ద సూర్య ప్రకాష్ రావు ,బోడ సూర్య ప్రకాష్, గార్లపాటి శ్రీనివాసులు, సుజాత రమేష్ బాబు లు ప్రసంగించారు. , సీనియర్ జర్నలిస్ట్ అంజయ్య, డబ్ల్యు జేఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి ,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ చేతుల మీదుగా జర్నలిస్టులందరికీ వాసవి మీడియారత్న పురస్కారాలను ప్రదానం చేశారు.

## సమసమాజ స్థాపనే ఎర్రజెండా లక్ష్యం..
## సీపీఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి..

మంద పవన్,సీపీఐ జిల్లా కార్యదర్శి,సిద్దిపేట




హుస్నాబాద్ నవంబర్ 8 లోకల్ గైడ్:- దోపిడీ పీడన,అంతరాలు అసమానతలు లేని సమాజం కోసం,పేద,అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం సమాజ స్థాపనే ధ్యేయంగా నిరంతరం సిపిఐ పార్టీ పోరాడుతుందని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు.శనివారం హుస్నాబాద్ లో స్థానిక అణభేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో విలేకరుల సమావేశంలో



జరిగిన సిపిఐ అక్కన్నపేట, హుస్నాబాద్ కోహెడ మండలాల కార్యవర్గ,కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ భారత దేశంలో సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిందని వందేళ్ల సుదీర్ఘ ఉద్యమ స్ఫూర్తితో పీడిత వర్గాల ప్రజలకు, అణగారిన వర్గాల హక్కుల కోసం, అంతరాల్లేని సమాజం కోసం, భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమిస్తుందనిసమసమాజ స్థాపన లక్ష్యంగా కూడు గూడు నీడ లేని ప్రజలకు ఉన్నత వర్గాలతో సమానంగా జీవించే హక్కుల కోసం పోరాడటంలో సిపిఐ పాత్ర ఉందని ఆయన అన్నారు..దేశంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పూర్తిగా నిరంకుశ పాలన సాగిస్తోందని,మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధం అని చెపుతున్న కూడా బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం ఆ ఎన్కౌంటర్ లను ఆపి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు..రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తాము ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలకు చేరువవుతుందని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు తమ పార్టీ మద్దతిచ్చిందని కచ్చితంగా 30000 మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలవనున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పొత్తుతో మూడు మండలాల వ్యాప్తంగా పార్టీ అభ్యర్థులను బరిలో ఉంచుతామని ఆయన తెలిపారు..భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 26వ తేదీన లక్షలాది మందితో ఖమ్మంలో శతజయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.. ఈ శతజయంతి ఉత్సవాలకు ప్రపంచంలోని 40 దేశాల్లో ఉన్న కమ్యూనిస్టు ప్రతినిధులు, దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి కమ్యూనిస్టులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు సానుభూతిపరులు పెద్ద ఎత్తున హాజరవుతున్నారని శతజయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగడానికి సిపిఐ రాష్ట్ర సమితి ఏర్పాట్లు చేస్తున్నదని దానిలో భాగంగా ప్రచార జాతాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు..శత జయంతి ఉత్సవాలకు సిద్దిపేట జిల్లా నుండి పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు..అదే విధంగా ఇటీవల హుస్నాబాద్ లో నూతనంగా సిపిఐ నియోజకవర్గ కమిటీని జిల్లా పార్టీకి సమాచారం లేకుండా వేయడం జరిగిందని నియోజకవర్గ కమిటీని జిల్లా పార్టీ గుర్తించదని పార్టీ శ్రేణులు తెలుసుకోవాలని ఆయన అన్నారు..పార్టీ నిబంధనలకు పాటించని నాయకుల పైన పార్టీ కచ్చితంగా క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు..ఈ సమావేశంలో సిపిఐ అక్కన్నపేట, కోహెడ మండలాల కార్యదర్శులు కొమ్ముల భాస్కర్, వేల్పుల శ్రీనివాస్,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేశ్,జేరిపోతుల జనార్దన్,పిల్లి రజిని,జిల్లా కౌన్సిల్ సభ్యులు బొజ్జపురి రాజు,ముంజ గోపి,నాయకులు కొయ్యడ కొమురయ్య,మిట్టపల్లి మొండయ్య,మాడిశెట్టి శ్రీధర్, రోళ్ల భాగ్య,సుధాకర్, వేల్పుల ప్రసన్న కుమార్,గట్టు బాబు,పిట్టల శ్రీను,బండారు లక్ష్మణ్, జాగిరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు..

## జూబ్లీహిల్స్ అభివృద్ధికి
## నవీన్ యాదవ్ విజయం అవసరం

-తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం మద్దతు





హైదరాబాద్, నవంబర్ 08 (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సంఘం రాష్ట్ర చైర్మన్ అనుమోజు వెంకటేశం, రాష్ట్ర అధ్యక్షుడు దరువు అంజన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి కిరణ్‌కుమార్ పిలుపు మేరకు రాష్ట్ర కమిటీ నాయకులు, 33 జిల్లాల ఇన్‌చార్జ్‌లు, ఉద్యమ కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..టైగర్ చిన్న శ్రీశైలం యాదవ్ పట్ల మాకు ఉన్న అభిమానంతో పాటు, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ప్రజల పట్ల చూపుతున్న అంకితభావం, నిజాయితీ మమ్మల్ని ఆకట్టుకుంది. ఆయన ప్రజల మధ్యే ఉండి సమస్యలు విని పరిష్కరించే నాయకుడు అని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే కాంగ్రెస్ పార్టీ మళ్లీ ప్రజల ఆశల కేంద్రంగా మారుతోంది. ప్రజాసంక్షేమం, అభివృద్ధి, సమానత్వం లక్ష్యాల కోసం ముందుకు సాగుతున్న పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నాం అని తెలిపారు. ఉద్యమ కళాకారులు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి, ప్రతి గల్లీకి వెళ్లి ఆటపాటలతో, నినాదాలతో ప్రజలలో చైతన్యం కలిగిస్తూ నవీన్ యాదవ్ తరపున ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిపారు. నవీన్ యాదవ్ విజయం జూబ్లీహిల్స్ అభివృద్ధికి, తెలంగాణ సాంస్కృతిక విలువల పెంపుకి నాంది అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి ప్రవీణ్ కుమార్, పందిరి సైదులు, కోట వీరస్వామి, ఎండి హైమద్, గుగ్గిళ్ళ ఎల్లన్న, కలకొండ శ్రీనివాస్, పొట్టెపాక అంజయ్య, పరకాల రమ, సోమరాపు ఉపేంద్ర, బోయిల్ల వెంకటమ్మ, జెల్ల సువర్ణ, రాఖి, దుబాసి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడాలి
## బీసీ జెఎసి రాష్ట్ర చైర్మన్ ఆర్ కృష్ణయ్య



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). బీసీ జేఏసీ నల్లగొండ జిల్లా చైర్మన్ గాఎన్నికైన మునాస ప్రసన్న కుమార్ ని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆర్ కృష్ణయ్య సన్మానించారు.ఈ ఎన్నికకు సంబంధించిన నియామక పత్రాన్ని ఆర్ కృష్ణయ్య ,నల్లగొండజిల్లా చైర్మన్ మునాస ప్రసన్న కి అందజేసారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని బీసీ భవన్ లో బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేదాకా విశ్రాంతి లేకుండా పోరాడాలన్నారు.అదేవిధంగా బీసీలకి విద్య ఉద్యోగ రంగాల్లో కూడా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు . ఈ నెల చివర్లో జరిగే పార్లమెంటు సమావేశాలలో బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేదాకా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించొద్దని డిమాండ్ చేశారు.

## వరద బాధితులకు
## త్యావసర సరుకులు, దుప్పట్లు,చీరలు,బ్రెడ్,షీట్స్ పంపిణీ

హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపక

అధ్యక్షురాలు డాక్టర్ మంజుల సాగంటి.... వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ నగరంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఏర్పడిన వరదల కారణంగా గోపాలపురం, సమ్మయ్య నగర్,ఇంజనీర్స్ కాలనీ లోని లోతట్టు ప్రాంతాల్లో నివాసాలు కోల్పోయి రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబాలకు తన వంతు సాయంగా సామాజిక బాధ్యతతో సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ అండ్ హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ మంజుల సాగంటి నిత్యవసర సరుకులు, దుప్పట్లు,చీరలు,బ్రెడ్ ప్యాకెట్లు,బిస్కెట్లు పంపిణీ శనివారం నిర్వహించారు. చేశారు.ఈ కార్యక్రమంలో సుమారు 50 కుటుంబాలకు ట్రస్ట్ నిర్వాహకురాలు డాక్టర్ మంజుల సాగంటి సహాయం అందించి దాతృత్వం చాటుకున్నారు.తనకు తోచినంతలో సాయం చేస్తున్నానని,తన పనిలో ఆత్మీయులు కూడా సహాయం అందించారని సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.వరదల కారణంగా నిరాశ్రయులైన వారి పరిస్థితి అత్యంత దుర్భరంగా



ఉందని దయగుణం గల వారు వారికి తోచిన సాయం అందించాలని డాక్టర్ మంజుల సాగంటి కోరారు.గతంలో జరిగిన వరదల్లో కూడా వందకు పైగా వరద బాధిత కుటుంబాలకు సాయం అందించినట్లు డాక్టర్ మంజుల సాగంటి తెలిపారు.

## సిఎం జన్మదిన సందర్భంగా
## శ్రీ భద్రకాళి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

శ్రీ భద్రకాళి దేవస్థానం అర్చకులు భద్రకాళి శేషు,

కార్య నిర్వాహణాధికారి రామల సునీత, ధర్మకర్తలు





హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని శనివారం చారిత్రిక ప్రాధాన్యత కల వరంగల్ శ్రీ భద్రకాళి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ భద్రకాళి దేవస్థానం అర్చకులు భద్రకాళి శేషు, కార్య నిర్వాహణాధికారి రామల సునీత, ధర్మకర్తలు తోనుపునూరి వీరన్న, మోత్కూరి మయూరి, రామేశ్వరరావు, ఐ ఎన్ టి యు సి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కూర వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వరంగల్ కోశాధికారి గోల్డ్ వెంకన్న, పిల్లల మర్రి శ్రీధర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాకతీయ కళాపీఠం దశాబ్ది ఉత్సవాలు ప్రారంభం..
## ఆహ్వాన కమిటీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):కాకతీయ కళాపీఠం స్థాపించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకతీయ కళాపీఠం ఆర్ట్ అండ్ కల్చరల్ ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలను కిషన్ పుర లోని మాస్టర్జి ఉన్నత పాఠశాలలో శనివారం ప్రారంభించినట్లు ఆహ్వాన కమిటీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ తెలిపారు.మొదటి రోజు శనివారం సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరీలలో స్పాట్ పెయింటింగ్ పోటీలు విద్యార్థులకు నిర్వహించినట్లు స్పాట్ పెయింటింగ్ కన్వీనర్ మంజుల సాగంటి తెలిపారు.ఆదివారం జనరల్ గ్రూప్ క్విజ్ పోటీలతో పాటు గణిత శాస్త్రంలో టాలెంట్ టెస్ట్ ఉంటుందని నిర్వాహకులు పద్మజాదేవి తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకను
## కేశంపేట మండల కేంద్రం లో
## కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు

కేశంపేట మండల యూత్

కాంగ్రెస్ ప్రెసిడెంట్ అనుమగల్ల రమేష్ ఆధ్వర్యంలో సంబరాలు




లోకల్ గైడ్ కేశంపేట:ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ ఘనంగా నిర్వహించారు సీనియర్ నాయకులు,కార్యకర్తలు అందరి ఆధ్వర్యంలో కేశంపేట చౌరస్తా లో ఘనంగా కేక్ కట్ చేసి ఘనంగా టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ




నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రజలకు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు,రాబోయే కాలంలో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్నిఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డికి మరింత కృషి ఇవ్వాలని భగవంతుడు ఆశీస్సులు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విశాల శ్రవణ్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,గిరి,డైరెక్టర్లు భాస్కర్ గౌడ్,కరుణాకర్,శ్రీకాంత్ రెడ్డి,వెంకటేష్,పర్వతాలు,రావుల పెంటయ్య,నర్సింలు,మనోహర్,రాములు,జంగయ్య,కృష్ణయ్య, అమీర్,రాగవేందర్,నాగేష్,పాండు,భీమయ్య, ప్రకాష్,గోపాల్,శ్రీకాంత్,హరీష్,నరేందర్,రాజేష్,ముత్యాలు,మహిళా అధ్యక్షురాలు రాణి,అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో
## ఎగురబోయేది బిఆర్ఎస్ జెండానే

-ధీమా వ్యక్తం చేసిన..కొమిరిశెట్టి సాయిబాబా



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో తప్పకుండా విజయం సాధించేది బిఆర్ఎస్ పార్టీనే అని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ధీమా వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఎర్రగడ్డ డివిజన్ లోని సుల్తాన్‌నగర్ ప్రాంతంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన నిర్వహించిన రోడ్ షోలో సాయిబాబా, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో లేరు. వారు ఇచ్చిన 420 హామీలను ప్రశ్నిస్తూ, ప్రచారానికి వచ్చిన మంత్రులను సైతం వెనక్కి పంపిస్తున్నారు. ఈ ఎన్నికలలో ప్రజలు తమ ఓటుతో సమాధానం చెబుతారు. అడుగడుగునా జనాలు హారతులతో మా అభ్యర్థిని స్వాగతం పలుకుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో తప్పకుండా ఎగురబోయేది బిఆర్ఎస్ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ గా అమలు
## చేసినట్టే పేదలకు సొంత ఇంటి కలను కూడా
## సహకారం చేస్తానంటూ మన దెందులూరు
## ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు

సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ గా అమలు చేసినట్టే, పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేస్తూ వారికి ఉచితంగా ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు గృహ నిర్మాణానికి సైతం కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అందుకు అవసరమైన మార్గదర్శకాలను రూపొందిస్తూ త్వరలోనే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభిస్తామని, గత వైసీపీ ప్రభుత్వంలో లాగా నివాసయోగ్యం కానీ ప్రాంతాల్లో కాలనీల నిర్మాణం పేరుతో కోట్లాది రూపాయలు అక్రమాలకు పాల్పడి దోచుకున్న వైసీపీ నాయకుల తీరు లాగా కాకుండా పేదలకు మెరుగైన జీవనస్థితిగతులను అందించేలా వారి సొంత ఇంటి కలలను సాకారం చేయడానికి కృషి చేస్తున్నామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు..దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు, అధికారులు ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వాన పత్రికలను పుష్పగుచ్చాలను అందించారు.ఏలూరు రూరల్ మండలం అధ్యక్షులు నంబూరి నాగరాజు ఆధ్వర్యంలో జాలిపూడి గ్రామానికి నూతనంగా ఎంపికైన గ్రామ పెద్దలు బృందం దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా పలు గ్రామాల్లో నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ సత్వరమే వాటిని పరిష్కరించేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు..

## ఐ వి ఎఫ్ రాష్ట్ర
## ఉపాధ్యక్షుడిగా చీదెళ్ళ నాగేశ్వరరావు

-విజయవాడ ఏ. లక్ష్మణరావు ఫంక్షన్ హాలు నందుఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐ వి ఎఫ్ )రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా యర్రగొండపాలెం కు చెందిన ఆధ్యాత్మిక సేవకుడు , కళా విభూషణ్ డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావు ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై విశ్వాసంతో ఈ పదవి అప్పగించిన అంతర్జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు దూండీ రాకేష్,రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గొంట్ల రామ్మోహనరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## నీటి సమస్య పరిష్కారానికి ఏర్పాటుచేసిన
## త్రాగునీటి ట్యాంక్ ను
## సద్వినియోగం చేసుకోండి.

టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపీ టూరిజం

డైరెక్టర్ వెంకట రమేష్ నాయుడు.

– త్రాగునీటి ట్యాంక్ ను సద్వినియోగం చేసుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు అన్నారు. మండలంలోని బెన్నవరం పంచాయతీలోని బొర్ర మామిడి గ్రామంలో ఆ పంచాయతీ సర్పంచ్ బచ్చల సన్యాసమ్మ ఆధ్వర్యంలో పంచాయతీ నిధులతో త్రాగు నీటి ట్యాంక్ ను ఏర్పాటు చేశారు. ఈ త్రాగునీటి ట్యాంకు ప్రారంభానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బొర్ర మామిడి గ్రామంలో ప్రజల సౌకర్యార్థం సర్పంచ్ బచ్చల సన్యాసమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన త్రాగునీటి ట్యాంక్ ను గ్రామస్తులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్రాగునీటి కల్పనకు సర్పంచ్ చేసిన కృషిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. త్రాగునీటి పథకాన్ని గ్రామస్తులంతా సద్వినియోగపరచుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. సర్పంచ్ సన్యాసమ్మ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ప్రతి గ్రామంలో నీటి ట్యాంక్ ల ద్వారా త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ఈ విధంగా బొర్ర మామిడి గ్రామంలో త్రాగునీటి ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు సమకూర్చడం వలన త్రాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ట్యాంక్ ల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి అరుకు ఉపాధ్యక్షులు పూజారి నారాయణమూర్తి, డిప్పల రాజు, జర్త రాజేంద్ర, ముప్పల సత్తిబాబు, రాంబాబు, పూజారి నాగేశ్వరరావు, భాస్కర్, బూడిద నూకరాజు, బిజెపి నాయకుడు ఉల్లి రమణ, ఎం సాంబశివ, జనసేన నాయకుడు వంతల రాజబాబు, వార్డు సభ్యుడు ఎస్ నూకరాజు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు

## కాఫీ కార్మికులు,
## యాజమాన్యంల
## మధ్య చర్చలు జయప్రదం కావాలి.

సి ఐ టీ యూ జిల్లా అధ్యక్షుడు చిన్నయ్య పడాల్

ఈనెల 10న కాఫీ కార్మికులకు, యాజమాన్యానికి మధ్య చింతపల్లి డివిజనల్ కార్యాలయంలో జరగనున్న చర్చలు జయప్రదం కావాలని తాము ఆశిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. మండలం లోని కొమ్మంగి కాఫీ ఎస్టేట్ కు సంబంధించి గందల వీధి గ్రామంలో కాఫీ కార్మికులతో శనివారం ఆయన మాట్లాడుతూ చర్చలకు యాజమాన్యం ఇచ్చిన నోటీసు చూపిస్తూ చర్చలు సానుకూల దృక్పథంతో జరగాలని, సంస్థ రక్షణ, కార్మికుల ప్రయోజనం కోసం కాఫీ కార్మిక సంఘం, సిఐటియు కట్టుబడి ఉందన్నారు, చింతపల్లి, పాడేరు, ఆర్వి నగర్, నర్సీపట్నం డివిజనల్ మేనేజర్ల సంతకాలతో కూడిన నోటీసు చర్చలు జరుపుటకు కాఫీ కార్మిక సంఘం ముందుకొస్తుందని , అదే సందర్భంలో సిఐటియు కాఫీ కార్మిక సంఘం మాత్రమే సంస్థ రక్షణ కోసం, కార్మికుల ప్రయోజనం కోసం కోరుకుంటుందని కాఫీ కార్మిక సంఘం సిఐటియు తోనే చర్చలు జరపాలని, ఏ ఇతర సంఘంతో కలిపి చర్చలు జరిపినా తాము సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. డిమాండ్ల పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో కాఫీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిఐటియు నేత మోరి వెంకటగిరి, కాఫీ కార్మికులు, సిదరి రంభ, కంఠ కుమారి, సిదరి సన్యాసిరావు, వంతల రామారావు, సిదరి సాయి, మర్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## వైయస్సార్సీపి కార్యాలయంలో ఘనంగా శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు



కళ్యాణదుర్గం ఇంచార్జ్ ప్రతినిధి బి గోవిందు కళ్యాణదుర్గం పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో శ్రీ భక్త కనకదాస్ జయంతిని పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కనకదాస జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ. భక్త కనకదాసు జయంతిని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. భక్త కనకదాసు సమాజంలోని అసమానతలు మీదా తన కవిత్వాల ద్వారా గొప్ప సందేశాలు అందించారన్నారు. ఆయన మార్గనిర్దేశాలు మనందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు. నియోజకవర్గ వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి భక్త కనకదాస్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారుఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, మునిసిపల్ చైర్మన్ తలారి రాజ్ కుమార్, కౌన్సిలర్లు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ, బిక్కి హరి నాగలక్ష్మి,ఎంపీపీలు మారుతమ్మ ఆంజనేయులు, భీమేష్, చంద్రశేఖర్ రెడ్డి, మండలాల కన్వీనర్లు ఐ సుధీర్, గోళ్ళ సూరి, ఎం.ఎస్ హనుమంత రాయుడు, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, కురుబ హనుమంతరాయుడు, కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, వికలాంగుల విభాగం అధ్యక్షులు కురుబ పాతలింగ, మండల ఉపాధ్యక్షులు మల్లి, ఐపార్సపల్లి భాస్కర్, యూత్ వింగ్ కన్వీనర్ చరణ్, బూత్ కమిటీ కన్వీనర్ దొడ్ల తిప్పేస్వామి, వైసీపీ సీనియర్ నాయకులు కైరేవు గంగాధర్ లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంత రెడ్డి వివిధ వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణదుర్గంలో మంత్రి నారా లోకేష్ 71వ రోజు ప్రజాదర్బార్

ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి

అన్ని విధాల అండగా ఉంటామని భరోసా



గోవిందు నవంబర్ 8:కళ్యాణదుర్గం: అనంతపురం జిల్లా రెండు రోజు పర్యటనలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. కళ్యాణదుర్గం పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద 71వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతిఒక్కరిని మంత్రి ఆప్యాయంగా పలకరించారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. బతుకుదెరువు కోసం మస్కట్ వెళ్లిన తన సోదరి షేక్ జుబేదా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, సరైన తిండి లేక అనారోగ్యం పాలైన ఆమెను క్షేమంగా స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని గుంతకల్లుకు చెందిన షేక్ షబానా మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తన ఇద్దరు కుమార్తెల ఉన్నత చదువుల కోసం ఆర్థికసాయం అందించాలని అనంతపురానికి చెందిన మదమంచి ప్రవీణ్ కుమార్ మంత్రి నారా లోకేష్ కలిసి కోరారు. కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసీ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతపురం జిల్లా ఉప్పరపల్లిలో తాను ఐదు సెంట్ల ఇంటి స్థలాన్ని కొనుగోలుచేశానని, అయితే రామకృష్ణారెడ్డి, కుమారస్వామిరెడ్డి అనే వ్యక్తులు దౌర్జన్యపూరితంగా తన స్థలాన్ని ఆక్రమించారని పుట్టపర్తి మండలం గువ్వలకుంటపల్లి గ్రామానికి చెందిన ఈ.సురేంద్ర రెడ్డి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం మౌక్తికాపురంలోని గత 40 ఏళ్లుగా 110 ముస్లిం మైనార్టీ కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. తమ గ్రామానికి చెందిన 4.86 ఎకరాల స్మశాన స్థలాన్ని ముద్దినాయనపల్లికి చెందిన ఈ.అశోక్ ఆక్రమించి తప్పుడు పత్రాలతో





ఆన్ లైన్ లో నమోదు చేశారు. విచారించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిబ్బంది మంత్రి లోకేష్ ను కలిసి కోరారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## కళ్యాణదుర్గంలో శ్రీ భక్త కనకదాస జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి లోకేష్

9 అడుగుల శ్రీ భక్త కనకదాస కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ

వేలాది మంది మహిళలు, స్థానిక ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లిన మంత్రి



గోవిందు నవంబర్ 8:కళ్యాణదుర్గం: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో సామాజిక తత్వవేత్త, స్వరకర్త, కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస 538వ జయంతి ఉత్సవాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణ, హిందూపురం రోడ్డు, బైపాస్ సర్కిల్ లో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నేతృత్వంలో ఏర్పాటుచేసిన 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. బైపాస్ సర్కిల్ కు శ్రీ భక్త కనకదాస సర్కిల్ గా నామకరణం చేశారు. అంతకుముందు బైపాస్ సర్కిల్ కు వేలాది మంది మహిళలు, స్థానిక ప్రజలతో కలిసి మంత్రి నారా లోకేష్ ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, ఎస్.సవిత, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీ నారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కందికుంట వెంకట ప్రసాద్, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భక్త కనకదాస వేడుకల్లో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ఏపీ ఆక్వా పరిశ్రమతో కలిసి పనిచేయండి. "నార్వే సీఫుడ్ కౌన్సిల్" సభ్యులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆహ్వానం.



ఏలూరు ట్రోంసో-నార్వే, నార్వే పర్యటనలో ఉన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ట్రోంసో లోని "నార్వే సీఫుడ్ కౌన్సిల్" ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. నార్వే లో ఆక్వా రంగం అభివృద్ధి, సముద్ర ఆధారిత ఉత్పత్తుల వాణిజ్యం లాభదాయకంగా నడిపిస్తున్న తీరును అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్లలో నార్వేజియన్ సముద్ర ఆహార విలువను పెంచడానికి ఆక్వా పరిశ్రమలతో కలిసి కౌన్సిల్ పనిచేస్తున్న విధానాన్ని ఆసక్తిగా విన్న ఏలూరు ఎంపీ, భారతదేశం ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆక్వా రంగం అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందని, దీనిపై తన పర్యటనలో దృష్టి పెట్టాలని మంత్రి నారా లోకేష్ చెప్పిన విషయాన్ని నార్వే అధికారులకు తెలియచేసారు. 1053 కిలోమీటర్లతో దేశంలోనే అత్యధిక తీర ప్రాంతం కలిగిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ఆక్వా పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కౌన్సిల్ సభ్యులతో చర్చించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఆంధ్రప్రదేశ్ ను కూడా సందర్శించవలసిందిగా "నార్వే సీఫుడ్ కౌన్సిల్" సభ్యులను ఎంపీ ఆహ్వానించారు...అంతకు ముందు ఆర్కిటిక్ కౌన్సిల్ కార్యాలయాన్ని, నార్వేజియన్ పోలార్ ఇన్స్టిట్యూట్ ను భారత ఎంపీల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మత్స్య, మైనింగ్, సముద్ర రవాణా, పెట్రోలియం వంటి రంగాలలో సమగ్ర వనరుల నిర్వహణ, వాతావరణ మార్పులపై పరిశోధన, పర్యవేక్షణ జరుగుతున్న తీరును ఆర్కిటిక్ కౌన్సిల్ డైరెక్టర్ మాథ్యూ పార్కర్ భారత బృందానికి వివరించారు. ..గురువారం సాయంత్రం ట్రోంసోలోని ఫిన్‌మార్క్ కౌంటీలోని కారజోహ్కా గ్రామంలో ఉన్న "సామీ పార్లమెంట్" ను సందర్శించారు. నార్వేలోని సామీ వారసత్వం కలిగిన ప్రజలకు ప్రతినిధిగా ఉంటూ, సామీ ప్రజల కోసం సాంస్కృతిక స్వయంప్రతిపత్తి సంస్థగా పనిచేస్తున్న తీరును అక్కడి అధికారులు భారత ప్రతినిధి బృందానికి వివరించారు.



## శ్రీ షిరిడి సాయిబాబా వారు ధరించిన పాదుకలు మేయర్ ఇంటికి రావడం అదృష్టంగా భావిస్తున్నామనీ

నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్-ఎస్ ఎం ఆర్ పెదబాబు దంపతులు అన్నారు.



)మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ శ్రీ షిరిడి సాయిబాబా వారి వారసులు మహాల్సపతి కుటుంబం యొక్క ముని మనవాళ్ళ ద్వారా స్థానిక ఎస్ ఎం ఆర్ నగర్ లో ఉన్న మేయర్ నూర్జహాన్ పెదబాబు ఇంటికి బాబా వారి పాదుకలు తీసుకువచ్చారనీ మేయర్ తెలిపారు. హిందూ,ముస్లిం భక్తులను ఆకట్టుకున్న మహా ఆధ్యాత్మిక గురువు బాబా వారు అన్నారు. అటువంటి గురువు యొక్క పాదుకలు వారి ఇంటికి రావడం సంకల్ప బలంగా భావిస్తున్నామనీ మేయర్ నూర్జహాన్ అన్నారు. బాబా వారి కుటుంబ వారసులు మహాల్సపతి కుటుంబం యొక్క ముని మనవాళ్ళ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఎందరో భక్తులకు బాబా వారి పాదుకలు దర్శనమిస్తయనీ మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు .ఈరోజు బాబా వారి పాదుకలు వారి ఇంటికి రావడం చాలా సంతోషం గా ఉందనీ మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు. గతంలో కూడా బాబా వారి పాదుకలు మేయర్ ఇంటికి వచ్చాయని తెలిపారు. ఈ రోజు ఇంటికి వచ్చిన బాబా వారి పాదుకలను ఎస్ఎంఆర్ పెదబాబు తల మీద పెట్టుకొని మేయర్ నూర్జహాన్ బాబా వారి చిత్రపటాన్ని పట్టుకొని మేళ తాళాలతో బాబా వారికి ఇష్టమైన గులాబీ పువ్వులు చల్లుతూ ఇంట్లోకి తీసుకు వెళ్లి కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి హారతులు ఇచ్చామని మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు. మేయర్ కుటుంబాన్ని,ఏలూరు గ్రామాన్ని,బాబా వారి భక్తుల సంకల్పాన్ని నెరవేరుస్తూ. బాబావారి అనుగ్రహం అందరిపై ఉండాలని కోరుకున్నామనీ మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు కార్యక్రమంలో ఆదివారపేట శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిర్ చైర్మన్ శ్రీ ఇసుకపల్లి తాతారావు (ఐటిఆర్),ఆలయానికి చెందిన పలువురు సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు. కార్పొరేటర్లు జున్నూరు కనక నరసింహారావు,సబ్బన్న శ్రీనివాసరావు,దేవరకొండ శ్రీనివాసరావు,పాము శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు టౌన్ అండ్ దెందులూరు పోలీసుల అద్భుత విజయాలు



. నూజివీడు పట్టణం మరియు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో బైక్ దొంగతనాలు నూజివీడు టౌన్ పోలీసులు ఐదుగురు యువకులను అరెస్టు 5చేశారు. ఈ యువకులు 2025 జూన్ నుండి రాత్రి సమయాల్లో బైక్ ల తాళాలు పగులగొట్టి దొంగతనాలు చేస్తున్నారు. లిరికవరీ:లి 12 మోటార్ బైక్ లు, విలువ రూ. 9,08,000. 2. లిదెందులూరు పోలీస్ స్టేషన్‌లో 243/2025 క్రైమ్ కేసులి 28-10-2025 రాత్రి గంగన్నగూడెం గ్రామం వద్ద మనీషా వైన్స్ షాప్ గుమస్తా శ్రీ ఆంజనేయ ప్రసాద్ నుండి రూ. 40,000 దొంగిలించబడింది. రికవరీ: రూ. 10,000 నగదు మరియు 9 మోటార్ సైకిళ్లను రెకోవరీ చేశారు, విలువ రూ. 7,10,000. అరెస్టు: బంగారు సుబ్రహ్మణ్యం (21), ఇతర 12 మోటార్ సైకిల్ దొంగతనాలు కూడా చేశారు.

## కామవరపుకోట టౌన్ ప్రెసిడెంట్ గా నూతనంగా నియమితులైన బొల్లు సత్యనారాయణ



ఏలూరు జిల్లా.... కామవరపుకోట మండలం, కామవరపుకోట వైయస్సార్సీపి టౌన్ ప్రెసిడెంట్ గా నూతనంగా నియమితులైన బొల్లు సత్యనారాయణ నన్ను నమ్మి ఇంత పెద్ద బాధ్యత నాకు అప్పగించిన పార్టీ నాయకులు అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు పార్టీ కోసం నిరంతరం కష్టపడతానని తెలియపరుస్తున్నాను.

## కార్తీక మాసం మూడో శనివారం భక్తులు కిటకిటలాడిన పారిజాత గిరి



)కార్తీక మాసం మూడో శనివారం భక్తులతో కిటకిటలాడిన పారిజాత,గిరి ప్రదక్షిణ, జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఈరోజు కార్తీక మాసం మూడోవ శనివారం ఉదయం వేకు జామున సుప్రభాత సేవ తోమాల సేవ ఆరాధన తీర్థ ప్రసాద గోష్టి అనంతరం భక్తులకి విశేషమైనఅలంకరణ లో శ్రీస్వామి వారు అధిక సంఖ్యలో దర్శనమిచ్చారు ఈరోజు భక్తులు జిల్లా నలుమూలల నుండి నరసాపురం ఏలూరు పాలకొల్లు రాజమండ్రిరావులపాలెం, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామివారి గిరి ప్రదక్షిణ లో పాల్గొని స్వామివారికొండపై కి కాలినడకన కంకణ దారణ తో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామివారి కాలినడకన కంకణ దారణ చేసుకుని ఏడుకొండలు గిరి ప్రదక్షిణ చేసి ప్రత్యేక దర్శనం ప్రత్యేక అష్టోత్తర పూజలు జరిపించుకుని మొక్కుబడుళ్ళు చెల్లించుకున్నారు వీరికి ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రత్యేక దర్శనం, ప్రసాదం,ఏర్పాట్లు చేసినారు అన్నదాత లుగా 1, ఇండిపి కాయల శ్రీనివాసు 2,కొండ్రెడ్డి రాముగారు,3, ఓరుగంటి నాగేంద్ర శ్రీమతి హిమ బిందుగారు, ధర్మారరావు అన్నదాత లుగా వ్యవరించారు వీరికి శ్రీ స్వామివారి శేష వస్త్రాలు ప్రసాదాలు వేద పండితులు ఆశీస్సులతో ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్ రాఘవాచార్యులు సన్మానం చేశారు ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రెడ్డి రంగ ప్రసాద్ దండు ధనరాజు మహంకాళి రామ్మోహన్ రావు పాల్గొన్నారు, ఈరోజు ఆలయం ఆదాయం పూజ టిక్కెట్, ప్రసాదాలు, విరాళం ములు ద్వారా సుమారుగా 2,49,000రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈవో కలగర శ్రీనివాసు తెలిపారు.

## కార్యకర్త అధినేత అనే పదానికి నిజమైన అర్థాన్ని ఇచ్చిన శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్



కార్యకర్త అధినేత అనే పదానికి నిజమైన అర్థాన్ని ఇచ్చిన శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ గారు, కార్యకర్తలు ఆయనను కలవడానికి ఎప్పుడు ఏ సమయంలో వచ్చిన సరే చిరునవ్వు తో పలకరిస్తూ వారి భుజం పైన చేయి వేసి మాట్లాడుతుంటే కార్యకర్త మొహం లో చక్కని చిరునవ్వు, అలాగే ఒక ఆడపడుచు శాసన సభ్యులతో మాట్లాడటానికి రావడమే కాకుండా ఆమె పట్ల శాసన సభ్యులు స్పందించిన తీరు పట్ల ఏకంగా కవిత లోనే అయన పై ఉన్నా అభిమానం చాటిచెప్పింది చుడండి.

## అన్ని మత గ్రంథాల సారాంశం ఒక్కటే మానవత్వం పేదలకు సహాయం చేయండి జై ఆంధ్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్

బి.హెచ్.సుమిత్రానందన్



భారత జనత ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న జై ఆంధ్ర వ్యవస్థాపక అధ్యక్షులు సుమిత్రానందన్ మాట్లాడుతూ ఎవరైతే పేదలు వృద్ధాశ్రమాల్లో వృద్ధులు వికలాంగులు ఉన్నారో వారికి సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ల ప్రార్థన గీతాలు ప్రార్థనలు జరిగాయని జై ఆంధ్ర ఏపీ రాష్ట్ర అధ్యక్షులు శివ తెలిపారు .



# పృథ్వీరాజ్ లుక్ జక్కన్నను తక్కువ అంచనా వేయొద్దు!

ఇంటర్నెట్‌డెస్క్: సినిమా లేదా పాటకు సంబంధించిన కొత్త అప్‌డేట్ వచ్చిన వెంటనే సామాజిక మాధ్యమాల వేదికగా అది ట్రెండ్ అవటం, దానిపై చర్చ జరగడం మనం చూస్తూనే ఉంటాం. ఆ పోస్ట్‌ను పట్టుకుని ఏవేవో పాత సినిమాల్లోని పాత్రలతో పోలుస్తూ పోస్టులు పెడుతుంటారు. తాజాగా అలాంటి చర్చకు తావిచ్చింది మహేశ్-రాజమౌళి మూవీ. యాక్షన్ అడ్వెంచర్ కథతో రూపొందుతున్న ఈ మూవీ నుంచి పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్ర 'కుంభ'ను పరిచయం చేశారు. అదిగో అక్కడ మొదలైంది చర్చ.

నిజంగా ఆ పాత్రలను పోలి ఉందా?

ఇందులో పృథ్వీరాజ్ సుకుమారన్ ఆటోమేటిక్ వీల్‌ఛైర్‌లో కూర్చొని తీక్షణంగా చూస్తూ కనిపించారు. 'కుంభ' పాత్రకు ఎడమ చేయి, రెండు కాళ్లు పూర్తిగా పనిచేయవన్నట్లు పోస్టర్‌లో ఉంది. కేవలం ఒక చేతి సాయంతో ఆ వీల్‌ఛైర్‌ను నియంత్రిస్తూ కనిపించారు. అంతేకాదు, కుర్చీకి వెనుకవైపు చేతుల్లాంటివి ఉండటం గమనార్హం. ఈ పోస్టర్‌ను చూడగానే చాలా మందికి గుర్తొచ్చిన మొదటి పాత్ర '24'లోని 'ఆత్రేయ'. కాలంలో ప్రయాణించే చేతి గడియారం కోసం సొంత తమ్ముడినే చంపాలనుకునే ఓ క్రూరమైన పాత్రలో సూర్య నటన అద్భుతం. అన్న, తమ్ముడు, కొడుకు మూడు పాత్రల్లో సూర్య కనిపించినా, ఆత్రేయ మాత్రం భయపెట్టేస్తాడు. అంతలా ఒదిగిపోయారు. ఇక 'క్రిష్3'లోనూ వివేక్ ఒబెరాయ్ 'కాలా' అనే సైంటిస్ట్ పాత్రలో ప్రతినాయకుడిగా నటించి మెప్పించారు. హాలీవుడ్‌లోనూ ఇలాంటి రెఫరెన్స్‌లు చాలానే ఉన్నాయి. ఇప్పుడు 'కుంభ' పాత్రను వాటితో పోలుస్తూ పోస్టులు పెడుతున్నారు.

## రాజమౌళిని తక్కువ అంచనా వేస్తున్నారా?

ఈ ఒక్క పోస్టర్‌ను పట్టుకుని సామాజిక మాధ్యమాల వేదికగా పలువురు ట్రోల్ చేస్తున్నారు. కానీ, 'ఈగ', 'బాహుబలి', 'ఆర్‌ఆర్‌ఆర్' వంటి వాటిని చూసి కూడా రాజమౌళి విజన్‌ను తక్కువ అంచనా వేస్తున్నారు. భావోద్వేగాలతో కథను చెప్పడంలో రాజమౌళి మాస్టర్. ఒక్క సీన్‌తో సినిమా మొత్తం మారిపోతుంది. హీరో కన్నా, విలన్ ఒక మెట్టు ఎక్కువే బలంగా ఉంటాడు. రాజమౌళి కథల్లో కనిపించే ప్రధానమైన ఎలిమెంటే అది. పృథ్వీరాజ్ కుర్చీలో కూర్చొన్నాడని, ఆ పాత్రలా ఉంది.. ఈ పాత్రలా ఉంది.. అనుకుంటే తొందరపడినట్లే. ఆ పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉంటుందనే దానికి కాలమే సమాధానం చెబుతుంది. ఇక ఈ వారమంతా మహేశ్-రాజమౌళి మూవీకి సంబంధించిన పలు సర్‌ప్రైజ్‌లు రానున్నాయి. ఈనెల 15న అసలైన ట్రీట్ ఇవ్వబోతున్నారు. మహేశ్ పాత్ర , లుక్, టైటిల్‌ను పరిచయం చేయడంతోపాటు, గ్లింప్స్ కూడా విడుదల చేసే అవకాశం ఉంది.






వ్రాణాలలో 'కుంభ' పేరు ఉందా?

ఇతిహాసగాథ రామాయణంలో కుంభకర్ణుడి కుమారులను 'కుంభుడు', 'నికుంభుడు'గా పిలుస్తారు. రామ-రావణ యుద్ధంలో ఇద్దరూ పాల్గొన్నారు. ముఖ్యంగా 'కుంభుడు' ధాటికి మైందుడు, ద్వివిదుడు వంటి వానర వీరులు మూర్ఛపోతారు. ఆఖరికి పరాక్రమవంతుడైన అంగదుడు కూడా సొమ్మసిల్లిపోతాడు. దానితో సుగ్రీవుడు రంగంలోకి దిగడంతో ఇరువురి మధ్య భీకరమైన బాహు యుద్ధం జరుగుతుంది. చివరకు సుగ్రీవుడి పిడిగుద్దులతో కుంభుడు మరణించాడు. మరి దీనికీ మహేశ్‌బాబు సినిమాకు లింక్ ఏంటా? అని అనుకుంటున్నారా? ఇందులో మహేశ్‌బాబు పాత్ర హనుమంతుడిని పోలి ఉంటుందని కొంత ప్రచారం జరుగుతోంది. వారణాసి నేపథ్యంగా సాగే కథతో పాటు, 'కుంభ' పెట్టిన షరతు మేరకు సంజీవనిలాంటి దాని కోసం మహేశ్ సాగించే సాహస యాత్రగా దీన్ని తీర్చిదిద్దుతున్నారని అంటున్నారు. ఇవన్నీ ఎంత వరకూ నిజమో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

# సీతమ్మ ఎగ్జిట్ తో యామీ గౌతమ్ సీన్లోకి!



బాలీవుడ్ డైరెక్టర్ ఆనంద్ ఎల్ . రాయ్ ధనుష్, కృతి సనన్ జంటగా 'తేరే ఇష్క్ మే' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. - ఆత్రాంగిరే - తర్వాత ధనుష్ తో ఆనంద్ తెరక్కిస్తోన్న మరో చిత్రం కావడంతో? ఈరేంజ్ బజ్ క్రియేట్ అవుతోంది. - గుడ్ లక్ జెర్రీ -, -% రక్షాబంధన్ - లాంటి సినిమాల వైఫల్యం తర్వాత ఆనంద్ ఎల్ . రాయ్ నుంచి రిలీజ్ అవుతోన్న చిత్రమిది. దీంతో ఈ సినిమాతో ఎలాగైనా కంబ్యాక్ అవ్వాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు తగ్గట్టే మార్కెట్లో బజ్ నెలకొంది. కాగా ఈ సినిమా సెట్స్ ఉండగానే ఆనంద్ మరో ప్రాజెక్ట్ కూడా సెట్ చేస్తున్నారు. - నయి నవేలీ - అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు బాలీవుడ్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. భారతీయ జానపద కథలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన హారర్ కామెడీ కథగా తెలుస్తోంది. ఇందులో హీరోయిన్ గా కృతిసనన్ ఎంపికైంది. తేరే ఇష్క్ మే%-%లో కృతి పెర్ఫార్మెన్స్ చూసి మరోసారి హీరోయిన్ ఛాన్స్ తనకే ఇచ్చాడు ఆనంద్. అయితే ఇప్పుడా ప్రాజెక్ట్ నుంచి కృతిసనన్ అనూహ్యంగా తప్పుకుంది. ఆమె ఎందుకు ఎగ్జిట్ అయిందన్నది తెలియదు గానీ ..మరో ఆలోచన లేకుండా రాయ్ అదే పాత్రకు యామీ గౌతమ్ ని ఎంపిక చేసారు. కృతి కంటే ఇప్పుడా పాత్రకు యామీ పర్ఫెక్ట్ గా సూటవుతుందని చిత్ర వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో కృతిసనన్-ఆనంద్ ఎల్ రాయ్ మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ ఏవైనా తలెత్తాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరి అసలు కారణం ఏంటి? అన్నది తెలియాలి. ఈ ఏడాది చివరి నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని రాయ్ టీమ్ ప్లాన్ చేస్తోంది. ఇంతలోనే కృతి సనన్ తప్పుకోవడం..ఆమె స్థానంలోకి యామీ గౌతమ్ రావడం అంతా వేగంగా జరిగిపోయాయి. ప్రస్తుతం యామీ సక్సెస్ పరంగా మంచి స్వింగ్ లో ఉంది. %-%ఆర్టికల్ 370%-, -%ఓఎమ్ జీ 2%-% లాంటి శక్తివంతమైన కథలతో ప్రేక్షకుల్ని అలరిం చింది. త్వరలో - హక్ - అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇంతలోనే ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో నటించే అరుదైన అవకాశం ఒడిసి పట్టుకుంది.



# విజయ్‌ని పెళ్లి చేసుకుంటా..

తన కోసం యుద్ధం చేసే జీవిత భాగస్వామి కావాలని నటి రష్మిక తాజాగా ఓ చిట్‌చాట్‌లో తెలిపారు. వరుస సినిమాలు, విజయ్ దేవరకొండతో నిశ్చితార్థం వార్తలతో గతకొన్ని రోజులుగా నిత్యం రష్మిక ట్రెండింగ్‌లో ఉంటోన్న విషయం తెలిసిందే. తాజాగా ఒక యూట్యూబ్ ఛానల్ చిట్‌చాట్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానం చెప్పారు. తన భాగస్వామి ఎలా ఉండాలని కోరుకుంటున్నారో చెప్పాలని ఒక అభిమాని కోరగా రష్మిక నవ్వుతూ దానికి సమాధానమిచ్చారు. ప్రపంచం మొత్తం తనకు వ్యతిరేకంగా ఉన్నా కూడా తన కోసం నిలబడే జీవిత భాగస్వామి కోసం వెతుకుతున్నట్లు వివరించారు. "నిజాయితీగా చెప్పాలంటే నన్ను లోతుగా అర్థం చేసుకునే వ్యక్తి. ప్రతి విషయాన్ని నావైపు నుంచి ఆలోచిస్తూ అర్థం చేసుకోవాలి. అన్ని పరిస్థితులను ఎదుర్కొనే వ్యక్తి.. ఎలాంటి దాన్నైనా అర్థం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తిని నేను కోరుకుంటున్నాను. మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి, నాకోసం యుద్ధం చేయగల వ్యక్తి కావాలి. అలాంటి భాగస్వామి కోసం నేను ఎంత దూరమైనా వెళ్తాను. యుద్ధంలో తూటాకైనా ఎదురెళ్తా" అని రష్మిక తెలిపారు. ఒకవేళ మీరు డేట్ చేస్తే ఎవరితో చేస్తారు? పెళ్లి చేసుకుంటే ఎవరిని చేసుకుంటారు? అని మరో అభిమాని అడగ్గా.. "డేట్ చేస్తే యానిమేషన్ క్యారెక్టర్ నరుటోతో చేస్తా. ఎందుకంటే నాకు నరుటో పాత్ర చాలా ఇష్టం. పెళ్లి చేసుకుంటే విజయ్‌ని చేసుకుంటా" అని చెప్పారు.



ఈ సమాధానంతో ఆడియన్స్ అందరూ పెద్దగా అరుస్తూ కంగ్రాట్స్ చెప్పారు. రష్మిక థాంక్స్ చెప్పారు. అక్టోబర్ 3న రష్మిక, విజయ్‌ల నిశ్చితార్థం జరిగినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించనప్పటికీ ఈ మధ్య పలు ఇంటర్వ్యూల్లో రష్మిక పరోక్షంగా స్పందించారు. 'నా ఎంగేజ్‌మెంట్ విషయంలో మీరు ఏం అనుకుంటున్నారో అదే నిజం. సమయం వచ్చినప్పుడు వెల్లడిస్తా' అని అన్నారు. ఇప్పుడు విజయ్‌తో పెళ్లి విషయంలో స్పష్టమైన సమాధానమిచ్చారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో వీరి పెళ్లి జరగనున్నట్లు టాక్ వినిపిస్తోంది.



# చీరకట్టుతో చెమటలు పట్టిస్తున్న బేబమ్మ.. ఇంత సోయగాన్ని ఎలా మిస్ అయ్యాం?

కన్నడ బ్యూటీగా పేరు సొంతం చేసుకున్న కృతి శెట్టి తొలిసారి.. డైరెక్టర్ సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సన దర్శకుడిగా మారి తొలి ప్రయత్నంలో చేసిన 'ఉప్పెన' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఈ సినిమాలో బేబమ్మ పాత్రలో నటించి తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది కృతి శెట్టి. మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా, కృతి శెట్టి హీరోయిన్గా వచ్చిన ఈ సినిమా అతి తక్కువ సమయంలోనే 100కోట్ల క్లబ్లో చేరి సంచలనం సృష్టించింది. ఇద్దరికీ ఇది తొలి చిత్రమైనా.. తమ నటనతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్నారు. ఈ సినిమా తర్వాత నానితో శ్యామ్ సింగరాయ్, నాగచైతన్యతో బంగార్రాజు వంటి చిత్రాలు చేసి హ్యాట్రిక్ సొంతం చేసుకుంది. ఇండస్ట్రీలోకి వచ్చిన మొదట్లోనే హ్యాట్రిక్ అందుకున్న హీరోయిన్గా కూడా రికార్డు సృష్టించింది కృతి శెట్టి. ఆ తర్వాత పలు సినిమాలలో అవకాశాలు లభించాయి. కానీ వాటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయింది. అందులో భాగంగానే వరుస పరాజయాలు తలుపు తట్టడంతో కొంతకాలం ఇండస్ట్రీకి కూడా దూరమైంది ఇప్పుడిప్పుడే మళ్లీ తనను తాను కం బ్యాక్ చేసుకోవాలని చూస్తున్న కృతి శెట్టి.. ఇటు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోటోలతో ప్రేక్షకులను అలరిస్తోంది. మొదట్లో పద్ధతిగా కనిపించి, ఆ తర్వాత గ్లామర్ డోస్ పెంచిన ఈమె తన అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈసారి ఏకంగా చీరకట్టుతోనే చూసే ఆడియన్స్ కు చెమటలు పట్టించేసింది కృతి శెట్టి. తాజాగా ఇంస్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు ఇన్ని రోజులు ఇంత అందాన్ని ఎలా మిస్ అయ్యాం అంటూ కామెంట్లు చేస్తున్నారు. శారీ విషయానికి వస్తే.. ఎంబ్రాయిడరీ నెట్టెడ్ లైట్ ఆరెంజ్ కలర్ తో డిజైన్ చేసిన చీరను కట్టుకొని , అందుకు కాంబినేషన్లో స్లీవ్ లెస్ బ్లౌజ్ ధరించింది. ఫ్రంట్ డీప్ వీ నెక్ తో డిజైన్ చేసిన బ్లౌజ్ లో తన ఎద అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది. ముఖ్యంగా జుట్టును వదులుగా వదిలేసి సింపుల్ జువెలరీ తో తన మేకోవర్ ను ఫినిష్ చేసింది. ఇందులో నడుము, ఎద అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు, అటు ఫేస్ ఎక్స్ప్రెషన్స్ కి కుర్రకారు ఫిదా అయిపోతున్నారు. పైగా ఈ ఫోటోలకు దేశి గర్ల్ వైబ్స్ అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ముఖ్యంగా ఈమె అందాలను చూసి ఏఐ జనరేటర్ లాగా ఉంది అని



కామెంట్లు చేస్తుంటే.. మరికొంతమంది లవ్, ఫైర్, స్మైల్ ఎమోజీలను షేర్ చేస్తున్నారు. ఇంకొంతమంది నువ్వే నా జాన్ అని కామెంట్లు పెడుతున్నారు. ఇలా ఎవరికి వారు తమ ప్రేమను ఒలకబోస్తూ కృతి శెట్టి ఫోటోలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కృతి శెట్టి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఈ ముద్దుగుమ్మ సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం తమిళంలో ఒక సినిమాలో నటిస్తోంది.





# విద్యార్థులకు సమంత విలువైన సలహా!

చదువు పేరుతో పిల్లలపై పాఠశాలలు, కళాశాలల ఒత్తిడి ఎక్కువవుతోందన్నది వాస్తవం. ర్యాంకుల కోసం బట్టి పట్టించే తీరు మారాలని ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నా? అవి అక్కడికే పరిమితమవుతున్నాయి. ఇళ్ల వద్ద తల్లిదండ్రులు కూడా ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో? పలు సూచనలు సలహాలు సైతం ప్రభుత్వాలు జారీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా నటి సమంత ఈ అంశంపై మాట్లాడింది. జీవితానికి మంచి మార్కులు, గ్రేడులే ముఖ్యం కావని మానవతా విలువలు కూడా అంతే అవసరమన్నారు. చదువుతో పాటు మంచి విలువలు ఉండేలా పిల్లలకు అన్ని రకాల విద్యలు నేర్పించాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సమయం దొరకడం లేదని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని విద్యార్థులకు సూచించారు. తాను విద్యార్థిగా ఉండి చాలా కాలమైందని.. కానీ ప్రస్తుతం విద్యార్థుల పడుతోన్న బాధలు, ఇబ్బందుల గురించి పత్రికల్లో , సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలు చూస్తుంటే గుండె తరుక్కు పోతుందన్నారు. పిల్లలు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారనిపిస్తుందన్నారు. తాను స్కూల్ చదువుకుంటోన్న రోజుల్లో అలాంటివి ఏవీ లేవనిస్నేహం, దయ, సానుభూతి, ఇతరుల పట్ల గౌరవం వంటి లక్షణాలే తనకు జీవితంలో ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. మంచి మనిషిగా ఎలా ఉండాలో పాఠశాల నేర్పిస్తుందన్నారు. అప్పుడు నేర్చుకున్నవే జీవితంలో ఎలా ముందుకు వెళ్లాలో సహకరిస్తాయంది. జీవితంలో ఎలాంటి పరిస్థితులు ఎదరైనా నిలబడే ధైర్యాన్ని కూడా పాఠశాల దశ నుంచే పిల్లలు అలవాటు చేసుకోవాలన్నారు. ఇలాంటి అంశాలతో కూడిన పాఠ్యాంశాలను జోడిస్తే బాగుంటుందన్నారు. 2023 లో దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. మహారాష్ట్రలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయని గుర్తు చేసారు. సమంత సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా ఉంటారన్న సంగతి తెలిసిందే. సొంతంగా చారిటీలను కూడా నిర్వహిస్తున్నారు. అనాధశ్రమాలు, పిల్లలను చదివించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారు.ప్రస్తుతం సమంత నటిగా సినిమాలు చేయని సంగతి తెలిసిందే. బాలీవుడ్ లో వెబ్ సిరీస్ లకు పని చేస్తోంది. కొత్త సినిమాలకు సంబంధించి అప్ డేట్స్ త్వరలో వచ్చే అవకాశం ఉంది.

# ఉసిరితో కలిపి..

చలికాలం మొదలైంది. వాతావరణంలో మార్పులతో వైరల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, ఆహారం, ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉన్నది. ముఖ్యంగా, సీజనల్ పండ్లతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అందిపుచ్చుకోవడం మంచిది. చలికాలంలో ఉసిరికాయలు ఎక్కువగా దొరుకుతాయి. కాలానుగుణంగా కాసే ఉసిరితో ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా ప్రయోజనం కలుగుతుంది. ఇక ఒంట్లో వేడిని పెంచడంలో మిరియాలు ముందుంటాయి. ఈ రెండిటినీ కలిపి తీసుకోవడం ద్వారా.. పలు అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. ఉసిరిలో విటమిన్ ఎ, సి, ఇతోపాటు ఐరన్, క్యాల్షియం, ఫైబర్, వివిధ రకాల యాంటి ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. మిరియాల్లోనూ విటమిన్ ఎ, కె, ఇ, బి1, బి2, బి5, బి6, కాపర్, మాంగనీస్, ఐరన్, క్యాల్షియం, పొటాషియం, సెలీనియం, జింక్, క్రోమియం వంటి క్రియాశీల సమ్మేళనాలు అనేకం ఉంటాయి. ఈ రెండూ కలిస్తే.. శక్తిమంతమైన ఔషధం తయారవుతుంది. చలికాలంలో ఎదురయ్యే సాధారణ సమస్య.. జలుబు. దీనికి ఉసిరి, మిరియాలకు మించిన ఇంటి ఔషధం లేదు. ఈ రెండిటినీ కలిపి తీసుకుంటే.. సర్వరోగ నివారిణిగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఉసిరిలోని విటమిన్ సి.. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరాన్ని సమతుల్యం చేస్తుంది. మిరియాలు శరీరానికి అంతర్గతంగా వెచ్చదానాన్ని అందిస్తాయి. శ్లేష్మం పేరుకుపోకుండా నివారిస్తాయి. ఉసిరి, మిరియాలలో యాంటి బ్యాక్టీరియల్, యాంటి వైరల్ లక్షణాలు పుష్కలం. చలికాలం ఇన్ఫెక్షన్లను దూరం చేయడంలో ఇవి ముందుంటాయి. శ్వాసకోశ వ్యవస్థను శుభ్రం చేయడంతోపాటు వివిధ రకాల ఫ్లూ జ్వరాల నుంచి రక్షణ కల్పిస్తాయి. ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. దీనిని శరీరం పూర్తిగా శోషించుకోవడానికి, మిరియాలలోని పైపెరిన్ సాయపడుతుంది. చర్మం, జుట్టు ఆరోగ్యంలో ఉసిరి కీలకంగా ఉంటుంది. దాన్ని మిరియాలతో కలిపి తీసుకుంటే.. ఆయా ప్రయోజనాలు రెట్టింపవుతాయి. వీటిలోని విటమిన్ సి.. కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. అది చర్మం ముడతలు పడకుండా కాపాడుతుంది. వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తుంది. జుట్టుకు కావాల్సిన పోషణ అంది.. బలంగా తయారవుతుంది. ఈ రెండిటినీ కలిపి తినడం వల్ల శరీరంలో తెల్ల రక్త కణాలతోపాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణవ్యవస్థ, కాలేయం ఆరోగ్యానికి ఉసిరి, మిరియాలు రెండూ భరోసా ఇస్తాయి. శరీరంలోని విష పదార్థాలను బయటికి పంపడంలో సాయపడతాయి. జీర్ణక్రియనూ మెరుగుపరుస్తాయి.



# రోజూ అసలు వాకింగ్ ఎంత సేపు చేయాలి..? ఎన్ని క్యాలరీలు ఖర్చవుతాయి..?



పూర్వం ఒకప్పుడు ప్రజలు రోజూ శారీరక శ్రమ చేసేవారు. గంటల తరబడి ఏదో ఒక పనిచేస్తూనే ఉండేవారు. కనుకనే వారు ఎక్కువ కాలం పాటు ఎలాంటి రోగాలు రాకుండా ఆరోగ్యంగా జీవించగలిగేవారు. కానీ ప్రస్తుతం అధిక శాతం మంది గంటల తరబడి కూర్చుని పనిచేసే ఉద్యోగాల్లోనే ఉంటున్నారు. శారీరక శ్రమ పూర్తిగా తగ్గింది. చాలా మంది అసలు రోజూ కనీసం వ్యాయామం కూడా చేయడం లేదు. దీని వల్ల అనేక రోగాలు వస్తున్నాయి. అయితే ఆరోగ్యంగా ఉండేందుకు సరైన ఆహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో రోజూ వ్యాయామం చేయడం కూడా అంతే అవసరమని వైద్యులు చెబుతున్నారు. రోజూ వ్యాయామం చేయడం వల్ల అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు. అయితే రోజూ కఠినమైన వ్యాయామాలను చేయాల్సిన అవసరం లేదు. వాకింగ్ చేసినా చాలు, అనేక లాభాలు కలుగుతాయని వారు సూచిస్తున్నారు. వాకింగ్‌ను రోజువారి దినచర్యలో భాగం చేసుకోవాలని అంటున్నారు.

## వాకింగ్ వల్ల కలిగే లాభాలు..

వాకింగ్ చేయడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడి బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి వాకింగ్ ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్స్ రాకుండా చూసుకోవచ్చు. కొలెస్ట్రాల్ స్థాయిలు సైతం నియంత్రణలో ఉంటాయి. వాకింగ్ చేయడం వల్ల శరీరం క్యాలరీలను సులభంగా ఖర్చు చేస్తుంది. దీంతో శరీరంలో పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. వాకింగ్ వల్ల డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. షుగర్ లెవల్స్‌ను ఎల్లప్పుడూ నియంత్రణలో ఉంచుకోవచ్చు. వాకింగ్ చేస్తే ఎముకలు, కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. శారీరక దృఢత్వం లభిస్తుంది. దేహం దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది. మానసిక ఆరోగ్యానికి కూడా వాకింగ్ మేలు చేస్తుంది. వాకింగ్ వల్ల మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది.

## ఎంత సేపు చేయాలి..?

ఇక వాకింగ్ చేయడం వల్ల లాభాలు కలుగుతాయని అందరికీ తెలుసు. కానీ రోజూ ఎన్ని నిమిషాల పాటు వాకింగ్ చేయాలని చాలా మంది సందేహాలు వ్యక్తం చేస్తుంటారు. ఇందుకు ఫిట్ నెస్ నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారంటే.. అమెరికన్ హార్ట్ అసోసియేషన్, అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ చెబుతున్న ప్రకారం ప్రతి మనిషికి వారానికి కనీసం 150 నిమిషాల వ్యాయామం అవసరం. అంటే వారంలో కనీసం 5 రోజుల పాటు రోజుకు 30 నిమిషాల పాటు అయినా సరే వ్యాయామం చేయాల్సి ఉంటుందన్నమాట. దీని వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు. కనుక వాకింగ్ కూడా ఇలా చేస్తే సరిపోతుంది. రోజుకు 30 నిమిషాల పాటు వాకింగ్ చేయాలి. వారంలో అలా 5 రోజుల పాటు చేస్తే చాలు, దీంతో వారానికి 150 నిమిషాల కోటా పూర్తవుతుంది. ఇలా వాకింగ్ చేస్తున్నా ఆరోగ్యంగా ఉండవచ్చు. అయితే సమయం ఉందని భావించే వారు రోజుకు కనీసం 60 నిమిషాల పాటు వాకింగ్ చేస్తే ఇంకా ఎంతో మేలు జరుగుతుందని ఫిట్ నెస్ నిపుణులు చెబుతున్నారు.

## ఎన్ని క్యాలరీలు ఖర్చవుతాయి..?

ఇక వాకింగ్‌ను మొదలు పెట్టేవారు ముందుగా రోజుకు 10 నిమిషాలపాటు వాకింగ్ చేయాలి. శరీరం అలవాటు పడే కొద్దీ సమయాన్ని పెంచుతూ పోవాలి. ఇలా క్రమం తప్పకుండా చేస్తుంటే రోజుకు 60 నిమిషాల పాటు వాకింగ్‌ను చాలా సులభంగా చేయవచ్చు. ఒక మోస్తరు వేగంతో వాకింగ్ చేస్తే గంటకు సుమారుగా 200 క్యాలరీల వరకు ఖర్చు చేయవచ్చు. అదే సాధారణ వేగంతో వాకింగ్ చేస్తే గంటకు సుమారుగా 150 క్యాలరీల వరకు ఖర్చు చేయవచ్చు. ఉదయం ఖాళీ కడుపుతో వాకింగ్ చేస్తే ఇంకా ఎక్కువ క్యాలరీలను ఖర్చు చేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ విధంగా రోజూ వాకింగ్ చేయడం వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు.

# మీ కిడ్నీలు ఎల్లప్పుడూ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండాలంటే.. ఈ ఆహారాలను తప్పనిసరిగా తినాల్సిందే..!

మన శరీరంలో ఎప్పటికప్పుడు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను కిడ్నీలు మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయి. దీంతో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోకుండా ఉంటాయి. ఆరోగ్యంగా ఉంటాము. అయితే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి, దీర్ఘకాలిక వ్యాధులు, వాడే మందులు వంటి కారణాల వల్ల మన కిడ్నీల పనితీరు మందగిస్తుంది. దీంతో వ్యర్థాలను కిడ్నీలు సరిగ్గా బయటకు పంపలేకపోతాయి. దీని వల్ల దీర్ఘకాలంలో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇవి అనేక వ్యాధులను కలగజేస్తాయి. అందువల్ల కిడ్నీలను మనం ఆరోగ్యంగా ఉంచుకోవాలి. కిడ్నీలు ఎప్పటికప్పుడు వ్యర్థాలను బయటకు పంపిస్తూ శుభ్రంగా ఉండాలి. అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కిడ్నీలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దీని వల్ల ఇతర వ్యాధులు రాకుండా కూడా అడ్డుకోవచ్చు.



## బీట్ రూట్, నిమ్మరసం..

మనం బీట్‌రూట్‌ను అప్పుడప్పుడు తింటుంటాం. కానీ బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో కచ్చితంగా భాగం చేసుకోవాలి. బీట్ రూట్‌లో పొటాషియం, నైట్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కిడ్నీలను శుభ్రం చేసి ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ ఒక కప్పు బీట్ రూట్ ముక్కలను తింటుండాలి. లేదా ఒక కప్పు బీట్ రూట్ జ్యూస్‌ను అయినా తాగవచ్చు. దీని వల్ల కిడ్నీల ఆరోగ్యం మెరుగు పడుతుంది. కిడ్నీ వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి నిమ్మరసం కూడా ఎంతగానో పనిచేస్తుంది. నిమ్మరసంలో విటమిన్ సి ఉంటుంది. ఇది కిడ్నీలను శుభ్రం చేస్తుంది. కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా రక్షిస్తుంది. కిడ్నీల పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. అదేవిధంగా అల్లం రసం కూడా ఎంతగానో మేలు చేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీని వల్ల కిడ్నీలు క్లీన్ అవడమే కాదు, జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. బరువు తగ్గేందుకు కూడా అల్లం రసం పనిచేస్తుంది.

## కొబ్బరినీళ్లు, యాపిల్ సైడర్ వెనిగర్..

కొబ్బరినీళ్లను రోజూ తాగడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల శిరోజాలు, చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కిడ్నీ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. కిడ్నీలు శుభ్రంగా మారుతాయి. కొబ్బరినీళ్లలో ఉండే ఎలక్ట్రోలైట్స్ కిడ్నీలను సురక్షితంగా ఉంచుతాయి. అయితే వీటిని రోజుకు 1 గ్లాస్ కు మించి తాగకూడదు. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగుతుంటే కిడ్నీలు క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే బరువు తగ్గేందుకు కూడా ఇది ఎంతగానో పనిచేస్తుంది. షుగర్, కొలెస్ట్రాల్ స్థాయిలను సైతం అదుపులో ఉంచుతుంది. ఇక కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచేందుకు గాను పలు పండ్లు కూడా సహాయం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, చెర్రీలు, యాపిల్స్, క్రాన్ బెర్రీలు, ద్రాక్ష, పైనాపిల్ వంటి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

## ఈ ఆహారాలు కూడా అవసరమే..

అరటి పండ్లు, నారింజ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని సోడియం స్థాయిలను తగ్గిస్తుంది. దీని వల్ల కిడ్నీలు శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కాలిఫ్లవర్, క్యాబేజీ, ఎరుపు రంగు క్యాప్సికం, ముల్లంగి వంటి కూరగాయలను తింటున్నా కూడా కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కోడిగుడ్డు తెల్ల సొన, స్కిన్ లెస్ చికెన్, చేపలు, ఆలివ్ ఆయిల్, వెల్లుల్లి, ఉల్లిపాయలు వంటి ఆహారాలను కూడా తీసుకోవచ్చు. అయితే కిడ్నీలు ఎల్లప్పుడూ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేందుకు గాను ఆహారంలో ఉప్పు తీసుకోవడం తగ్గించాలి. సోడియం తక్కువగా ఉండే ఆహారాలను తినాలి. మద్యం సేవించడం, పొగ తాగడం మానేయాలి. ఆకుకూరలు, కూరగాయలను, పండ్లను తినేందుకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. అలాగే రోజూ నీళ్లను తగిన మోతాదులో తాగాలి. ఇలా ఆహారపు అలవాట్లను పాటిస్తుంటే కిడ్నీలు శుభ్రంగా ఆరోగ్యంగా ఉంటాయి.

# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లి.. సచిన్ వరల్డ్ రికార్డు బ్రేక్

ఆస్ట్రేలియాతో వరుసగా రెండు మ్యాచ్‌లలో డకౌటైన టీమిండియా స్టార్ విరాట్ కోహ్లి.. సిడ్నీ వన్డేలో అద్భుతమైన కమ్‌బ్యాక్ ఇచ్చాడు. ఆదివారం జరిగిన మూడో వన్డేలో కోహ్లి మ్యాచ్ విన్నింగ్ నాక్ ఆడాడు. 237 పరుగుల స్వల్ప లక్ష్య చేధనలో విరాట్ అజేయ హాఫ్ సెంచరీతో సత్తాచాటాడు. తనదైన శైలిలో బ్యాటింగ్ చేస్తూ అభిమానులను కోహ్లి అలరించాడు. స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మతో కలిసి భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు. 81 బంతులు ఎదుర్కొన్న కోహ్లి.. 7 ఫోర్ల సాయంతో 74 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతడితో పాటు రోహిత్ శర్మ ((125 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్స్‌లతో 121) శతక్కొట్టాడు. వీరిద్దరి అద్భుత ఇన్నింగ్స్‌ల ఫలితంగా లక్ష్యాన్ని భారత్ కేవలం? ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 38.3 ఓవర్లలోనే చేధించింది. కాగా ఈ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో మెరిసిన కోహ్లి పలు అరుదైన రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు.



## సచిన్ వరల్డ్ రికార్డు బ్రేక్..

అంతర్జాతీయ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కోహ్లి చరిత్ర సృష్టించాడు. కోహ్లి ఇప్పటివరకు వన్డే, టీ20లు కలిపి 18437 పరుగులు చేశాడు. ఇంతకుముందు ఈ రి?కార్డు టీమిండియా దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉండేది. సచిన్ రెండు వైట్ బాల్ ఫార్మాట్‌లు కలిపి 18436 పరుగులు చేశాడు. తాజా మ్యాచ్‌తో సచిన్ ఆల్‌టైమ్ రికార్డును కింగ్ బ్రేక్ చేశాడు. అయితే సచిన్ తన కెరీర్‌లో భారత్ తరపున కేవలం? ఒక్క టీ20 మ్యాచ్ మాత్రమే ఆడాడు. అదేవిధంగా అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఛేజింగ్‌లో అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన ప్లేయర్‌గా సచిన్ రి?కార్డును కోహ్లి సమం చేశాడు. సచిన్ తన కెరీర్‌లో వన్డే రన్ చేజ్‌లో 70 హాఫ్ సెంచరీలు చేయగా.. కోహ్లి కూడా సరిగ్గా 70 అర్ధ శతకాలు సాధించాడు. మరో హాఫ్ సెంచరీ చేస్తే సచిన్‌ను విరాట్ అధిగమిస్తాడు. వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన రెండో క్రికెటర్‌గా కుమర సంగక్కర రికార్డును విరాట్ బ్రేక్ చేశాడు. సంగక్కర 380 ఇన్నింగ్స్‌లలో14234 పరుగులు చేయగా.. కోహ్లి కోహ్లి ఇప్పటివరకు 293లి ఇన్నింగ్స్‌లో 14255 రన్స్ సాధించాడు. ఈ జాబితాలో సచిన్(18426 పరుగులు) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

# శరీరంలో రక్త సరఫరా సరిగ్గా లేకపోతే కనిపించే లక్షణాలు ఇవే.. ఈ ఆహారాలను తినాలి..!

మన శరీరంలో అన్ని భాగాలకు, కణాలకు ఆక్సిజన్, పోషకాలు సరిగ్గా రవాణా అయ్యేందుకు గాను రక్త సరఫరా వ్యవస్థ నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటుంది. రక్త సరఫరా సరిగ్గా ఉంటేనే అన్ని భాగాలకు పోషకాలు, ఆక్సిజన్ లభిస్తాయి. దీంతో మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే కొన్ని రకాల కారణాల వల్ల కొందరిలో రక్త సరఫరా సరిగ్గా ఉండదు. దీంతో పలు వ్యాధులు వస్తుంటాయి. పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ అనే వ్యాధి ఉన్నవారిలో, దయాబెటిస్ ఉన్నా, అధికంగా బరువు ఉన్నవారిలో, పొగ తాగేవారిలో, డీప్ వీన్ త్రాంబోసిస్ (డీవీటీ) అనే సమస్య ఉన్నవారిలో, క్రానిక్ వీనస్ ఇన్‌సఫిషియెన్సీ (సీవీఐ) అనే సమస్య ఉన్నవారిలో రక్త సరఫరా సరిగ్గా ఉండదు. అలాగే నిత్యం గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేసేవారు, బీపీ, కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారిలో కూడా రక్త సరఫరా సక్రమంగా ఉండదు.



## రక్త సరిగ్గా లేకపోతే కనిపించే లక్షణాలు..

రక్త సరఫరా సరిగ్గా లేకపోతే మన శరీరం పలు లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది. చేతులు, పాదాల్లో స్పర్శ లేనట్లు అనిపిస్తుంది. కొన్ని సార్లు ఆయా భాగాల్లో సూదులతో గుచ్చినట్లు కూడా అనిపిస్తుంది. పాదాలు, మడమలు వాపులకు గురవుతాయి. వేలితో నొక్కితే సొట్ట పడుతుంది. తరచూ కండరాల నొప్పులు ఉంటాయి. ముఖ్యంగా రాత్రి పూట కాలి పిక్కలు తరచూ పట్టుకుపోతుంటాయి. రక్త సరఫరా సక్రమంగా లేనివారి శరీరం మొత్తం పాలిపోయినట్లు కనిపిస్తుంది. కళ ఉండదు. గాయాలు, పుండ్లు నెమ్మదిగా మానుతాయి. తీవ్రమైన అలసట, నీరసం ఉంటాయి. జుట్టు రాలిపోతుంది. కాళ్లు, చేతులపై ఉండే వెంట్రుకలు కూడా బాగా రాలిపోతుంటాయి. ఇవన్నీ శరీరంలో రక్త సరఫరా సక్రమంగా జరగడం లేదని తెలియజేసే లక్షణాలు.

## ప్రాణాంతకం కావచ్చు..

శరీరంలో రక్త సరఫరా సక్రమంగా సరిగ్గా ఉండకపోతే దీర్ఘకాలంలో పలు అనారోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యంగా రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడే ప్రమాదం ఉంటుంది. దీని వల్ల హార్ట్ ఎటాక్ వస్తుంది. సాధారణంగా దీన్ని కనిపెట్టలేరు. కానీ పైన తెలిపిన లక్షణాలు కనిపిస్తే మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. ఏదైనా సమస్య ఉన్నట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. రక్త సరఫరా సక్రమంగా లేని వారికి డాక్టర్లు మందులను సూచిస్తారు. వాటిని క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. అలాగే రోజూ తప్పనిసరిగా 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. వేళకు భోజనం చేయాలి. నిద్రపోవాలి. రోజుకు తగినంత మోతాదులో నీళ్లను కూడా తాగాల్సి ఉంటుంది. అలాగే ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకోవాలి. దీని వల్ల ఈ సమస్య నుంచి బయట పడవచ్చు.

## ఈ ఆహారాలను తినాలి..

రక్త సరఫరా సక్రమంగా లేని వారు కచ్చితమైన డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. దీంతో ప్రాణాంతక పరిస్థితులు రాకుండా నివారించవచ్చు. ముఖ్యంగా బీట్ రూట్, పాలకూర, చేపలు, వాల్ నట్స్, అవిసె గింజలు వంటి ఆహారాలను తింటుండాలి. వీటిల్లో అనేక సమ్మేళనాలతోపాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తాయి. అలాగే ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉండే స్ట్రాబెర్రీలు, క్రాన్ బెర్రీలు, రాస్ప్ బెర్రీలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. సిట్రస్ జాతికి చెందిన నిమ్మ, నారింజ వంటి పండ్లు కూడా మేలు చేస్తాయి. డార్క్ చాక్లెట్, వెల్లుల్లి, క్యాప్సికం, పసుపు వంటి ఆహారాలను తింటున్నా కూడా సమస్య తగ్గుతుంది. ఇలా రక్త సరఫరాను మెరుగు పరుచుకుని గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# ఏయే రకాల కూరగాయల జ్యూస్‌లను తాగితే ఎలాంటి లాభాలు కలుగుతాయో తెలుసా..?

మనం రోజూ వారీ ఆహారంలో భాగంగా అనేక రకాల కూరగాయలను లేదా ఆకుకూరలను కూరలుగా చేసుకుని తింటుంటాం. ఇందులో భాగంగానే అనేక రకాల కూరగాయలు మనకు అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా తమకు నచ్చిన లేదా అందుబాటులో ఉన్న కూరగాయలు లేదా ఆకుకూరలనే తరచూ తింటుంటారు. అయితే కూరగాయలను పచ్చిగా కూడా తినవచ్చు. కూరగా చేసి తినడం కన్నా కొన్ని రకాల కూరగాయలను పచ్చిగా తింటేనే మనకు ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయి. అయితే కూరగాయలను నేరుగా అలా పచ్చిగానే తినేకంటే వాటిని జ్యూస్‌లా తయారుచేసి తాగితే ఇంకా ఎక్కువ ఫలితం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. కూరగాయలను పచ్చిగా తినడం కొందరికి కష్టమవుతుంది. అలాంటి వారు వాటితో జ్యూస్ తయారు చేస్తే చాలా సులభంగా తాగవచ్చు. ఇక ఒక్కో రకమైన కూరగాయల జ్యూస్‌ను తాగడం వల్ల మనకు భిన్న రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.



## టమాటాలు, క్యారెట్లు..

మనకు సంవత్సరం పొడవునా అందుబాటులో ఉండే కూరగాయల్లో టమాటాలు ఒకటి. టమాటాలను నేరుగా అలాగే పచ్చిగా తినవచ్చు. కానీ జ్యూస్ చేసుకుని తాగితే ఎంతో రుచిగా ఉంటుంది. రోజూ చాలా సులభంగా తాగవచ్చు. టమాటా జ్యూస్‌ను రోజూ తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరానికి ఐరన్ లభిస్తుంది. రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. టమాటాల్లో ఉండే విటమిన్ ఎ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. టమాటా జ్యూస్‌ను తాగడం వల్ల శిరోజాలు, చర్మం ఆరోగ్యంగా ఉంటాయి. ఎముకలు దృఢంగా మారుతాయి. షుగర్, కొలెస్ట్రాల్, బీ పీ తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అలాగే క్యారెట్ జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల కూడా మనకు ఎంతో మేలు జరుగుతుంది. ఈ జ్యూస్ వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. అధిక బరువు సులభంగా తగ్గవచ్చు. జీర్ణ సమస్యలు ఉండవు. కొలెస్ట్రాల్, బీపీ నియంత్రణలో ఉంటాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది.



## పాలకూర, క్యాబేజీ..

పాలకూర జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. హైబీపీ ఉన్నవారు ఈ జ్యూస్‌ను రోజూ తాగుతుంటే ఎంతో ఫలితం ఉంటుంది. దీని వల్ల చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఎముకలకు బలం లభిస్తుంది. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే రక్తహీనత తగ్గుతుంది. అలాగే రోజూ క్యాబేజీ జ్యూస్‌ను కూడా సేవించవచ్చు. దీని వల్ల మన శరీరానికి అనేక పోషకాలు లభిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ తొలగించబడతాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. గుండె పోటు, క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. చర్మం సురక్షితంగా ఉంటుంది. అధిక బరువు సులభంగా తగ్గుతారు. లివర్ ఆరోగ్యంగా ఉంటుంది.

## కొత్తిమీర, బీట్ రూట్..

చిలగడ దుంపలను రోజూ నేరుగా తినవచ్చు. జ్యూస్‌గా తయారు చేసి కూడా తాగవచ్చు. ఈ జ్యూస్‌ను తాగితే ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. అధిక బరువును తగ్గించుకోవచ్చు. కంటి చూపు మెరుగు పడుతుంది. బీపీ, కొలెస్ట్రాల్, షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. జీర్ణ శక్తి మెరుగు పడుతుంది. అల్సర్లు ఉన్నవారికి ఔషధంగా పనిచేస్తుంది. అలాగే రోజూ కొత్తిమీర జ్యూస్‌ను కూడా తాగవచ్చు. ఇది రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్యాన్సర్ కణాలు వృద్ధి చెందకుండా చేస్తుంది. గుండె సురక్షితంగా ఉంటుంది. ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. అలాగే బీట్ రూట్ జ్యూస్‌ను కూడా రోజూ సేవిస్తుండవచ్చు. దీని వల్ల హైబీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. లివర్, కిడ్నీల్లో ఉండే వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. ఇలా ఆయా రకాల కూరగాయల జ్యూస్‌లను రోజూ తాగుతుంటే భిన్న రకాల లాభాలను పొందవచ్చు. అయితే రోజూ ఏదైనా ఒక జ్యూస్‌ను మాత్రమే తాగాలి. ఉదయం పరగడుపున తాగితే ఎక్కువ ఫలితం ఉంటుంది. ఒక కప్పు మోతాదులో ఏ జ్యూస్‌ను అయినా సరే తాగవచ్చు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY
EMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\